RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 343, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 18 - మార్చి - 2026 , వెల రూ.5/-

## దత్తత తల్లులకు సుప్రీంకోర్టు ఊరట... పితృత్వ సెలవులపైనా కీలక ఆదేశాలు



ఢిల్లీ: దత్తత తీసుకునే తల్లులకు మెటర్నిటీ సెలవుల విషయంలో ఉన్న ఆంక్షలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అదే సమయంలో దేశంలో పితృత్వ సెలవులను ఒక సామాజిక భద్రతా ప్రయోజనంగా గుర్తిస్తూ ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం సూచించింది.

## ప్రధాని మోదీ దేశానికి నిజమైన సంరక్షకుడు: వరుణ్ గాంధీ ప్రశంసలు




ఎంపీ వరుణ్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం

"దేశ ప్రయోజనాల దృష్ట్యా బీజేపీలో చేరడమే సరైన నిర్ణయమని భావిస్తున్నాను"

ఢిల్లీ: బీజేపీ నేత, పిలిభిత్ ఎంపీ వరుణ్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశానికి, దేశ ప్రజలకు మోదీయే నిజమైనసంరక్షకుడు అని ఆయన అభివర్ణించారు. ఇటీవల తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాని మోదీని కలిసిన వరుణ్,

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం... కేసీఆర్, కేటీఆర్ వస్తారా?: మహేశ్ కుమార్ గౌడ్ సవాల్



- ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు
- మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా?
- పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగింది

# జీవన్ రెడ్డి పార్టీ మార్పు అంశం.. పార్టీ నేతలకు శ్రీధర్ బాబు కీలక సూచన

జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు ఇలా అన్నారు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు రావాలని సూచన


పీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనేది ఏఐసీసీ చూసుకుంటుందని శ్రీధర్ బాబు తెలిపారు



హైదరాబాద్: జగిత్యాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డి చాలా సీనియర్ నాయకుడని, అలాంటి వ్యక్తితో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేరుగా మాట్లాడాలని అన్నారు.

# 30 వరకు అసెంబ్లీ సమావేశాలు

- నేడు,గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ
- 20న అసెంబ్లీ ఉభయ సభల్లో బడ్జెట్
- 23 నుంచి 30వ తేదీ వరకు పద్దులపై చర్చ
- మూడు పండుగలు, రెండు ఆదివారాల్లో సభకు సెలవులు?



హైదరాబాద్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ నెల 20న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టి ఆయా ప్రాతిపాదనలపై చర్చిస్తారు. అలాగే ఈ నెల 30న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించి ఆమోదించాలని సర్కారు ప్రతిపాదించింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన ఆయన చాంబర్‌లో శాసనసభ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరిగింది. ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు, విప్ కేపీ వివేకానంద్, బీజేపీ నుంచి మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం నుంచి కౌసర్ అలీ, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. శాసనసభ కార్యదర్శి ఆర్.తిరుపతిరెడ్డి కూడా హాజరయ్యారు. ఈ భేటీలో సర్కారు సమావేశాల ఎజెండాను ప్రతిపాదించింది.

షెడ్యూల్ ఇలా..

బుధవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చిస్తారు. ఈ నెల 19న ఉగాది పర్వదినం నేపథ్యంలో విరామం ప్రకటించి 20న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. రంజాన్ పండుగ నేపథ్యంలో 21, 22 తేదీల్లో సభకు విరామం ప్రకటించి 23 నుంచి బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చిస్తారు. 26న శ్రీరామనవమి పండుగ సందర్భంగా సభకు విరామం ఉంటుంది. 27 నుంచి 30వ తేదీ వరకు సమావేశాలు కొనసాగించి బడ్జెట్ పద్దులతో పాటు ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించి ఆమోదిస్తారు. అనంతరం బడ్జెట్ సమావేశాలను వాయిదా వేసేలా ప్రభుత్వం షెడ్యూలును ప్రతిపాదించింది. ఈ మేరకు బీఏసీలో తీసుకున్న నిర్ణయాలను అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు.

31 వరకు నిర్వహించాలి: హరీశ్‌రావు

'ఈ నెల 30 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని బీఏసీలో ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే రెండు ఆదివారాలు, మూడు పండుగలు ఉండటంతో 31వ తేదీ వరకు సమావేశాలు జరపడంతో పాటు ఉదయం 9 గంటలకే సభ ప్రారంభించాలని కోరాం. ఆదివారాలు కూడా సభ నడిపి పనిదినాలు పెంచాలని అడిగాం'అని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. బీఏసీ సమావేశం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు.

హౌస్ కమిటీల ఏర్పాటులో ఆలస్యం, ప్రశ్నోత్తరాలు లేకపోవడం, జీరో అవర్ తదితర అంశాలను స్పీకర్ వద్ద ప్రస్తావించాం.

## మమతకు అగ్నిపరీక్షగా అసెంబ్లీ ఎన్నికలు

- తృణమూల్‌కు కీలక ప్రచారాస్త్రంగా 'సర్'
- పలుచోట్ల ఓటుబ్యాంకుకు గండి పడే చాన్స్
- భయపెడుతున్న ప్రభుత్వ వ్యతిరేకత, అవినీతి
- హిందూత్వ, మోదీ కరిష్మాపై బీజేపీ ఆశలు
- ఉనికి చాటుకోవాల్సిన స్థితిలో లెఫ్ట్, కాంగ్రెస్

ఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల పోరు మరోసారి దేశమంతటి దృష్టినీ ఆకర్షిస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితులు ఒకరకంగా చెప్పాలంటే 'సర్'కు ముందు, తర్వాత అన్నట్టుగా పరిణమించాయి. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియకు ముందు వరకూ సీఎం మమతా బెనర్జీయే రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా వెలుగొందారు. కానీ ఓటర్ల జాబితా సవరణతో అధికార తృణమూల్ పార్టీ ఓటు బ్యాంకు భారీగా ప్రభావితమైనట్టు కన్పిస్తోంది. దాంతో ఈ ఎన్నికల్లో



'సర్'ప్రక్రియనే ప్రధాన ప్రచారాంశంగా చేసుకోవాలని దీదీ నిర్ణయించారు! 'సర్'సాకుతో బెంగాలీల అస్తిత్వంపైనే దెబ్బ కొట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారంటూ దుయ్యబడుతున్నారు. దాంతో సర్ ప్రక్రియ బెంగాల్ రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేసేలా కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఇతర అంశాలు,

## మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు: మంత్రి సీతక్క

ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ గతంలో చేసిన సెటైర్లు



## ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక




ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా యువతకు సూచన చేశారు

"ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి

యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హనీట్రాప్ చేస్తున్నారు

హైదరాబాద్: "మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మాట్లాడుకోండి" అంటూ అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని

## ప్రజలను పార్టీలుగా చూడొద్దు ప్రభుత్వాలపై వైఎస్ షర్మిల ఫైర్



- ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపైనా వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు
- నాయకులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని, ప్రజల్లో మార్పు రావాలని ఆమె పిలుపు
- ఇది సరైన పద్ధతి కాదని ఆమె హితవు పలికారు



# సిగరెట్లలో గంజాయి.. వరంగల్ నగరంలో నయా ట్రెండ్..

--గంజాయి నిషా లో వరంగల్ నగరం

--మత్తుకు బానిస అవుతున్న విద్యార్థులు

--గంజాయి మత్తులో వాహనదారులపై దాడి



వరంగల్ ప్రతినిధి : మార్చి 17 నేటి శుభోదయ: ఓరుగల్లు యువత బతుకు ఛిద్రమవుతోంది. గంజాయి ఘాటు వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తుంది. గంజాయి అక్రమ రవాణా మత్తు పదార్థాల వినియోగంతో భవిష్యత్‌ను కోల్పోతున్నారు యువకులు. మత్తులో ఏం చేస్తున్నామో తెలియక ఏకంగా నేరగాళ్లుగా మారుతున్నారు. వరంగల్ నగరాన్ని గంజాయి నిషా కమ్మేస్తోంది. యువతను టార్గెట్ చేస్తోన్న మాఫియా వారిని మత్తు ఊబిలోకి దించుతున్నారు. ఇలా గంజాయి మత్తులో పడిన యువత నేరాలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. కొద్దిరోజుల క్రితం ఓ విద్యార్థి గంజాయి డబ్బుల కోసం స్వంత మేనత్తను హత్యచేసిన తీరు ఆశ్చర్య పర్చింది. అప్పుల బాధలు, ఆర్థిక ఇబ్బందులు, లగ్జరీ జీవితం గడపాలన్న కోరిక

ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు

వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని వెంటాడి మరి దాడికి దిగిన కొంతమంది వ్యక్తులు.ఆ ద్విచక్ర వాహనంపై ఉన్న వారిపై క్రూరంగా విచక్షణ రహితంగా దాడి చేయడమే కాకుండా తలపై బీర్ సీసాతో దాడి చేశారు.నగరంలో రోజు రోజుకి మధ్యం మత్తులో యువత మితిమీరి పోతున్నటువంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.మిల్స్ కాలనీ పరిధిలో వరుసగా మధ్య మధ్యలో దాడులు చేస్తున్నారు. వరంగల్ శంభునిపేటలో కొందరు యువకులు గంజాయి సేవిస్తూ కందగట్ల శ్రీనివాస్ ఇంటి వద్ద హల్చల్ సృష్టించారు. శ్రీనివాస్ వారిని వెళ్లిపోవాలని కోరగా, యువకులు అతనిపై రాడ్తో దాడి చేశారు. అడ్డు వచ్చిన శ్రీనివాస్ భార్యను కూడా కొట్టి, చంపేస్తామని బెదిరించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరిన ఘటనలు ఉన్నాయి. వరంగల్ నగరంలో గంజాయి మత్తులో యువకులు రెచ్చిపోతున్నారు. లక్ష్మి టౌన్ షిప్ లో రాత్రి వేళల్లో యువకులు హల్ చల్ చేస్తూ, ప్రశ్నించిన కాలనీ ప్రెసిడెంట్ పై అర్ధరాత్రి దాడి చేశారు. వృద్ధుడని కూడా చూడకుండా విచక్షణారహితంగా కొట్టారు. సీసీటీవీ ఫుటేజ్ తో పోలీసులకు ఫిర్యాదు చేసినా, గంజ్ పోలీసులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపించారు. గంజాయికి అలవాటుపడి యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా వరంగల్ డ్రగ్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో గల్లి గల్లి పెట్రోలింగ్ చేస్తూ యువతను కాపాడాలన్నారు. యువకులు గంజాయికి బానిసై నేరాలకూ అలవాటు పడి జైలు పాలయ్యారని గుర్తుచేశారు. గంజాయి అక్రమ రవాణాదారులకు అడ్డుకట్ట వేయడంతోపాటు వ్యసనంతో అనారోగ్యం పాలైన వారిని దృష్టి మరల్చేలా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.




## తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా



- తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు
- మైలవరంలోని ఓ పాఠశాలలో ఇటీవల మధ్యాహ్న భోజనంపై వివాదం
- ఇకపై భోజనం నాణ్యతపై 'లీప్' యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటాం
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దు

## దత్తత తల్లులకు సుప్రీంకోర్టు ఊరట... పితృత్వ సెలవులపైనా కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం సూచించింది. ఇది దేశవ్యాప్తంగా ఉద్యోగుల హక్కులపై జరుగుతున్న చర్చలో ఒక ముఖ్యమైన పరిణామం. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. 'సోషల్ సెక్యూరిటీ కోడ్, 2020'లోని సెక్షన్ 60(4)ను రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తూ కొట్టివేసింది. ఈ నిబంధన ప్రకారం మూడు నెలల కంటే తక్కువ వయసు ఉన్న శిశువును దత్తత తీసుకున్న తల్లులకు మాత్రమే ప్రసూతి సెలవులు వర్తిస్తాయి. ఈ నిబంధన సమానత్వ హక్కును ఉల్లంఘిస్తోందని, ఇది వివక్షాపూరితమని కోర్టు అభిప్రాయపడింది. "దత్తత తీసుకున్న బిడ్డ అవసరాలు, కన్నబిడ్డ అవసరాలకు ఏమాత్రం భిన్నంగా ఉండవు. పిల్లల సంరక్షణలో తండ్రులను కూడా సమాన భాగస్వాములుగా గుర్తించాలి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పితృత్వ సెలవులు, వాటి వ్యవధి వంటి అంశాలు కేంద్ర ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తాయని చెబుతూనే, దీనిపై ఒక స్పష్టమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరాన్ని నొక్కి చెప్పింది. దత్తత తీసుకున్న తల్లులకు 12 వారాల ప్రసూతి సెలవులను పరిమితం చేస్తూ 2017లో 'మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్, 1961'లో చేసిన సవరణను సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. ప్రస్తుతం అర్హులైన మహిళలకు 26 వారాల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అందుబాటులో ఉండగా, పితృత్వ సెలవులకు సంబంధించి దేశంలో ఎలాంటి ప్రత్యేక చట్టం లేదు. తాజా తీర్పుతో దత్తత తీసుకున్న పిల్లల వయసుతో సంబంధం లేకుండా తల్లులు పూర్తి ప్రసూతి ప్రయోజనాలు పొందేందుకు మార్గం సుగమమైంది.

## ప్రధాని మోదీ దేశానికి నిజమైన సంరక్షకుడు: వరుణ్ గాంధీ ప్రశంసలు

మొదటి పేజి తరువాయి

ఇటీవల తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాని మోదీని కలిసిన వరుణ్, ఈ భేటీ తనకు లభించిన గొప్ప గౌరవంగా పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు. "గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీని నా కుటుంబంతో కలిసి కలవడం, ఆయన ఆశీస్సులు, మార్గనిర్దేశం పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని వరుణ్ గాంధీ తన పోస్టులో రాశారు. ప్రధాని మోదీ వ్యక్తిత్వాన్ని, నాయకత్వాన్ని కొనియాడుతూ, "మీ వ్యక్తిత్వంలో అద్భుతమైన పితృ వాత్సల్యం, రక్షణ భావన ఉన్నాయి. మీతో భేటీ అయిన తర్వాత, మీరే ఈ దేశానికి, ప్రజలకు నిజమైన సంరక్షకుడనే నా నమ్మకం మరింత బలపడింది" అని వరుణ్ గాంధీ పేర్కొన్నారు. 1980లో సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంలోని ఇతర సభ్యులతో తీవ్ర విభేదాలు రావడంతో మేనకా గాంధీ ఆ పార్టీకి దూరమయ్యారు. ఆ తర్వాత చాలా ఏళ్లకు 2004లో ఆమె తన కుమారుడు వరుణ్‌తో కలిసి బీజేపీలో అధికారికంగా చేరారు. "దేశ ప్రయోజనాల దృష్ట్యా బీజేపీలో చేరడమే సరైన నిర్ణయమని భావిస్తున్నాను" అని ఆ సమయంలో వరుణ్ గాంధీ వ్యాఖ్యానించారు. అనంతరం బీజేపీలో ఆయన కీలక నేతగా ఎదిగారు. 2012లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా నియమితులయ్యారు.

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం... కేసీఆర్, కేటీఆర్ వస్తారా?: మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

హైదరాబాద్: తెలంగాణ శాసనమండలి వేదికగా డ్రగ్స్ వ్యవహారంపై ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో గంజాయి, కొకైన్ విచ్చలవిడిగా దొరకడానికి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బిస్కెట్లు, చాక్లెట్ల మాదిరి డ్రగ్స్ లభిస్తున్నాయని, కొందరు నాయకులు స్వయంగా డ్రగ్స్ వ్యాపారం చేయడం సిగ్గుచేటని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. డ్రగ్ టెస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని... మరి ప్రతిపక్ష నేత కేసీఆర్, కేటీఆర్ ముందుకు వస్తారా? అని ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. "మీరు అంగీకరిస్తే రేపే ముహూర్తం పెడదాం, ముఖ్యమంత్రిని ఒప్పించే బాధ్యత నాది" అని సవాల్ చేశారు. ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ తరపున బీ-ఫామ్స్ అందుకున్న వారందరినీ తాము టెస్టులకు తీసుకువస్తామని, అదే ధైర్యం ఉంటే బీఆర్ఎస్ కూడా వారి సభ్యులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్నిస్తూ, డ్రగ్స్ మాటెత్తగానే బీఆర్ఎస్ నాయకుల పేర్లే ఎందుకు బయటకు వస్తున్నాయని నిలదీశారు. పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే పార్టీ ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఈగల్ టీమ్'ను ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దుతున్నారని, గతంలో టెస్టులకు భయపడి పారిపోయిన వారు ఎవరో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. ఒకవైపు పైలట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేయడం, మరోవైపు మండలిలో మహేశ్ కుమార్ గౌడ్ విసిరిన ఈ 'డ్రగ్ టెస్ట్' ఛాలెంజ్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి.

## జీవన్ రెడ్డి పార్టీ మార్పు అంశం.. పార్టీ నేతలకు శ్రీధర్ బాబు కీలక సూచన

హైదరాబాద్: జగిత్యాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డి చాలా సీనియర్ నాయకుడని, అలాంటి వ్యక్తితో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేరుగా మాట్లాడాలని అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. జీవన్ రెడ్డి ఎపిసోడ్‌లో టీపీసీసీ చీఫ్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నాయకుడని, తన తండ్రి సమకాలీకుడని తెలిపారు. పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశారని అన్నారు. అలాంటి నాయకుడు గురించి పార్టీ సీరియస్‌గా ఆలోచించాలని అభిప్రాయపడ్డారు. పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. ఎవరికో చెప్పి మాట్లాడిస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. ఆయనతో స్నేహం ఉండటం వేరని, కానీ పార్టీ మారే అంశంపై చొరవ తీసుకోవాల్సింది పార్టీ అధ్యక్షుడే అని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడి ఎంపిక అంశంపై కూడా ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనేది ఏఐసీసీ చూసుకుంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా జగ్గారెడ్డి పేరును ప్రస్తావించడంపై స్పందిస్తూ, ఆయన కూడా చాలా సీనియర్ నాయకుడు అన్నారు. శ్రీధర్ బాబు ఇంకా మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా ఉన్నవాళ్లు మరో ఐదేళ్లు అధికారంలో ఉండాలని అనుకోవడంలో తప్పేముందని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు రావాలని సూచించారు. పార్టీలో కోఆర్డినేషన్ కమిటీ కొత్తేమీ కాదని, కోఆర్డినేషన్ కోసమే దానిని వేస్తారని అన్నారు.

## మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు: మంత్రి సీతక్క

హైదరాబాద్: తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరును మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుపట్టారు. మహిళల పట్ల కేటీఆర్‌కు చిన్నచూపు ఉందని, బయటి మహిళలైనా లేదా సొంత కుటుంబ సభ్యులైనా సరే.. వారిని ఎదగనివ్వాలనే ఆలోచన ఆయనకు లేదని చురకలంటించారు. ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ గతంలో చేసిన సెటైర్లను, తప్పుడు ప్రచారాన్ని ఆమె ఈ సందర్భంగా ఎండగట్టారు. అసలు పదేళ్ల పాటు మంత్రిగా ఉండి మహిళల కోసం ఆయన ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు చెందిన 'అభయ హస్తం' నిధులను కూడా వాడుకుందని, మహిళా సంఘాలపై రూ.3,000 కోట్ల భారం వేసి పోయిందని సీతక్క ఆరోపించారు. తాము శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు ఇస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు కూడా కేటీఆర్ పై మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు గోబెల్స్ ప్రచారంలో ప్రపంచంలోనే అందరికంటే ముందుంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారో ఆత్మపరిశీలన చేసుకోవాలని ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో పావలా వడ్డీ పథకం కూడా సరిగ్గా ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై హేళనగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు.

## ప్రజలను పార్టీలుగా చూడొద్దు ప్రభుత్వాలపై వైఎస్ షర్మిల ఫైర్



అమరావతి: గత వైసీపీ ప్రభుత్వంపైనా, ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపైనా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. సంక్షేమ పథకాలను కేవలం తమ పార్టీ కార్యకర్తలకే పరిమితం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఆమె హితవు పలికారు. ప్రజలను ప్రజలుగా చూడాలి తప్ప, వారికి పార్టీ రంగు పులమడం తగదని అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్.. కొత్తగా ఈ పథకం పేరును 'వీబీ జి రామ్ జి'గా మార్చిన సంగతి విదితమే) పరిరక్షణ యాత్రలో భాగంగా ఆమె శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తున్నారు. ఆముదాలవలస నియోజకవర్గం కొర్లకోట గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో పార్టీలు, కులమతాలకు అతీతంగా అందరికీ పథకాలు అందేవని గుర్తుచేశారు. కానీ, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆ పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూర్చారని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ తెచ్చిన ఉపాధి హామీ పథకం వైఎస్సార్ హయాంలో తమ జీవితాల్లో వెలుగులు నింపిందని, కానీ కేంద్రంలో బీజేపీ వచ్చాక పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన షర్మిల, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. పని దినాలను 150 రోజులకు, రోజువారీ వేతనాన్ని రూ.400కు పెంచుతామని స్పష్టం చేశారు. నాయకులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని, ప్రజల్లో మార్పు రావాలని ఆమె పిలుపునిచ్చారు.

# మమతకు అగ్నిపరీక్షగా అసెంబ్లీ ఎన్నికలు

మొదటి పేజి తరువాయి



దాంతో సర్ ప్రక్రియ బెంగాల్ రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేసేలా కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఇతర అంశాలు, సమస్యలు ఎన్నున్నా ఈసారి కూడా రాష్ట్రంలో ఎన్నికలు మరోసారి 'మమత వర్సెస్ మోదీ'అన్నట్టుగానే జరగనున్నాయి. ఇద్దరు పాపులర్ నేతల పోరులో అంతిమంగా పైచేయి సాధించేది ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. బీజేపీ దూకుడుకు మరోసారి ముకుతాడేసి వరుసగా నాలుగోసారి విజయఢంకా మోగించాలని తృణమూల్ ప్రయత్నిస్తోంది. ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకత, శాంతిభద్రతల సమస్యలు, పలు రంగాల్లో మమత సర్కారు వైఫల్యాలు తదితరాలను అస్త్రాలుగా మార్చుకోవాలని బీజేపీ భావిస్తోంది. 2021 ఎన్నికల్లో తృణమూల్‌కు గట్టి పోటీ ఇచ్చి 77 సీట్లు కైవసం చేసుకున్న ఆ పార్టీ, ఈసారి గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా చొచ్చుకుపోయి బెంగాల్‌పై తొలిసారిగా కాషాయ జెండా ఎగరేయాలని పట్టుదలతో ఉంది. గత ఎన్నికల్లో సున్నా చుట్టి పూర్తిగా చతికిలపడ్డ లెఫ్ట్ ఫ్రంట్, కాంగ్రెస్ ఈసారి ఎలాగైనా గట్టిగా ఉనికిని చాటుకునే ప్రయత్నాల్లో పడ్డాయి. పశ్చిమబెంగాల్‌లో ఈసారి అసెంబ్లీ ఎన్నికలను అధికార బీజేపీ, విపక్ష తృణమూల్ కాంగ్రెస్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. మమత దూకుడుకు ముకుతాడేసి ఈసారి రాష్ట్రంలో ఎలాగైనా విజయఢంకా మోగించాలని బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి బెంగాల్‌పై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించారు. త్వరలో వారిద్దరూ రాష్ట్రంలో సుడిగాలి ప్రచారానికి తెర తీయనున్నారు. మోదీ కరిష్మా రాష్ట్రంలో ఈసారి అధికారం కట్టబెట్టడం ఖాయమని బీజేపీ విశ్వసిస్తోంది. 15 ఏళ్లుగా సాగుతున్న తృణమూల్ పాలనపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకత బాగా కలిసొచ్చే అంశమన్నది ఆ పార్టీ భావన. రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా క్షీణించాయన్న ప్రచారం కూడా తృణమూల్‌కు గట్టిగానే చేటుచేసేలా కన్పిస్తోంది. ముఖ్యంగా మహిళలకు భద్రతే లేకుండా పోయిందంటూ బీజేపీ ఇప్పటికే హోరెత్తిస్తోంది. హిందూత్వవాదంపై కూడా కాషాయ పార్టీ గట్టిగానే నమ్మకం పెట్టుకుంది. తద్వారా ముస్లిమేతర ఓట్లు సంఘటితం అవుతాయని, పలు అసెంబ్లీ సెగ్మెంట్లలో గెలుపోటములను ఇది తీవ్రంగా ప్రభావితం చేస్తుందని భావిస్తోంది. మొండితనానికి, పోరాటానికి మారుపేరైన దీదీ కూడా కాషాయ దళానికి దీటుగా ఎన్నికల వ్యూహరచన చేస్తోంది. సర్ ప్రక్రియను వ్యతిరేకించే క్రమంలో ఆమె ఏకంగా సుప్రీంకోర్టు దాకా వెళ్లడం వంటివి కలిసొస్తాయని తృణమూల్ భావిస్తోంది. మమతకున్న 'సామాన్యురాలి' ఇమేజీపైనే మరోసారి నమ్మకం పెట్టుకుంది. అయితే మంత్రులు, నేతల అవినీతి బాగోతాలు అధికార పార్టీకి తీవ్రంగా చేటుచేసేలా కన్పిస్తున్నాయి. అవినీతి ఆరోపణల మచ్చను ఏ మేరకు చెరుపుకోగలదన్నది ఆసక్తికరం.

లెఫ్ట్, కాంగ్రెస్ నేల చూపులు

1977 నుంచి 2011 దాకా బెంగాల్‌ను సుదీర్ఘంగా పాలించిన వామపక్ష కూటమి పరిస్థితి రాష్ట్రంలో నానాటికీ తీసికట్టుగా మారుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ పార్టీల ఓట్ల శాతం కేవలం 4.73కి పడిపోయిన పరిస్థితి! కాంగ్రెస్‌దీ అదే పరిస్థితి. లెఫ్ట్ ఫ్రంట్‌కు, హస్తం పార్టీకి గత ఎన్నికల్లో కనీసం ఒక్క అసెంబ్లీ సీటు కూడా రాలేదు! దాంతో అవి ఈసారి ఎంతోకొంత పుంజుకుని ఉనికిని చాటుకోవాల్సిన పరిస్థితిలో పడ్డాయి.

బీజేపీకి 'ఎల్పీజీ'దడ

ఎన్నికలు సమీపించిన తరుణంలో పశ్చిమాసియా యుద్ధం బీజేపీకి అనుకోని సమస్య తెచ్చిపెట్టింది. నానాటికీ తీవ్రమవుతున్న ఎల్పీజీ కొరత సామాన్య ప్రజలతో పాటు వ్యాపార వర్గాల్లో కూడా తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. పరిస్థితి తక్షణం చక్కబడకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో ఇది తీవ్ర ప్రతికూలాంశంగా మారగలదని బీజేపీ వర్గాలు ఆందోళన పడుతున్నాయి. మరోవైపు మమతకు మాత్రం ఈ అంశం అనుకోకుండా అందివచ్చిన అస్త్రంగా మారేలా కనిపిస్తోంది. పోలింగ్‌కు మరో నెల రోజులున్నందున ఈలోపు సమస్యను మోదీ సర్కారు ఏ మేరకు చక్కదిద్దగలదన్నది చూడాల్సిందే.

కీలకంగా 'సర్'

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియ బెంగాల్లో కీలక ఎన్నికల అంశంగా మారింది. ఓటర్ల జాబితా సవరణ ఫలితంగా రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 6.44 కోట్లకు తగ్గింది. ఏకంగా 1.2 కోట్లకు పైగా ఓట్లు తొలగింపుకు గురవడంతో పలు కీలక అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకరణాలే అనూహ్యంగా తారుమారయ్యే పరిస్థితి నెలకొంది! ముఖ్యంగా 60 లక్షలకు పైగా ముస్లిం ఓట్ల తొలగింపు తృణమూల్‌ను గట్టిగా దెబ్బతీయనుంది. రాజధాని కోల్‌కతాతో పాటు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో దాని ఓటు బ్యాంకు తగ్గడం బీజేపీకి లాభించేలా కన్పిస్తోంది. ఆయాచోట్ల తమ ఓట్లు భారీగా తొలగింపుకు గురైనట్టు తృణమూల్ ఇప్పటికే పలుమార్లు ఆరోపించింది. అందుకే సర్ ప్రక్రియను కీలక ప్రచారాస్త్రంగా మలచుకోవాలని మమత తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దాన్ని బెంగాలీల అస్తిత్వంపై కేంద్రం దాడిగా చిత్రిస్తున్నారు. సర్ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏకంగా సుప్రీంకోర్టులో స్వయంగా వాదనలు విన్పించారామె! ఇది రాష్ట్ర ప్రజల దృష్టిలో ఆమె ఇమేజీని మరింత పెంచిందని తృణమూల్ అంటోంది. అయితే 24 పరగణాలు, నాదియా వంటి బంగ్లా సరిహద్దు జిల్లాల్లో బీజేపీ ఓటుబ్యాంకుకు కూడా సర్ ప్రక్రియ కొంతమేరకు గండి కొట్టింది. అక్కడ బీజేపీకి పట్టున్న మథువా, రాజ్‌బన్షీ సామాజిక వర్గాల ఓటర్లు భారీగా తొలగింపుకు గురయ్యారు. అయినా సరే, అక్రమ వలసదారుల ఓట్లతోనే మమత అధికారం చేపడుతూ వస్తున్నారని రాష్ట్ర బీజేపీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తూ వస్తున్నారు.

# గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్



తాడేపల్లి : గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ జగన్‌ది మాత్రమే కాదు.. వైఎస్సార్‌సీపీ అంతా కలిసి కట్టుగా నిర్మించుకున్నాం. వైఎస్సార్‌సీపీ విలువలు,విశ్వసనీయత మీద పుట్టింది. అదే పునాదుల మీద కొనసాగుతోంది. గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్.మనం మంచి చేశాం. కాబట్టే ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం. మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు. ప్రతి ఇంట్లోనూ ఇదే చర్చ జరుగుతోంది. అవినీతి కోసం మాత్రమే వాళ్లు అధికారంలో ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. మనం అధికారంలోకి వచ్చినప్పుడు అద్భుతమైన రాష్ట్రాన్ని ఇచ్చినట్లు బాబు బిల్డప్. వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసి అప్పగించారు. కేవలంలో ఖజానాలో రూ.100కోట్లు మాత్రమే ఉంచారు. తర్వాత కోవిడ్ లాంటి కష్టాలు ఎదుర్కొన్నాం. ఆర్థికంగా ఒత్తిళ్ల మధ్య మన పరిపాలన సాగింది. ప్రజలకు ఇచ్చిన మాటను ఎప్పుడూ వదిలి పెట్టలేదు. దేశ చరిత్రలో జరగని విధంగా హామీలు అమలు చేశాం. ముందుగానే క్యాలండర్ ఇచ్చి హామీలను అమలు చేశాం. బడ్జెట్‌లో క్యాలెండర్ పెట్టి పథకాలు అమలు చేశాం. పేదలను, మధ్యతరగతి ప్రజలను ఆదుకున్నాం. మన హయాంలో రూ.3.31లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.2.7లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాలో వేశాం. రెండేళ్లకే చంద్రబాబు కమిటెడ్ అప్పులు.. గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి. చంద్రబాబు హామీలు మోసాలుగా తేలిపోయాయి'అని వైఎస్ జగన్ అన్నారు. 'మన పథకాలన్నీ చంద్రబాబు నాయుడు రద్దు చేశారు. ఈ డబ్బులన్నీ ఎవరి జేబులోకి వెళ్లిపోయాయి. జగన్ ఏం చేయగలిగాడు. బాబు ఎందుకు చేయలేకపోతున్నాడని చర్చిస్తున్నారు. అవినీతికి తావు లేకుండా మనం పథకాలు అమలు చేశాం. ఇప్పుడు దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇదే కొనసాగుతుంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు. అమరావతి పనుల్లో తీవ్రమైన అవినీతి. భూములను శెనక్కాయలకు, బెల్లానికి ఇచ్చేస్తున్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డారు. పార్లమెంటు చరిత్రలో డ??రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ ఆయనే. ఇలాంటి వాటిపట్ల చంద్రబాబు వ్యవహరించిన తీరు దారుణం. చంద్రబాబు ఒక పాలకుడిగా వ్యవహరించడం లేదు. మోసం చేశారని బాధితురాలు సీఎంకు ఫిర్యాదు చేస్తే కమిటీలు వేస్తామంటున్నారు. ఆదిమూలం మహిళపై లైంగిక దాడి చేస్తే పంచాయతీ చేశారు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపల్‌పై వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై నో యాక్షన్. మహిళలకు అశ్లీల వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మీద నో యాక్షన్. చివరకు మంత్రి సంధ్యారాణి పీఏ మీద నో యాక్షన్. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ మీద కూడా నో యాక్షన్. వీడియో, ఫొటోలతో పట్టుబడ్డా నో యాక్షన్. ఆదినారాయణరెడ్డి కొడుకు డ్రగ్స్‌తో పట్టుబడితే నో యాక్షన్. తన కొడుకు స్విమ్మింగ్? పూల్స్? వద్ద తాగుతు, తూలుతూ అమ్మాయిలతో డ్యాన్స్ చేస్తే నో యాక్షన్.తన బావమరిది మహిళలపై నీచంగా మాట్లాడితే నో యాక్షన్. చిన్నప్పుడు తాను ఇంతకంటే ఎక్కువే చేశానని బాబు అన్నారు. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు.

## ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక

హైదరాబాద్: "మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మాట్లాడుకోండి" అంటూ అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హనీట్రాప్ చేస్తున్నారని, ఏఐ జనరేటెడ్ వీడియోల ద్వారా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని సూచించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా యువతకు సూచన చేశారు. "ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు" అంటూ సోషల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు కాదని, నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని పేర్కొన్నారు. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదని, అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు అని తెలిపారు. మాయమాటలకు బుట్టలోపడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయని అన్నారు. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేస్తే అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారని, ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ కు దిగుతారని హెచ్చరించారు. పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయమని సజ్జనార్ పేర్కొన్నారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు కాబోరని, ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువు లాగేసే భారీ కుట్ర దాగి ఉందని గ్రహించాలని అన్నారు. క్షణికావేశంలో గుర్తుతెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. రాత్రి వేళల్లోనే ఈ యాడ్స్ దర్శనమిస్తున్నాయని... జాగ్రత్తగా ఉండండని యువతకు సూచన చేశారు. ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఇలాంటి సైబర్ వలలో చిక్కుకుంటే, పరువుపోతుందేమో అని భయపడవద్దని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి లేదా http://cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఇఫ్తార్ విందులో ఇచ్చిన హామీని గంటల వ్యవధిలోనే నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు


అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇమామ్‌లు, మౌజన్‌లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. నిన్న విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందులో ప్రకటించిన విధంగా వారి గౌరవ వేతనం బకాయిల కోసం రూ.45 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే నిధులు విడుదల కావడం విశేషం. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌ల ఖాతాల్లోకి గత ఆరు నెలల బకాయిలను నేరుగా జమ చేయనున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్‌లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా విడుదల చేసిన రూ.45 కోట్లు.. 2025 అక్టోబరు నుంచి 2026 మార్చి వరకు ఆరు నెలల కాలానికి సంబంధించినవి. రాష్ట్రంలోని 5,000 మసీదులలో సేవలందిస్తున్న వారికి ఈ బకాయిలను ఒకేసారి క్లియర్ చేశారు. తమ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇఫ్తార్ విందులో మాట్లాడిన సీఎం, ముస్లిం మైనారిటీల అభివృద్ధికి పలు హామీలు ఇచ్చారు. అమరావతిలో కొత్తగా హజ్ హౌస్ నిర్మాణం చేపడతామని ప్రకటించారు. అలాగే, కడపలో అసంపూర్తిగా ఉన్న హజ్ హౌస్‌ను త్వరలోనే పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 21 నెలల్లో ముస్లింల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం కింద రూ.180 కోట్లు అందించామని వివరించారు. రాష్ట్రంలో అర్హులైన ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమించడంతో పాటు వివాహ లైసెన్స్ గడువును 3 సంవత్సరాల నుంచి 10 ఏళ్లకు పెంచామని చంద్రబాబు తెలిపారు. సుమారు 1,500 వక్ఫ్ ఆస్తులను సర్వే చేసి వాటిని కాపాడుతున్నామని చెప్పారు. ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా

అమరావతి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, తప్పు పునరావృతం అయినా కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. చిన్న సమస్య ఉన్నా వెంటనే గుర్తించి పరిష్కరించాలని, ఈ పవిత్ర బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి నడుచుకోవాలని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని ఓ పాఠశాలలో ఇటీవల మధ్యాహ్న భోజనంపై వివాదం తలెత్తిన నేపథ్యంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మైలవరం దేవునిచెరువు తారకరామా నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన మంత్రి లోకేశ్, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా తిని నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. కొత్త కాంట్రాక్టర్ అందిస్తున్న భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు బదులిచ్చారు. వివాదం జరిగిన రోజు, అంతకుముందు భోజనం ఎలా ఉండేదని కూడా మంత్రి ఆరా తీశారు. భోజనంలో ఏమైనా సమస్యలుంటే ముందుగా తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఇకపై భోజనం నాణ్యతపై 'లీప్' యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటామని, మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. భోజనం సిద్ధమయ్యాక ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యతను పరిశీలిస్తున్నారా అని సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం అధికారులతో మాట్లాడిన మంత్రి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని గట్టిగా హెచ్చరించారు. "మీపై పవిత్ర బాధ్యత ఉంది. విద్యార్థులకు సంబంధించి చిన్న సమస్య ఉన్నా తెలుసుకోవాలి, వెంటనే పరిష్కరించాలి. తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. భోజనం నాణ్యతపై ప్రతి వారం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా తల్లిదండ్రుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలోని రికార్డులు, విద్యాబోధన తీరును పరిశీలించారు. ప్రతి పాఠశాల తనకు ముఖ్యమేనని, అడ్మిషన్ల పెంపుతో పాటు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల మధ్యాహ్న భోజనంపై నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి గుర్తుచేశారు. సమూల మార్పుల కోసం రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేస్తామన్నారు. వారంలో ఒకరోజు స్థానిక ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని సూచించారు.

## 30 వరకు అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజి తరువాయి



హౌస్ కమిటీల ఏర్పాటులో ఆలస్యం, ప్రశ్నోత్తరాలు లేకపోవడం, జీరో అవర్ తదితర అంశాలను స్పీకర్ వద్ద ప్రస్తావించాం. ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి ప్రైవేటు మెంబర్ బిల్లుకు అవకాశం ఇవ్వాలని కోరాం. బడ్జెట్‌పై బీఆర్ఎస్ తరఫున ప్రసంగించేందుకు ఇద్దరు సభ్యులకు అవకాశం ఇవ్వాలని కోరాం. మేము ప్రసంగిస్తున్న సమయంలో సంబంధిత శాఖ మంత్రి మినహా సీఎం, శాసనసభ వ్యవహారాల మంత్రి, ఇతరులకు అవకాశం ఇవ్వకూడదని చెప్పాం. డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగా ఉండటంతో సభ్యులు ఇచ్చే ప్రివిలేజ్ మోషన్లను స్పీకర్ పరిశీలించాలని కోరాం. అసెంబ్లీలో గ్రంథాలయం నిర్వహణ దారుణంగా ఉందని తెలియజేశాం. బీఏసీలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయకుంటే వచ్చే బీఏసీ సమావేశాలకు హాజరు కాబోమని స్పష్టం చేశాం..'అని హరీశ్‌రావు తెలిపారు.

ఆ తర్వాత రెండు వారాలు కొనసాగించాలి: ఏలేటి

'బడ్జెట్ ప్రతిపాదనలు, పద్దులపై చర్చకు తక్కువ సమయం ఉన్నందున ఈ నెల 31వ తేదీలోగా బడ్జెట్‌ను ఆమోదించాలి. అనేక అంశాలపై చర్చించాల్సి ఉన్నందున ఆ తర్వాత కూడా మరో రెండు వారాలు సభ కొనసాగించాలి. ప్రభుత్వ బిల్లులను కూడా బడ్జెట్ భేటీలోనే చర్చించడం సరికాదు. జీహెచ్ఎంసీ విభజన, పంచాయతీరాజ్ బిల్లులపై బడ్జెట్ ఆమోదం తర్వాత చర్చించాలి. హౌస్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలి. హామీల అమలు కమిటీ ఏర్పాటు చేయాలి..'అని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బీఏసీ భేటీలో కోరారు. తాము ప్రతిపాదించిన 20 అంశాలపై చర్చించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని కోరారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
జనరల్ న్యూస్
బుధవారం - 18 - మార్చి- 2026

# ఘనంగా తాడిపత్రి హారిక జన్మదిన వేడుకలు

**బోనకల్ శాంతి నిలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహణ**

**శాంతి నిలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్న హారిక కుటుంబ సభ్యులు**

**జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం**

**బోనకల్ గ్రామ సర్పంచ్ జ్యోతి కొండ..**



బోనకల్, మార్చి 17 :: బోనకల్ గ్రామంలోని శాంతి నిలయంలో తాడిపత్రి హారిక (యు ఎస్ ఏ) జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హారిక కుటుంబ సభ్యులు శాంతి నిలయంలో కేక్ కట్ చేసి ఆనందంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.జన్మదినాన్ని పురస్కరించుకుని శాంతి నిలయంలో ఉన్న అంగవైకల్య బాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆశ్రమ వాసులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంపై బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... జన్మదినం సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు రావడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని వారు అన్నారు.ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు కనగాల లక్ష్మీనారాయణ (నాని) మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, వివిఆర్ గార్డెన్ యజమాని వెన్నబోయిన వెంకటేశ్వరరావు, డీలర్ల సంఘం ప్రెసిడెంట్ మోర్ల అశోక్, టైలర్స్ యూనియన్ నాయకులు గంగుల శ్రీను, శివ, నాగరాజు గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని ఈ సందర్భంగా హారికకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




## - కరాటే ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా త్రివేణి



ఖమ్మం, నేటి శుభోదయ ::: రెండు తెలుగు రాష్ట్రాల షోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలను స్థానిక ఎంబి గార్డెన్స్ ఖమ్మం నందు, వినోద్ కరాటే అకాడమీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యార్థిని విద్యార్థులు పలు విభాగాలలో బహుమతులను గెలుచుకున్నారు. త్రివేణి కరాటే మాస్టర్ వీరన్న బెస్ట్ రిఫరీ అవార్డును గెలుచుకున్నారు. అలాగే త్రివేణి పాఠశాల ఓవరాల్ ఛాంపియన్షిప్ ను గెలుచుకుంది. త్రివేణి పిల్లలు ఈ అవార్డులు గెలుచుకోవడం పట్ల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేస్తూ మున్ముందు జాతీయస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ త్రివేణి పిల్లలు చదువులు ఆటపాటల్లోనే కాకుండా ఇలాంటి స్వీయ రక్షణ విద్యలో కూడా ముందుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ వినోద్ పాల్గొని పోటీలలో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ మాట్లాడుతూ కరాటే స్వీయ రక్షణకు అలాగే శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ బహుమతి ప్రదానోత్సవం లో పాఠశాల కరాటే మాస్టర్ వీరన్న, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## గ్రానైట్ అంతర్జాతీయ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



చైనా, హైదరాబాద్, నేటి శుభోదయ ::: చైనా లోని జియామిన్ లో మంగళవారం జరుగుతున్న గ్రానైట్ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను తెలంగాణ రాష్ట్ర చిన్న తరహా గ్రానైట్ పరిశ్రమల అధ్యక్షులు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు. అధునాతనమైన గ్రానైట్ కటింగ్,పాలిసింగ్ కు సంబంధించిన మిషనరిని పరిశీలించారు. వాటిని ఉపయోగించే మార్కెట్స్ తయారీ విధానాన్ని పరిశీలించారు.

## విద్యార్థుల ప్రతిభకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ప్రశంసలు



కుకట్పల్లి, (ప్రతినిధి): హైదరాబాద్, కూకట్పల్లి ::కుకట్పల్లి బాలాజీ నగర్లోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ×మీరా ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి విశేష ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన కార్యాలయంలో విజేత విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి అన్ని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వకారణం కావాలని సూచించారు.ఒలంపియాడ్లో వేమూలపల్లి కుశాల్ (9వ తరగతి) గ్రాండ్ ప్రైజ్గా ల్యాప్టాప్ను అందుకోగా, వి. సాయి స్వరన్ రెడ్డి (4వ తరగతి), ముప్పా రుత్విక్ సాయి (6వ తరగతి), గొట్టం సుప్రతీక్ రెడ్డి (7వ తరగతి) ఫస్ట్ ప్రైజ్గా ట్యాబ్లు సాధించారు. పల్లా జస్విత, రోషిని రావూరు, కే. వృతి నికంద్ ప్రైజులు, తులసీనాథ్ రెడ్డి థర్డ్ ప్రైజ్, కప్పు శంకరి చౌదరి, కందుల అనూష్ ఫోర్త్ ప్రైజులు, జక్కంపూడి జోష్మిక, అర్జున్ మహంతి వెంకట కార్తికేయ, అనీష్ చౌదరి, కళ్యాణ్ అభినవ్ సాయి రామ్ ఫిఫ్త్ ప్రైజులు సాధించారు.మొత్తం 236 మంది విద్యార్థులు ఎంపిక కాగా, 133 మంది గోల్డ్ మెడల్స్, 12 మంది సిల్వర్ ప్రైజులు, 77 మంది కన్సోలేషన్ ప్రైజులు సాధించారు.విద్యార్థులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్యతో మంచి పౌరులను తయారు చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థను ఆయన అభినందించారు.

## వెలుగుమట్ల భూ నిర్వాసితులకు అండగా 22న బంద్ కు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పిలుపు

**- మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు అవునూరి మధు**

**- న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య**



ఖమ్మం, నేటి శుభోదయ ::: గత నెల 24న నిరుపేదలు ఖమ్మం పరిసర ప్రాంతం వెలుగుమట్ల ప్రాంతంలో ఇండ్లు కూల్చివేయబడిన విషయం తెలిసిందే. కూల్చి వేసిన దగ్గరే ఇండ్లను నిర్మాణం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భూ నిర్వాసితులకు అండగా మొదటి నుంచి పోరాడుతుంది. ఆ పోరాట ఫలితంగానే గత వారం రోజుల కిందట 311 మందికి మాత్రమే ఇళ్ల పట్టాలు అందించడం జరిగింది. ఇంకా పట్టాలు అందించాల్సిన కుటుంబాలు నిరుపేద కుటుంబాలు వందల సంఖ్యలో ఉన్నాయి.ఇల్లు కూల్చివేయబడ్డ ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పట్టాలు పంపిణీ చేసి అందించాలని సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు అవునూరి మధు మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. ఈనెల 22 న ఖమ్మం నగరంలో బంద్ జరుగుతుందని ఈ బంద్ లో ప్రజలు, పార్టీ శ్రేణులు, వివిధ వ్యాపార వర్గాల వారు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసి నిరుపేదలకు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య మాట్లాడుతూ ఈనెల 22న తలపెట్టనున్న ఖమ్మం నగర బందు సందర్భంగా నగరంలో భారీగా మోటార్ సైకిల్ ర్యాలీ ముందు రెండు రోజులు నిర్వహిస్తామని, విస్తృతంగా కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తూ మందు జరుగుతుందని ఈ బందులో భూ నిర్వాసితులతో పాటువివిధ వర్గాల ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్, జిల్లా నాయకులు వెంకట్రామిరెడ్డి, వై ప్రకాష్,కాసిం,గిరి,సురేష్,లక్ష్మి, గొర్రెపాటి రమేష్, శీలం సుదర్శన్, మోహన్ రావు, జానకి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని జయించి, ఎక్సైజ్ ఎస్సై కొలువు సాధించి

**- గ్రూప్-2 సాధించిన అంగన్వాడీ టీచర్ కుమార్తె**

**- కష్టాల్లోంచి పుట్టికొచ్చిన "దీప్తి" సక్సెస్ స్టోరీ**



ఖమ్మం, ఏలూరు, నేటి శుభోదయ ::: పేదరికాన్ని జయించి చాలామంది ప్రభుత్వ కొలువులు సాధిస్తున్నారు. వారి సక్సెస్ స్టోరీలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయి. అయితే మనం చెప్పుకోబోయే అమ్మాయి గ్రూప్-2 తొలి ప్రయత్నంలోనే సాధించిన తీరు కంటతడి పెట్టిస్తుంది. కష్టాలన్నీ కట్టకట్టుకుని వెంటాడినా కష్టపడి చదివి అనుకున్నది సాధించింది. చదువు విలువ చాటి చెప్పింది.. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం దామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతపర్తి దీప్తి ఎక్సైజ్ ఎస్సై గా ఎంపికై మంగళవారం బాధ్యతలు స్వీకరిస్తుంది. ఆ చిన్నారి పడ్డ కష్టాలు మాటల్లో చెప్పలేనివి.తండ్రి రాజు(ఇస్సాక్)ఏడో తరగతి మాత్రమే చదివాడు.తల్లి సుమలత పదో తరగతి చదివి అంగన్ వాడీ టీచర్ గా పనిచేస్తుంది. దీప్తి తో పాటు డిగ్రీ చదువుతున్న మరో చెల్లెలు ఉంది. తండ్రి ఇస్సాక్ కు ఆరోగ్యం అంతంతమాత్రమే.ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ మందులతో కాలం గడుపుతున్నారు.బరువు పనులు చేయకూడదు. అందుకునే టైలర్ గా పనిచేసేవారు. ఆ వృత్తికి ఆదరణ లేకపోవడంతో ఓ ఫైనాన్స్ కంపెనీ వద్ద పనిచేస్తున్నారు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు.రెండు ఫోర్షన్ల చిన్న ఇంటిలో రాజు అతని తమ్ముడు కుటుంబాలు ఉంటున్నాయి.

### - ఆ రూ.500ల ప్రోత్సాహం ముందుకు తీసుకెళ్లింది

దీప్తి చదువు ఒకటి నుంచి పది వరకు దామిరెడ్డిపల్లి కి సమీపంలో ఉన్న వీరవరం ఎలిమెంటరీ, హైస్కూల్లో సాగింది. అయితే ఏడో తరగతిలో స్కూల్ ఫస్ట్ వచ్చిందని ఆ అమ్మాయికి ఓ దాత రూ.500 లు ప్రోత్సాహం ఇచ్చారు. అది ఆ కుటుంబానికి ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. చదువుకుంటే ఇలాంటి ప్రోత్సాహం ఉంటుందని తల్లిదండ్రులు చదివించడం కొనసాగించారు. హైస్కూల్లో పదవతరగతి మంచి మార్కులతో పాస్ అయ్యింది. దీంతో ఇంటర్మీడియట్ కడియం వాగ్దేవి అనే చిన్న జూనియర్ కాలేజీలో చదివింది.అంటే కడియం లో ప్రభుత్వ కళాశాల లేదు. ఇంటర్మీడియట్ లో కూడా మంచి మార్కులు సాధించడంతో డిగ్రీ చదవడానికి ముందుకు వచ్చింది. సరే ఏదొకటి అవుతుందని డిగ్రీ చదవడానికి తల్లిదండ్రులు ఒప్పుకున్నారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీలో బిఎస్సి కంప్యూటర్స్ చదివింది.2020 సంవత్సరంలో డిగ్రీ పూర్తయింది.పూర్తి అయ్యిందని చెప్పుకున్నంత సులభంగా మాత్రం కాదు.తన ఊరి నుంచి వీరవరం కిలోమీటర్ నడిచి వెళ్లాలి.అక్కడ నుంచి ఆటోలో కడియం చేరుకోవాలి.అక్కడ కనబడతాయి ఆర్టీసి బస్సులు.అంటే దీప్తి ఊరు నుండి సర్వీసు ఆటోలు కూడా నేరుగా ఉండవు.ఇంత కష్టపడి చదివిన తర్వాత ఏమి చెయ్యాలి.. అందరూ పెళ్ళి చేసేయమని ఒక్కటే వత్తిడి.అయితే ఆ అమ్మాయి మాత్రం ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తానని పట్టుదల.

### - రూ.4 వేలుకు స్కూల్ వాలంటీర్ గా చేరి

ప్రభుత్వం ఉద్యోగం సాధిస్తానని పట్టుదలతో ఉన్న దీప్తి కుటుంబం పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని సొంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్ట్ లో చేరింది. నెలకు రూ.4వేలు జీతం. ఆ జీతం డబ్బులతో పుస్తకాలు కొని చదవడం ప్రారంభించింది. అమ్మాయికి చదువుపై ఉన్న పట్టుదలను చూసిన తల్లిదండ్రులు ఇంట్లో ఏ పని చెప్పకుండా చదువుకోడానికే అవకాశం ఇచ్చేవారు. ఓ పక్కన పిల్లలకు పాఠాలు చెపుతూ మరో పక్కన చదవడంపై దృష్టి పెట్టింది. తన లక్ష్యం ఏకంగా సివిల్స్ వైపుకు వెళ్ళింది. అది కొట్టడం అంటే ఆసామాషి విషయం కాదని తనకు తెలియందేమి కాదు.2021,22 రెండు సంవత్సరాలు స్కూల్లో పనిచేస్తూనే చదువు సాగించింది. అయితే రోజురోజుకు చదువు తపన విపరీతంగా పెరిగిపోతుంది. కాని గైడ్ లైన్స్ ఇవ్వడానికి తన బంధుమిత్రులు ఎవరూ ప్రభుత్వ ఉద్యోగం సాధించిన దాఖలాలు లేవు. ఈ పరిస్థితుల్లో విశాఖపట్నం ఆర్ సి రెడ్డి ఐఏఎస్ కోచింగ్ సెంటర్లో చేరితే సాధిస్తావని కడియంకు చెందిన కంప్యూటర్ సెంటర్ యజమాని లావేటి రాధాకృష్ణ అతని సోదరులు ప్రోత్సహించారు. అందుకు తల్లిదండ్రులు అంగీకరించారు. కొంచెం కొంచెం కూడబెట్టుకుని సమకూర్చుకున్న బంగారు వస్తువులు తాకట్టు పెట్టి కోచింగ్ సెంటర్లో చేర్చారు. కోచింగ్ సెంటర్లో చేరినంత మాత్రాన ఉద్యోగాలు వచ్చేస్తాయని గ్యారెంటీ ఏమీ ఉండదు. అక్కడ కూడా కష్టపడే చదివితేనే సాధించగలుగుతారు. అయితే డబ్బు విలువ తెలిసిన దీప్తి ఆ కోచింగ్ సెంటర్ లో ఏ క్షణాన్ని వదిలిపెట్టలేదు. ఓ పక్క క్లాసులు కి వెళ్తూనే మరోపక్క రేయింబవళ్ళు చదువుతూనే ఉంది. చదవడం అంటే గదిలో మిగిలిన విద్యార్థులు ఉన్నప్పుడు రాత్రి అంతా లైట్ వేసుకుంటానంటే కుదరదు కదా. అయితే ఈ అమ్మాయి రాత్రి వేళ్లతో ఆరుబయట చలిలో దుప్పటి కప్పుకుని అలా చదివుతూనే ఉండేది.పండుగల సెలవులకు అందరూ ఇంటికి వెళ్లినా తను మాత్రం హాస్టల్లో ఉంటూ చదివేది. ఈ అమ్మాయి పట్టుదల చూసి అక్కడ వార్డెన్లు ఆశ్చర్యపోయేవారు.దగ్గరికి పిలిచి నువ్వు కచ్చితంగా సాధిస్తామని మనస్ఫూర్తిగా దీవెనలు ఇచ్చేవారు.

### - ఏడు సెకన్లల్లో చేజారిన ఎస్సై ఉద్యోగం

2023లో జరిగిన సబ్ ఇన్స్పెక్టర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. అయితే ఫిజికల్ పరీక్షలలో 1600 మీటర్ల రన్నింగ్ లో ఏడు సెకన్లు ఆలస్యంగా చేరుకోవడం వల్ల ఆ ఉద్యోగం చేజారింది. ఆ సమయంలో వర్షం రావడం ఆ వర్షంలో ఎప్పుడూ రన్నింగ్ ప్రాక్టీసు చేయకపోవడం వల్ల సాధించ లేకపోయింది. కాని మరింత పట్టుదల పెరిగింది.ఆ పట్టుదల గ్రూప్-2 సాధించడానికి దోహద పడింది.ఎక్సైజ్ ఎస్సై గా ఎంపికైన దీప్తి మంగళవారం కాకినాడలో రిపోర్ట్ చేస్తుంది. అనంతరం ట్రైనింగ్ కి వెళుతుంది. అయితే తన కుమార్తె ఈ ఉద్యోగం సాధించిందనే నిజం నుంచి తల్లిదండ్రులు బయటకు రాలేకపోతున్నారు.ఎందుకు చెప్పడం అంటే దీప్తి తండ్రి ఇస్సాక్ చాలా మాటలు పడ్డారు. ఆయన బందువులు,స్నేహితులు మీ అమ్మాయిని ఏదో చదివిస్తున్నావంట...అలాంటివి మన పేటలో వాళ్లకు రావు. డబ్బు, రాజకీయ పలుకుబడి ఉన్నవారికే వస్తాదని వాదిస్తుంటే ఎక్కడో భయం వెంటాడేది.ఇద్దరు అమ్మాయిలతో జీవితాన్ని ఎలా నెగ్గుకు రావాలనే బెంగ పట్టుకునేది.

### - గ్రూప్-2 సాధించినా ఎవరికి చెప్పుకోలేదు

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే జనవరిలో అందరితో పాటే దీప్తి గ్రూప్-2 కి ఎంపికైంది.కాని ఉద్యోగంలో చేరే వరకూ ఎవరికి చెప్పకూడదని నిర్ణయించుకున్నారు. అందుకునే ఈ విషయం ఇప్పటి వరకూ ఎవరికి తెలియదు.మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే రెండేళ్ళ క్రితం వరకూ ఈ అమ్మాయికి టచ్ ఫోన్ లేదు. అయితే యూట్యూబ్ ద్వారా కొంత సమాచారం తెలుసుకోవడానికి దోహద పడుతుందని కంప్యూటర్ సెంటర్ రాధాకృష్ణ ఓ ట్యాబ్ ను ఇచ్చారు.చివరిగా ఆశ్చర్యం కలిగించే పేదరికం విషయం తెలుసుకుందాం. గ్రూప్-2 పరీక్ష రాసిన తరువాత ఫలితాలు రావాల్సి ఉంది. గత సంవత్సరం ఇదే రోజుల్లో దీప్తి రోజుకు రూ.500 పనికి వెళ్లింది. ఆ పని ఏంటంటే ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్లు దిద్దుతారు కదా వారికి సహాయం చేయడానికి. అంటే పేపర్ల కట్టలు లోపల నుండి తేవడం, రుద్దిన పేపర్లు తిరిగి కట్టలు కట్టి లోపల పెట్టడం వంటివి నెల రోజులు పాటు రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కాలేజిలో పనిచేసింది. ఇప్పుడు ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగం సాధించింది. అంటే తను పేదరికాన్ని ఎలా జయించింది అని చెప్పడానికి ఇవి ఉదాహరణలు మాత్రమే.తన కృషి,పట్టుదల నేటి తరానికి ఎంతో ఆదర్శం. తల్లిదండ్రులు చెమట చుక్కలతో చదివితే ఫలితం ఇలా ఉంటాదని దీప్తి చాటి చెప్పింది.

### - గ్రూప్ -1 సాధించాలనే లక్ష్యం

అయితే తాను గ్రూప్-1 సాధించాలనే లక్ష్యంగా పెట్టుకున్నానని దీప్తి చెబుతుంది. ప్రస్తుతం ఆ అమ్మాయి విజయవాడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్లో చదువుకుంటుంది. కొద్ది నెలల క్రితం పరీక్షలు రాసి ఆ సీటు ఉచితంగా సాధించింది.ఓ పక్క ఉద్యోగం చేస్తూనే తన లక్ష్యం నెరవేర్చడానికి ప్రయత్నిస్తూ ఉంటానని ధీమా వ్యక్తం చేస్తుంది.తనను చదివించడానికి తల్లిదండ్రులు పడ్డ కష్టాలు జీవితాంతం మరువలేనని దీప్తి తెలిపింది.

## వికారాబాద్లో రంజాన్ తోఫాల పంపిణీ



నేటి శుభోదయ వికారాబాద్ 17 మార్చి :వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంజాన్ సందర్భంగా ముస్లింలకు తోఫాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం అనన్య మరియు వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని తోఫాలు అందజేశారు.ఈ సందర్భంగా గడ్డం అనన్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సమాజానికి ప్రాధాన్యం ఇస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ముస్లింలకు గిఫ్ట్లు అందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ పీలారం మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ వి. సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, వార్డు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు మరియు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల ఏఓను మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పదోన్నతి పొంది ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏ ఓ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సరిత ను టీఎన్జీవో నాయకులు మర్యాద పూర్వకంగా మంగళవారం కలవడం జరిగింది. కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి పొంది విధుల్లో జాయిన్ అయినా ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, అభినందనలు తెలపడం జరిగింది. ఈమె గతంలో ఇదే కళాశాలలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించారు. కాగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం శాఖపరమైన పదోన్నతులు కల్పించడంతో ఈమెకు ఇక్కడే ఏవో పోస్టింగ్ లభించింది. అనంతరం ఉద్యోగుల సమస్యలపట్ల సానుకూలంగా ఉండాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమం లో టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జయపాల్ , టీఎన్జీవో మెడికల్ ఫోరం జిల్లా అధ్యక్షులు సిహెచ్ సైదులు, సీనియర్ సహాయకులు వాణి, టిఎన్జీవో నేలకొండపల్లి యూనిట్ ఉపాధ్యక్షులు కందుల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.పి.వి.వ్యాక్సిన్, సర్వైకల్ క్యాన్సర్ నివారణకు నమ్మకమైన వ్యాక్సిన్

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని ఆరోగ్య మహిళా సెంటర్ వద్ద హెచ్.పి.వి. వ్యాక్సిన్ కార్యక్రమాన్ని 14-15 సంవత్సరాల బాలికల కోసం ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.రామారావు మంగళవారం పర్యవేక్షణ చేశారు .హెచ్.పి.వి. వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్, ఇతర సంబంధిత క్యాన్సర్లను నివారించడానికి అత్యంత ప్రభావవంతమైన టీకా. ఇది 14-15 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ కారక వైరస్ల నుండి రక్షణ కల్పిస్తుంది. సురక్షితమైనది.జిల్లాలోని 14-15 సంవత్సరాల వయసు గల బాలికలు అందరూ తమ తల్లి లేదా తండ్రి వెంట స్కూల్ ఐడెంటి కార్డ్ ( వయసు నిర్ధారణ కొరకు) తప్పక తీసుకుని వచ్చి వ్యాక్సిన్ వేయించుకోవాలి .చాలా విలువైన ఈ వ్యాక్సిన్ ను బాలికలలో సర్వైకల్ ( గర్భాశయ ) క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందస్తుగా నివారించడానికి ఈ వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టాం అని తెలిపారు. ఈరోజు వ్యాక్సిన్ తీసుకున్న బాలికలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ డి. రామారావు , ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, ఆర్.ఎం.ఓ. డాక్టర్ రాంబాబు ' హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేశారు . అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలంగాణా దయజ్ఞాస్టిక్ హబ్ ను సందర్శించి అక్కడి సేవలను పరిశీలించారు. పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన పేషంట్లతో మాట్లాడారు .



## ఆరెల్లి శ్రీకాంత్ కు రెండు లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు

**మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు**




మంథని, మార్చి -17, నేటిశుభోదయ : మంథని మండలంలోని కన్నాల గ్రామానికి చెందిన అరెల్లి శ్రీకాంతు అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు కు తెలుపగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేపించి తన వ్యక్తిగత సహాయకునితో హైదరాబాదు మంత్రి క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేపించి, ఆపదలో అండగా నిలుస్తూ, పేద ప్రజలకు భరోసా కల్పిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు శ్రీకాంత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్యాస్ సరఫరాలో పారదర్శకతకు ప్రాధాన్యం

**ప్రజలకు నిరంతర సేవలు అందించాలి**

**రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



మంథని / భూపాలపల్లి, మార్చి -17 , నేటిశుభోదయ : ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా పారదర్శకంగా, నిరంతరంగా కొనసాగాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం భూపాలపల్లిలోని హెచ్పీ గ్యాస్, సింగరేణి కాలరీస్కు చెందిన గ్యాస్ ఏజెన్సీలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వినియోగదారులకు అందిస్తున్న సేవలు, గ్యాస్ సరఫరా విధానం, నిల్వల పరిస్థితి, భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. గ్యాస్ సిలిండర్ల నిల్వ, పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణను పరిశీలించిన ఆయన వినియోగదారులకు సమయానికి గ్యాస్ సరఫరా అందించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.వినియోగదారుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడంతో పాటు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పాటించాలని సూచిస్తూ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ఎల్పీజీ డీలర్లు వినియోగదారుల బుకింగ్ సీక్వెన్స్ను తప్పనిసరిగా పాటిస్తూ గ్యాస్ రీఫిల్స్ను సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ క్రమాన్ని అతిక్రమించకూడదని ఆదేశించారు. జిల్లాలో గ్యాస్ కొరత ఎక్కడా లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను నమ్మి కొందరు వినియోగదారులు అవసరానికి మించి బుకింగ్స్ చేస్తున్నారని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా తనిఖీలో భాగంగా రోజువారీ బుకింగ్స్, డెలివరీస్, రీఫిల్ గ్యాస్ సరఫరా విధానాన్ని సమీక్షించారు. అదేవిధంగా జిల్లాలో గ్యాస్ నిల్వలు, బుకింగ్స్, ఆయిల్ కంపెనీల నుంచి రావాల్సిన సరఫరాపై పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ రోజువారీ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ సరఫరా వ్యవస్థను సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## - డిఎంహెచ్ఓ కార్యాలయ ఏవో ను మర్యాదపూర్వక కలిసిన టిఎన్జీవో నేతలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పదోన్నతి పొంది డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో విధుల్లో చేరిన కె మమత ని టీఎన్జీవో నేతలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపి, అభినందనలు తెలపారు. అనంతరం ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. వృత్తిలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్న దృశ్య వాటిని పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేయాల్సిందిగా వారు కోరారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తానని అన్నారు. ఈమె గతంలో ఇక్కడ సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించి సువరింటెండెంట్ పదోన్నతిపై మహబూబాద్ వైద్య కళాశాలకు వెళ్లారు. అనంతరం ఇటీవల శాఖ పరమైన పదోన్నతుల్లో ఖమ్మం డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో ఏ ఓ పోస్టింగ్ లభించింది. ఈ కార్యక్రమం లో టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జైపాల్, టీఎన్జీవో మెడికల్ ఫోరం జిల్లా అధ్యక్షులు సిహెచ్ సైదులు, సీనియర్ సహాయకులు రవికుమార్, కందుల విజయ్, శివ తదితరులు ఉన్నారు.

# ఇఫ్తార్ విందు ల్లో పాల్గొన్న టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**కొండాపూర్ మండలం మల్కా పూర్, సంగారెడ్డి మున్సిపాలిటీ పోతి రెడ్డిపల్లి 11,12 వార్డుల్లో జరిగిన ఇఫ్తార్ విందు లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి**



సంగారెడ్డి మార్చ్ 17 నేటి శుభోదయ ప్రతినిధి :నియోజకవర్గం లో జరిగిన పలు ఇఫ్తార్ విందుల్లో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. కొండాపూర్ మండలం మల్కా పూర్ లో జరిగిన ప్రభుత్వ ఇఫ్తార్ విందు లో నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మల్కా పూర్ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రవీణ్ లతో పాటు సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 11వ వార్డు మసీదు వద్ద మాజీ వార్డు కౌన్సిలర్ గడ్డం సరితతులసి రామ్ ఆధ్వర్యంలో దావత్ఇఇఫ్తార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ కార్యక్రమానికి స్థానిక ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉపవాస విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టి జి ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం సోదరభావం, సహనం, పరస్పర గౌరవం, సేవా భావాన్ని పెంపొందించే పవిత్ర కాలమని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సఖ్యతతో జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ ఇస్తుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ, జైపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నేదునూరి మాట పట్టుదల ఆత్మవిశ్వాసం ఆయుధమైతే అభివృద్ధి సాకారమౌతుంది



రాజేంద్రనగర్,మార్చి178నేటి శుభోదయ):మనిషి ఆలోచనల పుట్ట ఒక ఆలోచన తర్వాత మరో ఆలోచన జనిస్తుంది. ఆలోచనలు పరస్పరం పోటీ పడతాయి ఆలోచనలు ప్రత్యామ్నాయాలు. మనిషి ఇతరులతో పోల్చుకోవడం తన స్థాయికి మించి పోటీపడడం. కోరికల సాధనకుషార్ట్ కట్ పద్ధతులు పాటిస్తూ చిక్కులో చిక్కుకు పోవడం. అమలు కాని ఆలోచనలతో ఉక్కిరి బిక్కిరై మనసును ఆందోళనలోకి నెట్టి పనులను వాయిదావేస్తూ తన చేతగాని తనాన్ని. నిరంతర ఆలోచనలతో కప్పి పుచ్చుకొని కంగారు బాటలో తమ జీవితాన్ని సాగతీస్తున్నాడు. చెల్లని రూపాయికి గీత లెక్కువ చాతగాని వానికి మాటలెక్కువ. వంద ఆలోచనలతో ఉన్న వారి కంటె తనకు కలిగిన మామూలు ఆలోచన అమలులో చిత్తశుద్ధి ప్రదర్శిస్తే ఆవ్యక్తికే ఫలితం దక్కుతుంది. మామూలు ఆలోచనలతో కార్యాచరణ మొదలు పెట్టినవారే సమాజంలో ఎంతో కొంత మార్పు తీసుకొస్తారు వారినే సమాజం గుర్తిస్తుంది తన కొరకు కాకుండా పరుల హితమే పరమావధిగా జీవించే వారే విజయులుగా చరిత్రలో చిరస్మరణీయులుగా నిలిచిపోతారు. అతిగా ఆలోచిస్తూ చేతులుముడుచుకొని కూర్చోకుండా చిన్న పనైనా తక్షణమే మొదలు పెట్టండి. వేల మైళ్ల ప్రయాణం మొదటి అడుగుతోనే మొదలౌతుంది. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆశ పడకుండా.స్వయం సంకల్పశక్తితో అడుగు ముందుకేయాలి. అవరోధాలను అవకాశాలుగా మలుచుకొని మార్పుకు మనమే మార్గదర్శులం కావాలి. లక్ష్యసాధనలో పట్టుదలే పెట్టుబడిగా సహనమే మార్గంగా ప్రతిభ ఆత్మవిశ్వాసమే ఆయుధమైతే వృద్ధి అభివృద్ధి చేరువవుతుంది. నూతనఆవిష్కరణలతో జగతి గతిని మార్చిన జ్ఞాన కేంద్రంగా ఉత్పత్తి కేంద్రంగా. సంపద సృష్టిలో సమతను పాటిస్తూ పేదరికాన్ని నిరుద్యోగాన్ని పారదోలే వికసిత భారత్ ను నిర్మిద్దాం. గుణాత్మమార్పులతో ఉత్పత్తి ఉత్పాదకత ఉపాధి వికసించి ఆర్థికాభివృద్ధితో జీవన ప్రమాణాలు ఉద్దీపనమైఆర్థిక వెలుగుల ఆలంభణలతో శక్తి వంతమైన ఆర్థిక సౌధాన్ని నిర్మిద్దాం విశ్వ గురువుగా భారత్ ను నిలబెడుదాం అని నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం ఫ్రీలాన్స్ రచయిత కాలమిస్ట్ కరీంనగర్9440245771.

## బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా కొండకల నరేందర్ రెడ్డిని నియమించినందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు.

**నేటి వరకు మణికొండ స్థాయిలోనే ప్రజలకు సేవ చేశా రేపటినుండి జిల్లా స్థాయిలో నా సేవలందిస్తా కొండకల నరేందర్ రెడ్డి.**




రాజేంద్రనగర్,మార్చ17(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర,రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు నా సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం అర్శించేదగ్గ విషయమని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల్లా నరేందర్రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేటి వరకు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోనే ప్రజలకు ఉత్తమమైన సేవలందించడం జరిగిందన్నారు. రేపటినుండి జిల్లా స్థాయిలో ప్రజలకు సేవ చేస్తూ పార్టీ సంస్థ గతంగా అభివృద్ధి పరిచేందుకు నా శాయశక్తుల కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను అధిక మొత్తంలో గెలుపు కోసం ముందుండి గెలిపించుకోవడం జరుగుతుందన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అవలంబిస్తున్న వింత పోకడలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రచకాలను తిప్పుకొట్టేందుకు జిల్లా స్థాయిలో నా శాయశక్తిల పోరాటం చేసి ప్రజలకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు.

## సిరికొండలో సర్పంచ్ ఆధ్వర్యంలో తైబజార్ వేలం నిర్వహణ.

**సర్పంచ్ మల్లెల సాయిచరణ్.**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ) మార్చి17. :సిరికొండ మండలకేంద్రంలో మంగళవారం తైబజార్ వేలం సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ వేలంలో కర్క భూమయ్య మరియు బాలయ్య అనే గ్రామ వ్యక్తులు పాల్గొని కర్క భూమయ్య అనే వ్యక్తి ఆరు లక్షల మూడు వేల రెండు వందల (6,03,200/-) రూపాయలతో తైబజార్ వేలం పటలో స్థానం దక్కించుకున్నారుని తెలిపారు. ప్రజలు, వ్యాపారస్తులు, సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు శంకర్, నర్సయ్య, గ్రామ కార్యదర్శి వినిల్, కారబార్ ప్రవీణ్, విడిసి సభ్యులు, గ్రామస్తులు మమిండ్ల దిగంబర్, బాలయ్య, బాదల లింబాద్రి, తదితరులు పాల్గొన్నరు.

# పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్లకు చెందిన నిరుపేద మైనారిటీ విద్యార్థి ఉన్నత విద్యకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత గా నిలవడం అభినందనీయమని ఖజానా శాఖ ఉపసంచాలకులు వై. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఖజానా శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో షేక్ ఉస్మాన్ కు పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత గా అందించిన ఇరవై వేలరూపాయల చెక్కును అందజేసి అభినందించారు. కొణిజర్లకు చెందిన నిరుపేద మైనారిటీ వర్గానికి చెందిన షేక్ హసన్, అబ్బాస్బీ దంపతుల కుమారుడు ఉస్మాన్ మధ్యప్రదేశ్ లో ఫోరెన్సిక్ డిగ్రీ చదువుతుండగా, ఆర్థిక చేయూత కై పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు నేపద్యంలో ఆర్థిక చేయూత కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అంగీకరించి, ఆమేరకు మంగళవారం చేయూత గా చెక్కు అందజేసింది. ఖజానా శాఖ కార్యాలయంలో ఉప కోశాధికారులు బినాగేంద్రకుమారి, యం వేలాద్రి, బి శారద, వై మంజుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య, విశ్రాంత యంపిఓ డి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సోదరులు, సోదరీమణులకు హృదయపూర్వక ఆహ్వానం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు నర్మెట్టలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతు మహోత్సవం నిర్వహించబడుతున్నది. ప్రత్యేక ఆకర్షణగా వ్యవసాయ, ఉద్యానవన మరియు పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన ప్రత్యేక స్టాల్స్,బ్యాంకులు, ఎఫ్ పిఒ లు, స్టార్టప్‌లు మరియు ప్రైవేట్ కంపెనీల ప్రదర్శనలు మరియు అధికారులు, శాస్త్రవేత్తలతో రైతులకు ప్రత్యేక ముఖాముఖీ కార్యక్రమాలు. 22వ తేదీ సాయంత్రం 4.00 గం లకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు భరోసా నిధుల విడుదల చేయనున్నారు. కావున ఈ వేడుకలో ప్రజాప్రతినిధులు, ఆదర్శ రైతులు, మరియు రైతు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగాతుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, చేనేత అండ్ జౌళి,సహకార శాఖ మంత్రివర్యులు కోరారు.

## చారిత్రాత్మకైనా వేతన ఒప్పందం కోసం సిఐటియును గెలిపించండి

**ఉద్యోగ భద్రత కార్మిక సంక్షేమం కోసం సిఐటియు ను ఆదరించండి**

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు**

**బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో పరిశ్రమ ముందు గేట్ మీటింగ్..**



సదాశివపేట మార్చి 17 నేటి శుభోదయ ప్రతినిధి : కార్మిక హక్కుల కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో పరిశ్రమలో మరొక చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం కోసం కార్మికులకు మెరుగైన సౌకర్యాలు సాధన కోసం సిఐటియును గెలిపించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు కార్మికులకు పిలుపునిచ్చారు.రేపు నంది కంది గ్రామంలో ఉన్న బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో పరిశ్రమ పరిశ్రమలో యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికలు ఉన్నాయి ఈరోజు బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ గేట్ మీటింగ్కు బ్లూ క్లాత్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అధ్యక్షత నిర్వహించారు..ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు హాజరై మాట్లాడుతూ రేపు జరిగే బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమ ఎన్నికల్లో కార్మికుల సంక్షేమం కార్మిక హక్కులు వారి సౌకర్యాల కోసం సిఐటియు సంఘాన్ని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ పరిశ్రమలో గత 29 సంవత్సరాలు నుండి కార్మికులను కంటికి రెప్పలా కాపాడుతూ సిఐటియు సంఘం పని చేసింది అన్నారు. అనేక సౌకర్యాలను కార్మికులకు సాధించి పెట్టడంలో సిఐటియు కృషి చేసింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడుగా తెచ్చి



కార్మికులకు ఉన్న హక్కులను కాలరాసింది అన్నారు పరిశ్రమలో.300 లోపు ఉన్న కార్మికులను ప్రభుత్వంతో ఇలాంటి అనుమతి లేకుండా యాజమాన్యం ఇష్టానుసారంగా ఎప్పుడైనా మూసేసుకోవచ్చుననిబంధన ఈ లేబర్ కోర్టులో ఉంది. అన్నారు ఇది కార్మికులకు నష్టం చేసే పద్ధతి ఆయన విమర్శించారు. ఈ పరిశ్రమలో కార్మికులకు మరొకసారి చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం సాధిస్తామని అయినా అన్నారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ ఈ కంపెనీలో కార్మికులకు మెరుగైన సౌకర్యాలు సాధించడంలో సిఐటియు కృషి ఉందన్నారు మరొకసారి సిఐటి సంఘానికి అవకాశం ఇవ్వాలని కార్మికుల ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి శ్రీనివాస్ జనార్ధన్ సంజీవులు వీరేశం శ్రీనివాస్ వై రమేష్ నర్సింగరావు పద్మారావు దేవేందర్ శేఖర్ జోసఫ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కృషి చేయాలి !

**ఆరోగ్య బీమా పథకాలను విస్తరించాలి**

**వృత్తి భద్రతకు చర్యలు తీసుకోవాలి**

**టీయూడబ్ల్యూజే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**



సంగారెడ్డి మార్చ్ 17 నేటి శుభోదయ ప్రతినిధి :వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కృషి చేయాలని, దీనికి సంబంధించిన పథకాలను మరిన్ని అమలు చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టియు డబ్ల్యూజె-ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి కోరారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో మంగళవారం నాడు వార్త ల్యాప్ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాపులు జర్నలిస్టులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వృత్తికి సంబంధించిన అనేక విషయాలు నేర్చుకోవచ్చునని అన్నారు. మారుతున్న కాలానికి తగిన విధంగా సాంకేతిక నైపుణ్యాన్ని కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో జర్నలిజంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి తగిన విధంగా జర్నలిస్టులము కూడా మారుతున్నామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు వర్క్ షాపుల ద్వారా ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో వారి సంక్షేమం పట్ల కూడా ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఉద్యోగ భద్రత పై దృష్టి సారించాలని కోరారు. అంతేకాకుండా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భీమా విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వార్తలను కవర్ చేస్తున్న సందర్భంలో ప్రమాదాలను లెక్కచేయకుండా జర్నలిస్టులు పరుగెడుతున్నారని చెప్పారు. చివరకు తమ కుటుంబాన్ని, ఎంతో విలువైన జీవితాన్ని కూడా లెక్కచేయకుండా వృత్తినిబద్ధతకు కట్టుబడి ఉంటున్నారని అన్నారు. ఈ క్రమంలోనే అనేకమంది తీవ్ర గాయాల పాలవుతున్నారని, దుర్మరణం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా సందర్భాలలో జర్నలిస్టుల కుటుంబాలకు తీరని నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. అందువల్ల ప్రమాద బీమా ఉన్నట్లయితే ఆయా కుటుంబాలకు ఎంతో కొంత ఆసరా కలుగుతుందని చెప్పారు. ఈ విషయంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో



తగిన విధంగా స్పందించాలని కోరారు. జర్నలిస్టుల భద్రతకు సంబంధించిన చర్యలను తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కేంద్ర అధికారులకు రాష్ట్ర అధికారులు నివేదించాల్సిందిగా యాదగిరి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మరిన్ని వర్క్ షాప్ లను ఏర్పాటు చేసి వృత్తి నైపుణ్యాన్ని గ్రామీణ స్థాయి వరకు విస్తరించాల్సిందిగా కోరారు. దీనికి పి ఐ బి అదనపు డీజీ శృతి పాటిల్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి వెలిగించి వర్క్ షాపును ప్రారంభించారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు,గ్రామీణ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే నవసమాజ నిర్మాణం

**:జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు..**



సదాశివపేట మార్చ్ 17 నేటి శుభోదయ ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టి టి యు సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సదాశివపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల ఘనంగా మహిళా దినోత్సవం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్ల మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్రను కొనియాడుతూ నేటి సమాజానికి వెలుగు రేఖలు మహిళలు మాత్రమే అన్నారు.... ఒక తల్లిగా చెల్లిగా, ఆలీగా,వారు పోషించని పాత్ర ఎనలేనిది అన్నారు...టి జి ఓ జిల్లా అధ్యక్షులు వైద్యానాథ్ మాట్లాడుతూ, “మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, నేడు అంతరిక్షం నుంచి రక్షణ రంగం వరకు అన్నింటా తమ ముద్ర వేస్తున్నారని“కొనియాడారు.టి టి యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు.ఎం. మోహన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని కోరారు.టి టి యు జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్ మాట్లాడుతూ



స్త్రీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే దేశం పురోగమిస్తుందని వారు స్పష్టం చేశారు.అనంతరం సదాశివపేట్ మండల విద్యాధికారి ఎన్. శంకర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు ఎన్ని సమస్యలున్న విధులపట్ల నిబద్దతో పని చేస్తున్నారని కొనియాడారు.... ఈ కార్యక్రమం లో టి టి యు రాష్ట్ర కార్యదర్శి మొగులయ్య,టి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం. శంకర్, బట్టు నర్సింహా రాజు జిల్లా కార్యదర్శులు రాములు టి టి యు సదాశివపేట మండల అధ్యక్షులు జగన్మోహన్, ప్రధానకార్యదర్శి జగదీశ్వర్, మహిళా కార్యదర్శులు సౌజన్య, ప్రధానోపాధ్యాయులు జయసుధ, ఝాన్సీ, ఉపాధ్యాయులు జయశ్రీ, వినోద, లలితంబికా, ఇందిరా దేవి, లత, రజిని,సభ్యులకు బహుమతులు అందజేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలి

**కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్.**



సదాశివపేట మార్చి 17 నేటి శుభోదయ ప్రతినిధి శ:స్వాతంత్ర సమరయోధులు మునిపల్లి రామచంద్రయ్య లాంటి పోరాట యోధులు పుట్టుక రావాలి, స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చాలి- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ సదాశివపేట పట్టణంలో స్వాతంత్ర సమరయోధుడు మునపల్లి రామచంద్రయ్య తేది:16-03-2026 రోజున స్వర్గీకృతులైనారు, ఈరోజు స్వతంత్రసమరయోధుడుమునిపల్లి రామచంద్రయ్య స్వగృహం వద్ద వారి యొక్క మృతదేహాన్నికి జాతీయ జెండాతో,పూలమాలలతో నివాళు లు అర్పించిన సదాశివపేట పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం దేశ స్వాతంత్ర కోసం అహర్నిశలు పోరాడినటువంటి స్వతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య లాంటి యోధులు పడ

## ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు సమర్ధవంతంగా అందించాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



సంగారెడ్డి, మార్చి 17 నేటి శుభోదయ ప్రతినిధి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, శెట్కార్ గ్రౌండ్స్ మరియు ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్ నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులు మరియు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఓపీకి వచ్చే రోగుల వివరాలపై ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారా అన్న విషయాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు.ఫార్మసీ గదిలో మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి అవసరమైన అన్ని ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆసుపత్రినీ , పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు.అనంతరం నారాయణఖేడ్‌లోని శెట్కార్ గ్రౌండ్స్‌ను సందర్శించి పరిశీలించారు. ఇండోర్ స్టేడియం నిర్మాణనికి మరియు అవసరమైన మరమ్మత్తులకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. స్టేడియం వినియోగానికి డైలీ రెంట్‌ను నిర్ణయించాలని, స్టేడియం పరిధిలో ఉన్న షాపుల రెంట్ బకాయిలను వసూలు చేయాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డికి ఆదేశించారు.తదనంతరం ప్రభుత్వ ఎస్సీ



బాలికల కళాశాల వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. హాస్టల్‌లో ఉన్న రూఫ్ లీకేజీ, డ్రైనేజీ తదితర మరమ్మత్తులకు అవసరమైన అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఈడబ్ల్యూఐడీసీ ఏఈకి ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ ఉమా హారతి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

**మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి**



మంథని, మార్చి -17 నేటి శుభోదయ:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో ఈ రోజు మంథని మున్సిపల్ పరిధిలోని బోయిని పేట, దుబ్బగూడెం, గొల్ల గూడెం లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమములో ముండ్ల పొదలు తొలగించి మురికి కాలువలు, రోడ్లను శుభ్రం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ల ఆశీస్సులతో , సహకారం మున్సిపల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథం లో ముందుకు తీసుకుపోతామని తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర, కాంగ్రెస్ నాయకులు జంబోజు సమ్మయ్య, పోలు శివ, గుండా రాజు , అట్టెం రాజు , నడిపి రాజు తదితరులు పాల్గొన్నారు.



## రాంబాగ్ రామాలయ భూముల రక్షణకు ఎమ్మెల్యే సహకారం ఎంతో ముఖ్యం



రాజేంద్రనగర్,17మార్చి(నేటి శుభోదయ):రాంబాగ్ రామాలయం,శివాలయం,కాలా హనుమాన్ దేవాలయ పరిసర ప్రభుత్వ భూమి పరిరక్షణలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్యపాత్ర పోషించడం ఎంతో గర్వించేదగ్గ విషయం అన్నారు.రాంబాగ్,పాండురంగ నగర్,హుడా కాలనీ,అత్తాపూర్,నంది ముసలైగూడ,హైదర్‌గూడ,ఉప్పర్‌పల్లి,శాంతి నగర్ ప్రాంతాల ప్రజలు,భక్తులు కలిసి రాంబాగ్ రామాలయం,శివాలయం,కాలా హనుమాన్ దేవాలయం పరిసర ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిపై జరిగిన అక్రమ ఆక్రమణలను తొలగించడంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఇప్పటికి రుణపడి ఉంటారన్నారు.ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ చొరవ,నాయకత్వం పట్టుదలతో సంబంధిత అధికారుల ద్వారా అక్రమ ఆక్రమణలను తొలగించే చర్యలు తీసుకోబడినట్లు ప్రజలు తెలిపారు.ఈ చర్యలు దేవాలయాల పరిసర ప్రాంతాన్ని,ప్రభుత్వ భూమిని రక్షించడంలో ఎంతో కీలకంగా నిలిచాయి.ప్రజల అభ్యర్థనలను గౌరవించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు,సామాజిక సంస్థలు,స్థానిక ప్రజలకు కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.అందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ మంచి ఫలితం సాధ్యమైందని వారు పేర్కొన్నారు.రాంబాగ్,పరిసర కాలనీల ప్రజలు కలిసి దేవాలయాల పరిసర ప్రాంతాన్ని,ప్రభుత్వ భూమిని పరిరక్షించడంలో సహకరించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కు మరొక్కసారి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మ్యాడమ్ రామేశ్వర్ రావు, మ్యాడం మదుసుదన్ రావు,వివిధ రాజకీయ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి, అమరేందర్,భాస్కర్ గౌడ్,మిద్దెల సురేందర్ రెడ్డి,సురేష్ రెడ్డి,మల్లారెడ్డి, కొమరయ్య,విజయ్, కోలన్ సుభాష్ రెడ్డి,వనం శ్రీరామ్ రెడ్డి,రాజు, లకన్, రాంబాగ్ పరిసర కాలనీల ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీల అమలుపై

### చిన్నంబావి తాహశీల్దార్ వినతి పత్రం అందజేత

### జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి

### మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య



చిన్నంబావి మండలం నేటి శుభోదయ :వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశానుసారం చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, పిలుపు మేరకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీల అమలుపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ఆర్ ఐ రాములు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మాట్లాడుతూ మొదటగా రైతు భరోసా నిధులను రైతు ఖాతాలో జమ చేయాలని, కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని, వృద్ధులకు వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, మహిళలకు 2,500 పెన్షన్ ఇవ్వాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు కార్మికులకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వలని, అదేవిధంగా ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి కూడా పూర్తి కానందున ఇట్టి హామీలను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ చిన్నంబావి మండల శాఖ ఆధ్వర్యంలో చిన్నంబావి మండల తహసిల్దార్ కు వినత పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, అనుకలి సంపత్ కుమార్, దాసరి నారాయణ, డిఎన్ రాజు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల కొప్పునూరు లో

## స్వయం పరిపాలన దినోత్సవం

### ముఖ్య అతిథిగా ఎంఈఓ పిఆర్ రజేందర్ రావు



వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ :కొప్పునూరు యందు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి ఎంతో చక్కగా బోధించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను సమర్థంగా నిర్వర్తించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కలెక్టర్, డిఈఓ, ఏంఈఓ, ఎచ్ఏం, వంటి బాధ్యతలను స్వీకరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. కలెక్టర్‌గా నితిన్ కుమార్, డిఈఓ గా హర్షవర్ధన్, ఏంఈఓ గా రంజిత్ కుమార్, ఎచ్ఏం గా సలోమి బాధ్యతలు నిర్వర్తించారు. ఉపాధ్యాయులు గా వ్యవహరించిన సౌమిత్, కార్తీక్, నిషాంత్, రంషీన్, హేమ, విక్రమ్, రిషితేజ, వైష్ణవి, ఫెరోజ్, సమంత, ప్రవీణ్ కుమార్, హేమంత్, అభిరామ్, వర్షిత, రాకేష్, అభినేత్రి తదితరులు ఎంతో చక్కగా బోధించి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమానికి జడ్జిగా శివ శంకర్ వ్యవహరించారు. పోటీలలో విజేతలు మొదటి బహుమతి సలోమి, లిఖిత, ద్వితీయ బహుమతి సమంత, తృతీయ బహుమతి హేమ, రంషీన్ ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి పిఆర్ రాజేందర్ రావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు, అనూష, ఉపాధ్యాయులు మధు, ఏపిపిసి చైర్మన్ రామకృష్ణమ్మ , శ్రీ విద్య, స్వీపర్ షహజాది, రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు ఖాజాభాను లక్ష్మి, మరియు మండలం లోని టీచర్స్ పాల్గొన్నారు.

## విష రసాయనాలతో కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రంపై పోలీసుల మెరుపు దాడి

### విక్రయానికి సిద్ధంగా ఉన్న కల్తీ ఆహార పదార్థాలు.

### కిరణా షాపుల్లో దొరికే చౌకబారు తినుబండాలకు మీ చిన్నారులను దూరంగా ఉంచండి:ఇన్స్పెక్టర్ సత్యనారాయణ.



రాజేంద్రనగర్,మార్చి17(నేటి శుభోదయ):అక్రమ సంపాదన కోసం చిన్నపిల్లల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విష రసాయనాలతో తయారు చేస్తున్న కల్తీ ఆహార పదార్థాలతో తల్లిదండ్రులు కిరణా షాపుల్లో దొరికే చౌకబారు తినుబండాలకు దూరం ఉంచాలని ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సూచించారు.ఇదే క్రమంలో మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ ఆహార పదార్థాల తయారీ,విక్రయాలలో ప్రమేయం ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం సుభాన్ కాలనీ,లక్ష్మీగూడ ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా,కల్తీ,హానికరమైన పదార్థాలను ఉపయోగించి కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందిందన్నారు.వెంటనే ఆ ప్రదేశాలకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు.ఈ తనిఖీల్లో సుభాన్ కాలనీకి చెందిన అబ్దుల్ హక్ (54) లక్ష్మీఫుడ్స్ కంపెనీ పేరుతోనూ,లక్ష్మీగూడలో మహ్మద్ ఖమరుద్దీన్(70) ఎంఎస్ జీ ఫుడ్స్ పేరుతోనూ ఎటువటి నిబంధనలను,పరిశుభ్రత ప్రమాణాలను పాటించకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో పాడైపోయిన ఆహార పదార్థాలను సేకరించి వాటిని ఇతరులకు విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు.రసాయనాలను కలిపి కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారని వాటిని హైదరాబాద్లోని స్థానిక దుకాణాలకు విక్రయిస్తున్నారన్నారు.వారి వద్ద నుంచి



వెనిలా పౌడర్ ఫ్లేవర్(ఎక్స్పైరీ అయిన),సోడియం బెంజోయేట్ 10 కేజీలు,రాస్ బెర్రీ ఎరువు రంగు ఒక చిన్న బాక్స్, నిమ్మ పసుపు రంగు ఒక చిన్న బాక్స్,మోతీచూర్ లడ్డూలు 98 బాక్సులు,మోతీచూర్ లడ్డూ (విడిగా ఉన్న పదార్థాం) 35 కేజీలు మొత్తం ఆస్తి విలువ రూ.1.10 లక్షలు ఉంటుందని తెలిపారు.వీటిని సీజ్ చేయడంతో పాటు ఇద్దరిని అరెస్టు చేశామన్నారు.

# పీఎంఎఫ్‌బీవైతో రైతులకు భారీ భరోసా

### నాలుగేళ్లలో రూ.75,450 కోట్ల క్లెయిమ్‌లు

### లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నకు కేంద్రం సమాధానం



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశవ్యాప్తంగా రైతులకు పంట నష్టాల సమయంలో ఆర్థిక భరోసా కల్పించే ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా గత నాలుగేళ్లలో భారీ స్థాయిలో క్లెయిమ్‌లు చెల్లించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల సహాయ మంత్రి భగీరథ్ చౌదరి లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, 2021-22 నుంచి 2024-25 (డిసెంబర్ 31, 2025 వరకు) కాలంలో రైతులకు బీమా కంపెనీలు కలిపి రూ.75,450.58 కోట్ల క్లెయిమ్‌లు చెల్లించాయి. ఇందులో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అత్యధికంగా రూ.32,380 కోట్లకు పైగా చెల్లింపులు చేసి అగ్రస్థానంలో నిలిచింది. అదేవిధంగా హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్, ఇండస్లాండ్ జనరల్ ఇన్సూరెన్స్, యూనివర్సల్ సోంపో వంటి సంస్థలు కూడా వేల కోట్ల రూపాయల క్లెయిమ్‌లను చెల్లించాయి.

**- బీమా సంస్థల భాగస్వామ్యం**

పీఎంఎఫ్‌బీవై అమలులో ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేట్ రంగ బీమా సంస్థలు కూడా భాగస్వామ్యంగా పనిచేస్తున్నాయని కేంద్రం తెలిపింది. ప్రభుత్వ రంగంలో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ, నేషనల్ ఇన్సూరెన్స్, న్యూ ఇండియా అష్యూరెన్స్, ఓరియంటల్ ఇన్సూరెన్స్, యునైటెడ్ ఇండియా వంటి సంస్థలు ఉన్నాయి. ప్రైవేట్ రంగంలో బజాజ్ అలియాంజ్, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో, ఐసీఐసీఐ లాంబార్డ్, ఐఎఫ్‌ఎఫ్‌సీవో టోకియో, ఎస్బీఐ జనరల్, టాటా-ఏఐజీ తదితర సంస్థలు పథకం అమలులో భాగమయ్యాయి.

**- ప్రైవేట్ కంపెనీల వెనుకంజ**

అయితే గత నాలుగేళ్లలో కొన్ని ప్రైవేట్ బీమా కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన టెండర్లలో పాల్గొనలేదని కేంద్రం వెల్లడించింది. రహేజా క్యుబీఈ, గో-డిజిట్, రాయల్ సుందరం, శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలు ఈ ప్రక్రియలో భాగం కాలేదని స్పష్టం చేసింది. ఇక క్లెయిమ్‌ల చెల్లింపుల పెరుగుదల లేదా తగ్గుదల ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలపై ఆధారపడి ఉంటుందని కేంద్రం పేర్కొంది. వర్షాభావం, వరదలు, తుఫాన్లు వంటి పరిస్థితులు ఎక్కువగా ఉన్న సంవత్సరాల్లో క్లెయిమ్‌లు పెరుగుతాయని, పరిస్థితులు అనుకూలంగా ఉంటే తగ్గుతాయని తెలిపింది. అంతేకాకుండా, రైతుల నమోదు, బీమా కింద ఉన్న భూభాగం, రైతులు చెల్లించిన ప్రీమియం, కంపెనీలు చెల్లించిన క్లెయిమ్‌లకు వివరాలు తెలిపింది. మొత్తంగా పీఎంఎఫ్‌బీవై పథకం రైతులకు పంట నష్టాల సమయంలో కీలక భద్రతగా నిలుస్తూ, పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందిస్తున్నదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఉపాధి హామీ పథకంలో ఐరిష్ ఫోటో యాప్ ను రద్దు చేయాలి

### వ్యకాస జిల్లా కార్యదర్శి గణేష్



మంథని , మార్చి -17 నేటి శుభోదయ: మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం సందర్శించి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జిరాంజి పథకాన్ని ముందుకు తీసుకు వచ్చిందని అన్నారు ఐరిష్ ఫోటో యాప్ విధానాన్ని అమలు చేయడం ఈ పథకం అమలులో ఒక భాగం అని అన్నారు. ఈ విధానం వలన కూలీలు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. సర్వర్ డౌన్ నెట్ పనిచేయకపోవడం సిగ్నల్స్ అందకపోవడం తదితర సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల ఫోటోలు యాప్ లో అప్లోడ్ కావడంలేదని అన్నారు. రెండుసార్లు ఫోటోలు తీయడం ఫోటోకి ఫోటోకి మధ్యలో నాలుగు గంటల సమయం పెట్టడం వల్ల కూలీలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు కొలతలు ఎక్కువగా పెట్టడం వల్ల కూలీలు పనిచేయని పరిస్థితి ఉందని అన్నారు ఉపాధి హామీ పనులు ప్రారంభం అయినప్పటి నుండి ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని అన్నారు సీనియర్ మెట్లుగా పనిచేస్తున్న వారికి గత సంవత్సరం కాలంగా బిల్లులు అందటం లేదని విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర బిజెపి ప్రభుత్వం స్పందించి ఐరిస్ ఫోటో యాప్ విధానాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకాలలో అమలవుతున్న విషమ షరతులను తొలగించి బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## శివపురి కాలనీలో మీ సమస్యమా బాధ్యత:బీఆర్ఎస్ పార్టీ పర్యటన



రాజేంద్రనగర్,మార్చి17(నేటి శుభోదయ):మణికొండ పరిధిలోని శివపురి కాలనీలో మీ సమస్యమా బాధ్యత కార్యక్రమంలో భాగంగా బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలు వెల్లడించిన ప్రధాన సమస్యలు..సీసీ రోడ్లు,డ్రైనేజీ సమస్యలు..సీసీ రోడ్ల నిర్మాణ సమయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సరైన రక్షణ కల్పించకపోవడంతో ఎలుకలు పక్కలలో తవ్వి మాన్హోల్స్‌లో మట్టి చేరి తరచూ డ్రైనేజీ మురుగు బయటకు పొర్లిపోతుంది.ఓపెన్ స్పేస్,కమ్యూనిటీ హాల్ సమస్య..లే అవుట్‌లో స్పష్టంగా గుర్తించిన ఓపెన్ స్పేస్ ఉన్నప్పటికీ,గత మున్సిపాలిటీ గానీ ప్రస్తుత సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గానీ అట్టి స్థలాన్ని స్వాధీనం చేసుకోలేదు.స్థానిక ప్రజలు చాలా కాలంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం డిమాండ్ చేస్తున్నారు.కావున వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని కాంపౌండ్ వాల్ నిర్మించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.విద్యుత్ సమస్యలు..రోడ్ నం.2 జె వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను అప్‌గ్రేడ్ చేయాలి.గణేష్ మండపం వద్ద రెండు రోడ్ల మధ్య ఓవర్‌హెడ్ కేబుల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నది.అట్లాగే ముల మలుపులో ఉన్న ట్రాన్స్ఫురాముల వలన ప్రమాద ఘంటికలు మ్రోగుతున్నవని,వెంటనే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరడమైనది.పరిశుభ్రత లోపం,నాళా



సమస్య..క్రిస్టియన్ సమాధి స్థలంలో పూర్తిగా పరిశుభ్రత లేకపోవడం గమనించ బడింది. అలాగే శివపురి కాలనీ లోని బుల్కాపూర్ నాళా చెత్తతో నిండిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.ఆర్టీఏ కార్యాలయం వల్ల ట్రాఫిక్ సమస్య..శివపురి కాలనీ సమీపంలో ఉన్న ఆర్టీఏ కార్యాలయం వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడు తున్నాయి.ముఖ్యంగా మహిళలు,పిల్లలు రహదారిపై ప్రయాణించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అందువల్ల ఆర్టీఏ కార్యాలయాన్ని నివాస ప్రాంతం నుంచి ఇతర అనుకూల ప్రదేశానికి తరలించాలని బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.పై అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ్ రావు,ఏర్పుల శ్రీకాంత్,సంగం శ్రీకాంత్,యాలాల కిరణ్,జై రామ్,భాను చందర్,లసుమనళిని,రాజేంద్ర ప్రసాద్,బొడ్డు శ్రీధర్,తిరుపతి,మంజు,దేవి ప్రియలు కోరారు.

## పులిగుండాల ప్రాజెక్టు నీటి విడుదలకు మంత్రి తుమ్మల ఆదేశం

- పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన
- తక్షణ స్పందనతో రంగంలోకి దిగిన మంత్రి
- రెవెన్యూ,ఫారెస్ట్ మరియు ఇరిగేషన్ శాఖల సమన్వయంతో అడ్డంకుల నివారణకు ఆదేశాలు
- యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసిన మంత్రి



ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలంలోని పులిగుండాల ప్రాజెక్టు పరిధిలోని బ్రహ్మలకుంట గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయన్న రైతుల ఆవేదనపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన మంత్రి, ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి సుమారు 1000 ఎకరాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు మంత్రి తుమ్మల ప్రాజెక్టు పరిస్థితులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నీటి విడుదలలో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను గుర్తించి, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల సమన్వయంతో వాటిని అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీ.ఎఫ్.ఓ సిద్దార్థతో మంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సాగునీటి విడుదలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని, రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే నీటిపారుదల శాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తూ, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి నీటి విడుదలను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పరిస్థితి అత్యవసరంగా ఉన్నందున ఫీల్డ్ స్థాయిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల పంటలను ఎండిపోకుండా కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రతి రైతుకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పులిగుండాల ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని వేలాది ఎకరాలకు ప్రాణాధారం లభించనుందని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో అధికారులు వేగంగా స్పందించి నీటి విడుదల ప్రక్రియను ప్రారంభిస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులు రైతు భరోసా కు నమోదు చేసుకోగలరు

### మండల వ్యవసాయ అధికారి అనూష



ముత్తారం:నేటి శుభోదయ-17:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకం 2025-26 సంవత్సరం కు గాను 28 ఫిబ్రవరి 2026 వరకు నూతన పట్టా పాస్ బుక్ పొందిన రైతులు,బ్యాంకు ఖాతా అప్డేట్ ల కొరకు వేచి ఉన్న రైతులు ఇప్పటివరకు రైతు భరోసా పొందని అర్హులైన రైతులు 25 మార్చ్ 2026 తేదీలోగా వారి దగ్గర్లోని రైతు వేదికల వద్ద నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనూష ఒక ప్రకటనలో తెలిపారు.రైతు భరోసా నమోదుకు రైతు భరోసా అప్లికేషన్ ఫారం,పట్టాదారు పాస్ బుక్,ఆధార్ కార్డు,బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ లింక్ మొబైల్ నెంబర్ రైతులు తమ వెంట తీసుకొని రావాలని అనుషా తెలిపారు.

## పన్నూర్ లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

### సర్పంచ్ చిందం మహేష్



మంథని/పెద్దపల్లి, మార్చి -17 నేటి శుభోదయ:మంథని డివిజన్ రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామంలో మంగళవారం పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ప్రారంభించారు. పశు సంవర్ధక శాఖ మండల అధికారి డాక్టర్ . కళ్యాణి సూచన మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశువులకు టీకాలు వేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పశు వైద్యశాల సిబ్బంది మాట్లాడుతూ.... గ్రామంలో మొత్తం ఆవులకు, గేదెలకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ పశువులను వ్యాధుల నుండి రక్షించేందుకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీ ఓ నారాయణ ,గోపాలమిత్రలు కే. కుమార్,ఎం శ్రీనివాస్ , అసిస్టెంట్ మల్లికార్జున్,స్థానిక రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## న్యూ విద్యా నగర్‌లో సీసీ రోడ్ పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ ఎన్. జగదీష్



నేరెడ్ మెట్, మార్చి 17: సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ కాంటాక్టుకు అధికారులకు సూచించారు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు న్యూ విద్యా నగర్ కాలనీలో కొనసాగుతున్న సీసీ రోడ్ పనులను స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు తుపాకుల జనార్దన్ తో కలసి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ సమీక్షించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు చెప్పడతనని తెలిపారు.ఈ సందర్భంగా స్థానికులు పనుల నాణ్యత, నీటి నిల్వలు, రోడ్డు ఎత్తు వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించగా, వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, కాలనీవాసులు నందిని, సుబ్బారావు, రజని, కృష్ణ కుమారి, అశోక్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంజన సస్పెన్షన్



హైదరాబాద్, నేటి శుభోదయ ::: కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని దుండిగల్ సర్కిల్‌లో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంజనపై అవినీతి ఆరోపణలు వెలుగులోకి రావడంతో ఆమెను సస్పెండ్ చేశారు. జోనల్ కమిషనర్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఫిబ్రవరి 19న అవినీతి నిరోధక శాఖ అధికారులు దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనధికారిక నగదు లావాదేవీలు జరిగినట్టు ప్రాథమికంగా గుర్తించారు. ముఖ్యంగా అక్రమంగా వసూలు చేసిన నగదును ఆమె భర్తకు చెందిన సంస్థకు మళ్లించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఏసిబి అధికారులు సేకరించిన సమాచారం ఆధారంగా నివేదికను ఉన్నతాధికారులకు అందజేయగా, అనంతరం చర్యల భాగంగా టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంజనను తక్షణమే సస్పెండ్ చేస్తూ జోనల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనతో దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో కలకలం రేగింది. ఈ వ్యవహారంపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

## సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం




ముత్తారం:నేటి శుభోదయ-17:ముత్తారం మండల కేంద్రంలోని మైదం బండ రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ వారి ఆధ్వర్యంలో రైతులకు సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు రైతులకు సహజ వ్యవసాయ విధానాల వైపు మరలి,వ్యవసాయ ఖర్చులను తగ్గించుకొని,భూమి సారాన్ని పెంచుకునేలా అవగాహన కల్పించారు.రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు ఎన్ ఎం ఎన్ ఎఫ్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనూష,మైదం బండ గ్రామ సర్పంచ్ బియ్యని శివకుమార్,ఏ ఎల్ వోలు హారిక,సౌమ్య అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న టీజీఎండిసి కార్పొరేషన్ చైర్మన్

ఈరవత్రి అనిల్.నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం



(నేటిశుబోదయ)మార్చి 17.:భీంగల్ పట్టణంలో ఒకటో వార్డులో టీజీఎండిసి కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్ మానవత్వం చాటుకున్నారు. తల్లిని కోల్పోయి అనాథలైన సుర భాగ్యలక్ష్మి పిల్లల దీనస్థితిని చూసి వారికి 25000 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని భరోసానిస్తూ ఆయన చేసిన సహాయానికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు అరెస్ట్

మంథని ఎస్ ఐ రమేష్



మంథని, మార్చి -17, నేటిశుభోదయ : మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని గాడుదలగండి ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన తనిఖీలలో గంజాయి అక్రమ రవాణా కేసు వెలుగులోకి వచ్చింది. మంథని సబ్ ఇన్‌స్పెక్టర్ డి . రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుళ్లు శివకుమార్, ఆదేశ్ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు, వారి వద్ద నుండి సుమారు 120 గ్రాముల గంజాయి, 2 మోటార్ సైకిళ్లు, 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వ్యక్తుల వివరాలు ఇలా ఉన్నాయి చందు సంతోష్ గ్రామం గోపాలపూర్, కోల శ్రావణ్ చింతకాని కాటారం మండలం, అల్లెం అరుణ్ చింతకాని కాటారం మండలం. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తూ, నిందితులపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని మంథని ఎస్ ఐ రమేష్ ఒక ప్రకటన లో తెలిపారు.

## దొంగను అరెస్ట్ చేసి రిమాండు కు తరలింపు

మంథని ఎస్ ఐ రమేష్




మంథని , మార్చి -17, నేటిశుభోదయ : మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంట్లో దొంగతనం చేసిన వ్యక్తి ని అరెస్ట్ చేసి నిందితుడి వద్ద నుండి సుమారు 9.30 గ్రాముల వెండి స్వాధీనం చేసుకున్నారు. ఆ వ్యక్తి వివరాలు ఇలా ఉన్నాయి తిరునాహరి రాజు తండ్రి సుధాకర్ గ్రామం మంథని ఇతనిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఒక ప్రకటన లో మంథని సబ్ ఇన్‌స్పెక్టర్ డి. రమేష్ తెలిపారు.పోలీస్ కానిస్టేబుళ్లు అనిల్, శివ కుమార్, నితిన్, రామకృష్ణ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో వికారాబాద్‌లో ఇఫ్తార్ విందు



నేటి శుభోదయ వికారాబాద్ 17 మార్చి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున వికారాబాద్ పట్టణంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వికారాబాద్ పట్టణంలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, మునిసిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజలతో కలిసి వారు ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ పరస్పర సౌభ్రాతృత్వానికి, సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండాలని, శాంతి-సౌభ్రాతృత్వాలతో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగి, ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు నిర్వహించడం ద్వారా సామాజిక ఐక్యతకు మంచి సందేశం వెళ్లిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## కస్తూరిబా బాలికల పాఠశాలలు అస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం



(నేటిశుభోదయ) మార్చి17 .:భీంగల్ పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కస్తూరి బాలికల పాఠశాలలో కమిషనర్ గోపు గంగాధర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని స్టోర్ రూమ్ ని మరియు కిచెన్ రూమ్ ని కమిషనర్ పరిశీలించారు. పరిశుభ్రంగా ఉంచుకోవలని సూచించారు. మరియు బాత్రూంలను పరిశీలించి బాత్రూంలో టైల్స్ వెయ్యాలని సంబంధిత అధికారులను మరియు కాంట్రాక్టర్ ఆదేశించారు. మరియు ప్రహరీ గోడ కూలడంతో అక్కడ వెంటనే నూతన గోడను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నరు. పదోవ తరగతి విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి బాలికల పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ సంతోష్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు ఎంపీ పై భయంకర కుట్ర

- బ్లడ్ శాంపిల్ తీసుకోకుండానే, బ్లడ్ టెస్టు రిపోర్టా
- రిమాండ్ రిపోర్టులో ప్రస్తావన లేని బ్లడ్ రిపోర్ట్ అంశం
- ఎస్పీ ప్రకటన వెనుక ఉన్న కుట్ర ఉద్దేశం ఏంటి
-ముందుగా కొకైన్ తీసుకున్నారంటూ ప్రచారం, చివరికి కొకైన్ తీసుకోలేదని తేల్చేసిన రిమాండ్ రిపోర్టు
- ప్రముఖ ల్యాబుల్లో సొంతంగా బ్లడ్ టెస్టు చేయించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- రిపోర్టుల్లో నెగెటివ్ గా తేలటంతో సంచలనం

హైదరాబాద్, నేటి శుభోదయ ::: హైదరాబాద్ మెయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్ కేసులో సంచలన వాస్తవాలు బయటికి వచ్చాయి. విశ్వసనీయ సమాచారం మేరకు, ఒక సాధారణ డిన్నర్ పార్టీ అని వెళ్ళిన ఏలూరు ఎంపీ తెలియకుండానే డ్రగ్ కేసులో ఇరుక్కుపోయారు. దీని వెనుక తీవ్రమైన కుట్ర కోణం ఉందని తెలుస్తోంది.కనీసం సిగరెట్, ఆల్కహాల్ కూడా తాగే అలవాటు కూడా లేని పుట్టా మహేష్ కుమార్ పై డ్రగ్స్ ఆరోపణలు రావడంతో అయన సన్నిహితులు, పార్టీ నేతలు విస్తుపోయారు. విశ్వసనీయ వర్గాల నుండి అందిన సమాచారం ప్రకారం... ఒక వివాహ కార్యక్రమానికి వెళ్లాల్సి ఉన్న ఎంపీ మార్గమధ్యంలో ఫార్మ్ హౌస్ లో ఉన్న ఒక స్నేహితుడిని కలిసేందుకు ఆగారు. ఎంపీ ఫామ్ హౌస్ కి వెళ్ళిన కొద్దిసేపటికి ఈగల్ టీమ్ పోలీసులు వచ్చి డ్రగ్స్ చెకింగ్ చేయాలని చెప్పి అక్కడ ఉన్న 11 మంది వద్ద పోలీసుల సమక్షంలోనే యూరిన్ శాంపిల్ తీసుకుని రాపిడ్ టెస్ట్ చేసారు. 10 నిమిషాల తర్వాత చేవెళ్ల డీసీపీ వచ్చి ఐదుగురికి పాజిటివ్ వచ్చిందని, పుట్టా మహేష్ కుమార్ సహా మిగిలినవారికి నెగెటివ్ వచ్చిందని స్పష్టంగా ప్రకటించిన విషయం అన్ని మీడియాలలో రావడం ప్రజలంతా దానిని చూడటం అందరికి తెలిసిన విషయమే. చేవెళ్ల డీసీపీ ఏలూరు ఎంపీ వద్దకు వచ్చి మీకు నెగటివ్ వచ్చింది, మీరు కొద్దిసేపటిలో మిమ్మలిని పంపించేస్తామని కూడా చెప్పినట్లు సమాచారం. అసలైన ట్విస్ట్ ఇక్కడే మొదలయింది. ఇంతలో ఎస్పీ గిరిధర్ రంగప్రవేశం చేసారు. పుట్టా మహేష్ కు యూరిన్ టెస్ట్ లో నెగటివ్ వచ్చిన రిపోర్ట్ ను పోలీసులు ఎస్పీ ముందుంచారు.

రిపోర్ట్ ను చూసిన ఎస్పీ అక్కడనుంచే ఎవరితోనో ఫోన్ లో మాట్లాడారు. మాట్లాడుతూ తలసాని శ్రీనివాస్ అల్లుడు ఉన్నాడని ఫోన్ లోనే అవుతలి వ్యక్తులకు చెప్పారని తెలుస్తోంది . ఈ మాటలు అక్కడ అందరు వింటూనే ఉన్నట్లు కూడా సమాచారం . ఆ మాటలు వింటూనే ఉన్న ఎంపీ పుట్టా మహేష్ నేను తలసాని అల్లుడిని కాదని తెలపటానికి ప్రయత్నించినట్టు తెలిసింది. కానీ ఎస్పీ ఆ మాటలు ఏవి పట్టించుకోకుండా ఫోన్ పెట్టేసిన తర్వాత మరొక ఫోన్ కూడా మాట్లాడారు. అనంతరం పోలీసుల వైపు తిరిగి, యూరిన్ టెస్ట్ కచ్చితమైన రిజల్ట్ రాదు, బ్లడ్ టెస్ట్ కూడా చేస్తేనే కచ్చితమైన రిజల్ట్ వస్తుందని చెప్పి, నెగటివ్ వచ్చిన వాళ్ళతో సహ వీరందరిని ఇక్కడే ఉంచండి, బ్లడ్ శాంపిల్స్ కోసం పంపించాలని చెప్పి పక్కకు వెళ్లిపోయారు. ఎస్పీ ఆదేశాల మేరకు తెల్లవారుజామున 3 గంటల సమయంలో 11 మందిని ఎర్రగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఇక్కడే అసలైన మాయ జరిగింది. తీసుకెళ్లింది బ్లడ్ సాంపిల్స్ కోసం, కానీ అక్కడ తీసుకుంది మళ్ళీ యూరిన్ శాంపిల్స్ మాత్రమే. ఇక్కడ కూడా 10 మంది యూరిన్ సాంపిల్స్ ఒక వైపుగా తీసుకెళ్లారు. కానీ ఎంపీ పుట్టా మహేష్ యూరిన్ శాంపిల్ మరోవైపు పంపినట్లు సమాచారం. అనంతరం ఈ 11 మందిని శంషాబాద్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. రెండవ సారి యూరిన్ సాంపిల్స్ తీసుకున్న సుమారు 5 గంటల తర్వాత, అంటే సుమారు ఉదయం 9 గంటల సమయంలో ఈగల్ ఎస్పీ మీడియా ముందుకు వచ్చి, బ్లడ్ శాంపిల్స్ లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు పాజిటివ్ వచ్చిందని ప్రత్యేకంగా ప్రకటించారు. ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే మొదటిసారి చేసిన యూరిన్ టెస్ట్ రిపోర్ట్ ను 10 నిమిషాల్లో బయటికి చెప్పగా రెండవ సారి చేసిన యూరిన్ టెస్ట్ రిపోర్ట్ 5 గంటల తర్వాత బయట పెట్టడం. ఇక్కడే ఖచ్చితంగా కుట్ర కోణం ఉందని అనుమానాలు బలపడుతున్నాయి. ఇక్కడ అసలైన, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే బ్లడ్ శాంపిలే తీసుకోకుండా, బ్లడ్ రిపోర్ట్ పాజిటివ్ గా వచ్చిందని ఈగల్ ఎస్పీ ప్రకటించడం. చివరికి రిమాండ్ రిపోర్టులో కూడా ఎక్కడ కూడా బ్లడ్ టెస్ట్ ప్రస్తావన లేదు. కేవలం యూరిన్ టెస్టు అని మాత్రమే ఉంది. మరి బ్లడ్ టెస్ట్ చేయకుండానే పాజిటివ్ వచ్చింది అని ఎస్పీ ఎలా చెప్పారు ఇక్కడ అనేక సందేహాలు, అనేక అనుమానాలు, పాజిటివ్ వచ్చింది యూరిన్ టెస్ట్ లోనా? లేదా బ్లడ్ టెస్ట్ లోనా ఏలూరు ఎంపీ యూరిన్ శాంపిల్ ఎక్కడికి తీసుకెళ్లారు? పాజిటివ్ రావడం కోసం అందులో ఏదైనా కలిపారా అయితే ఏలూరు ఎంపీ పై డ్రగ్ ముద్ర వేసేందుకు తీవ్రంగా ప్రయత్నించిన ఎస్పీ గిరిధర్ ఒకచోట పప్పులో కాలువేసారు. అదే బ్లడ్ టెస్ట్ లో ఏలూరు ఎంపీ కి పాజిటివ్ వచ్చిందని చెప్పడం. ఇక్కడే కచ్చితమైన కుట్ర ఉందని, ఇందులో ఈగల్ ఎస్పీ గిరిధర్ పాత్ర ఉందని అనుమానాలకు బలం చేకూరుతోంది . బ్లడ్ శాంపిల్ తీసుకోకుండానే, బ్లడ్ రిపోర్టులో పాజిటివ్ వచ్చిందని చెప్పిన ఎస్పీ, అదే నిజమైతే బ్లడ్ శాంపిల్ రిపోర్టు బయటపెట్టాలి. ఇదిలా ఉండగా, తాజాగా అందిన సమాచారం ప్రకారం.. పోలిసు విచారణ ముగించుకుని ఇంటికి వచ్చిన తర్వాత ఎంపీ రెండు గుర్తింపు పొందిన ప్రముఖ ల్యాబుల్లో సొంతంగా యూరిన్ టెస్టు చేయించినట్లు తెలిసింది. ఆ రిపోర్టు కాపీలను కూడా మనకు దొరికాయి. వీటిలో "నెగెటివ్" గా రిపోర్టు రావడం మీరు చూడొచ్చు. వీటితోపాటు, ఎంపీ పై కుట్ర కోణం అనుమానాలు రేగటానికి మరో బలమైన కారణం ఉంది. అదే, ఎంపీ ఆరోగ్యానికి సంబంధించిన సమాచారం. ఇది కూడా మనకు వచ్చింది. నాలుగేళ్ళ కిందట ఎంపీకి హార్ట్ ఆపరేషన్ జరిగింది. దీనికి సంబంధించిన రిపోర్టులు కూడా ఉన్నాయి. అయన ఇప్పటికీ రెగ్యులర్ గా మందులు వాడుతున్నారు. గుండె సమస్య ఉన్న వ్యక్తి కొకైన్ లాంటి డ్రగ్స్ వాడటం సాధ్యమేనా సాధారణ మనిషి గుండె నిమిషానికి 70 నుంచి 100 సార్లు కొట్టుకుంటుంది. డ్రగ్స్ తీసుకున్నప్పుడు 150 నుంచి 200 వరకూ వెళ్ళిపోతుందని వైద్యులు చెబుతారు. మరి గుండె సమస్య ఉన్న వ్యక్తి డ్రగ్స్ తీసుకోవడం ఏ విధంగా సాధ్యం

### --ఇప్పుడు తేలాల్సిన విషయాలు

ఎంపీ పై డ్రగ్ ముద్ర వేయాలనే కుట్ర వెనుక ఎవరున్నారు

అసలు తలసాని అల్లుడు అని తెలుసుకున్న తర్వాతే ఎస్పీ 2వ సారి టెస్ట్ కు ఆదేశించారా? దానికి కారణం ఏంటి?లఎస్పీ ఏలూరు ఎంపీ గురించి తలసాని అల్లుడు అంటూ ఫోన్ లో చెప్పిందెవరికి

పాజిటివ్ వచ్చింది యూరిన్ టెస్ట్ లోనా లేదా బ్లడ్ టెస్ట్ లోనా 2వ సారి కూడా యూరిన్ టెస్ట్ చేసి, బ్లడ్ టెస్ట్ లో పాజిటివ్ వచ్చిందని ఎందుకు చెప్పాల్సివచ్చింది అసలు బ్లడ్ టెస్ట్ చేస్తే రిమాండ్ రిపోర్ట్ లో, ఎఫ్ ఐ ఆర్ లో బ్లడ్ టెస్ట్ గురించి ఎందుకు రాయలేదు. కొకైన్ తీసుకున్నారని ఒక పక్క పోలీసులు చెబుతూ, ఎఫ్ ఐ ఆర్ లో కొకైన్ తీసుకున్న ఆనవాళ్లు లేవని చెప్పటం కుట్ర కాదా యాంఫిటమిన్ , మెథా యాంఫిటమిన్ వంటి ఆనవాళ్లు ఏవిధంగా నిర్ధారించారు గుండె సంబంధిత, ఒబెసిటీ, డిప్రెషన్ వంటి ఇతర ఆరోగ్య సమస్యలకు వాడే మందుల వాళ్ళ కూడా యాంఫిటమిన్ , మెథా యాంఫిటమిన్ వంటి ఆనవాళ్లు కనిపించే అవకాశం ఉందని తెలిసి కూడా డ్రగ్స్ తీసుకున్నారని ఎలా ప్రకటించారు గుండె ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తి కొకైన్ లాంటి డ్రగ్ తీసుకుంటే బతుకుతాడా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ పై చేసిన కుట్ర వెనుక అసలు సూత్రధారులెవరు? పాత్రధారులెవరు రాజకీయ చదరంగంలో చేయని నేరానికి ఏలూరు ఎంపీ బలయ్యారా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో వ్యవసాయం స్వర్ణయుగమే

ఎం పి వద్దిరాజు రవిచంద్ర




న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో వ్యవసాయ రంగం గొప్పగా అభివృద్ధి చెంది స్వర్ణయుగంగా వర్ధిల్లిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత కేసీఆర్ దూరదృష్టి,వ్యూహరచన,పక్కా ప్రణాళిక,కార్యాచరణతో వ్యవసాయ రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేశారన్నారు.ద్రవ్య వినిమయ బిల్లు-2026-27పై మంగళవారం రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడారు.ద్రవ్య వినిమయ బిల్లు అనేది రాజ్యాంగం ప్రకారం అతి ముఖ్యమైన ఆర్థిక విధాన ప్రక్రియలో భాగం అని ఆయన పేర్కొన్నారు.భారత సంఘటిత నిధి నుంచి నిధులు ఉపసంహరించుకోవడానికి ఈ బిల్లు పార్లమెంట్ నుంచి అనుమతి పొందుతుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇది ఆర్థిక అనుమతి పొందడమే కాదని,ప్రజలు చెల్లించిన పన్నులు ఎంతవరకు సక్రమంగా వినియోగించబడుతున్నాయో నిర్ధారించే జవాబుదారీ ప్రక్రియ అని ఎంపీ వద్దిరాజు వివరించారు.దేశ ఆదాయ,వ్యయాల గురించి మాట్లాడుతున్నప్పుడు ఈ బిల్లు ద్వారా విడుదలయ్యే నిధులు సామాన్యుల జీవితాలలో ఎటువంటి మార్పులు తీసుకువస్తుందో నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా తెలంగాణలో తమ నాయకుడు కేసీఆర్ విజయవంతంగా అమలుపర్చిన అభివృద్ధి నమూనాను దేశం ముందు మరోసారి పెట్టదల్చానన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు ముందు వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉండగా, కేసీఆర్ పాలన పగ్గాలు చేబూనాక తన దూరదృష్టితో ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ప్రపంచంలో మరెక్కడా కూడా లేనివిధంగా "రైతుబంధు"పథకానికి రూపకల్పన చేసి రైతన్నలకు పెట్టుబడి సాయమందించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా రిజర్వాయర్లు నిర్మించి,కాలువలు తవ్వడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పిల్లల చదువులు,భవిష్యత్తు కోసం డబ్బులు ఎలా దాచిపెడతామో,అదే మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు,కుంటలు నింపి భూగర్భ జలమట్టాలను మరింత పెంచడమే కాక వ్యవసాయానికి నిరంతరం సాగునీరుతో పాటుగా ఉచితంగా విద్యుత్ అందించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు.దీంతో పంటలు సమృద్ధిగా పండడంతో రైతన్నలు సంతోషంగా జీవించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.వ్యవసాయంతో పాటుగా ఆయిల్ ఫామ్ తోటల పెంపును కేసీఆర్ పాలనలో ప్రోత్సహించడం జరిగిందన్నారు.దీనిని మరింతగా ప్రోత్సహించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర కోరారు.అయితే, ఇప్పుడు రాష్ట్రంలో అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొని ఉండడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన రుణమాఫీ హామీ అటకెక్కిందని,రైతు భరోసా అమలు కావడం లేదని,ఇన్ పుట్ సబ్సిడీలు అందడం లేదని, ఎరువులు,విత్తనాల కోసం రైతులు రోజుల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి వచ్చిందని ఎంపీ వద్దిరాజు ఆవేదన వెలిబుచ్చారు.రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు.తెలంగాణలో కోతుల బెడద తీవ్రంగా ఉందని,గ్రామాలలో మనుషుల కంటే కూడా కోతుల సంఖ్యనే ఎక్కువగా ఉందన్నారు.ఈ కారణంగా రైతులు కొన్ని పంటలు పండించకపోవడం విచారకరమని ఎంపీ రవిచంద్ర వాపోయారు.కోతులు గ్రామాలను వీడి అడవుల బాట పట్టే విధంగా అవసరమైన తగు చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఎంపీ వద్దిరాజు కోరారు.దేశ ఆర్థిక వ్యవస్థకు తెలంగాణ వెన్నుముకగా నిలిచిందని,కేంద్రం నుంచి సమానమైన వాటాను తమ రాష్ట్రానికి అందించాలని ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి చేశారు.ప్రజల పన్నుల చెల్లింపు ద్వారా ఒనగూరిన నిధులు సక్రమంగా వినియోగపడే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వానికి సలహానిచ్చారు.సహకార సమాఖ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, తెలంగాణలోని ఒక సాగునీటి పథకానికి జాతీయ హోదా ఇచ్చి నిధులు విడుదల చేయాలని,రైలు,రోడ్డు మార్గాలు, రవాణా వ్యవస్థను మరింత అభివృద్ధి పర్చాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.

## సంతపూర్ అంజయ్య మృతి బాధాకరం..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 17 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కేశంపేట్ మండలంలోని సంతపూర్ మాజీ సర్పంచ్,ప్రస్తుత ఉప సర్పంచ్ అంజయ్య మృతి బాధాకరం అని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.నిన్న అనంతపూర్ జిల్లా పెనుగొండ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంజయ్య భౌతికాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ..ప్రజల మనిషిగా పేరు పొంది రెండుసార్లు సర్పంచ్ గా, ప్రస్తుతం ఉప సర్పంచ్ గా సేవలు అందిస్తున్న అంజయ్య మృతి బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

అంగన్వాడి కేంద్రం కి విద్యుత్ సరఫరా

పరిసరాలు పరిశుభ్రతగా ఉండాలి

మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ




వైరా నేటి శుభోదయ :వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ మీటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మంగళవారం వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి కి విద్యుత్ శాఖ డీఈ రమేష్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి కౌన్సిలర్ వరలక్ష్మి కృషి చేస్తున్నారు. ఇటీవల ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా వార్డులో పర్యటించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ దృష్టికి కౌన్సిలర్ వరలక్ష్మి అంగన్వాడి కేంద్ర సమస్యలను వివరించారు. అందులో భాగంగా ఈరోజు అధికారులు అంగన్వాడి కేంద్రానికి కావలసిన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లకు సంబంధించిన వస్తువులను తీసుకురావడం జరిగిందని ఆమె అన్నారు, అంగన్వాడి కేంద్రం పావురంలో శుభ్రత అవసరమని పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని చైర్ పర్సన్ చంద్రకళ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణా, ఉండ్రు శ్యామ్ బాబు ,మాజీ కౌన్సిలర్ గూగులోత్ లక్ష్మీబాయి, పొదిలి హరినాథ్ తేజ వత్ నాగేశ్వరావు, గుగులోత్ విజయ్, తాడి రాజు, పృధ్వి, ఖాజా,లైన్ ఇన్స్పెక్టర్ జార్జి తదితరులు పాల్గొన్నారు.

# నందిమేడారం ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్



పెద్దపెల్లి,మార్చి -17 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కే శ్రీధర్ మంగళవారం నందిమేడారం ఆసుపత్రి నూతన భవనాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. అలాగే ప్రభుత్వం నుంచి ఆసుపత్రికి అందించిన వైద్య పరికరాలను కూడా పరిశీలించి, వాటి వినియోగంపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... నందిమేడారం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ ఆసుపత్రిని అత్యంత త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆసుపత్రి ప్రారంభానికి కావలసిన అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

## వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ (ఎ)లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హ్యూమనాయిడ్ రోబోట్స్పై రెండు రోజుల వర్క్షాప్



రాజేంద్రనగర్,మార్చి17(నేటి శుభోదయ):హైదరాబాద్లోని వాసవి ఇంజినీరింగ్ కాలేజ్ (ఎ)లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హ్యూమనాయిడ్ రోబోట్స్పై రెండు రోజుల వర్క్షాప్ నిర్వహించారు.ఏఐ ఆధారిత హ్యూమనాయిడ్ రోబోట్స్పై రెండు రోజుల వర్క్షాప్ను ఎడుబోటిక్స్ సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.ఈ వర్క్షాప్ను వాసవి ఇంజినీరింగ్ కాలేజ్లోని రోబోటిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో అస్మే విద్యార్థి వర్గం సహకారంతో నిర్వహించగా,అన్ని విభాగాల విద్యార్థులకు అందుబాటులో ఉంచారు.విద్యార్థులు రోబోట్ల తల,చేతులు,కదలికలను నియంత్రించడం వంటి అంశాల్లో ప్రత్యక్ష అనుభవం పొందారు.అలాగే తమ స్వంత డివైసెస్ ద్వారా రోబోట్ను కనెక్ట్ చేసి ఆపరేట్ చేయడం నేర్చుకున్నారు.ఈ సెషన్లలో కంప్యూటర్ విజన్ గురించి పరిచయం చేసి,వస్తువులు,మనుషులను గుర్తించే ప్రాథమిక మోడళ్లను ట్రైన్ చేయించారు.మొత్తంగా మొత్తం మీద,ఈ వర్క్షాప్ రోబోటిక్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్పై లోతైన,ఎంతో ఆకర్షణీయమైన అవగాహనను అందించింది.ఈ వర్క్షాప్ ఉత్సాహభరితమైన,ఇంటరాక్టివ్ వాతావరణాన్ని సృష్టించింది.ఇందులో విద్యార్థులు వాస్తవ జీవితంలో ఏ ఐ,రోబోటిక్స్ వినియోగాలను అన్వేషించారు.రోబోటిక్స్ టీమ్ మార్గదర్శకత్వంలో,వారు హ్యూమనాయిడ్ రోబోట్లతో నేరుగా పని చేయడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకున్నారు.కొత్త సాంకేతికతలను స్వయంగా ప్రయత్నించారు.ఈ అనుభవం వారిలో ఆసక్తి,ఉత్సాహాన్ని పెంచి,నేర్చుకునే ప్రక్రియను సరదాగా,ప్రయోజనకరంగా మార్చిందన్నారు.

# నేడే కబడ్డీ పోటీలు ప్రారంభం

**చిన్నంబావి మండల కేంద్రంలో తాలుక స్థాయి కబడ్డీ పోటీలు**

**ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు**



చిన్నంబావి మండలం వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల కేంద్రంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కబడ్డీ పోటీలో మొదటి విజేతకు నగదు బహుమతి 30,000 వేల రూపాయలు. ద్వితీయ విజేతకు నగదు బహుమతి 15000వేల రూపాయలు. ఆటలు ప్రారంభ తేదీ 18/3/2026, రోజున చిన్నంబావి మండల కేంద్రంలోని ఉదయం 8:00 గంటలకు మొదటి కబడ్డీ ఆట ప్రారంభం అవుతుంది. ఫైనల్ మ్యాచ్ ఉగాది పండుగ రోజున ఉంటుంది. ప్రతి మ్యాచ్ కు బెస్ట్ రైడర్, బెస్ట్ క్యాచర్ షీల్డ్ ఉంటుంది. మరియు కబడ్డీ మ్యాన్ అఫ్ ది సిరీస్ ఉంటుంది. టీములు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 1) తగరం ఉగ్ర నరసింహ 7075422618, 2) పరిమళ ప్రకాష్ 9052817433, 3) జింకల రమేష్ 9010099268, ఈ యొక్క నెంబర్లను సంప్రదించగలరు. నియమ నిబంధనలు 1) ప్రతి కబడ్డీ టీం సమయస్ఫూర్తిని పాటించాలి. సమయానికి రాని టీమును క్రాస్ చేయబడును. 2) ఆటలో తుది నిర్ణయం కబడ్డీ అంపైర్ ది. 3) క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన టీమును మేనేజ్మెంట్ జోక్యం చేసుకొని టోర్నమెంట్ నుండి తొలగిస్తుంది. 4) ప్రతి టీము క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి సోదరా భావంతో కబడ్డీ ఆటను కొనసాగించాలి. 5) మీకు ఏమైనా సందేహాలు ఉంటే పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి పూర్తి సమాచారం తీసుకుని ప్రతి ఒక్కరు ఈ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ కూడా పాల్గొనే విధంగా ప్రయత్నం చేయగలరని మేనేజ్మెంట్ తరఫున కోరుచున్నాము.

# బోగ్గారపు రామయ్య కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్, ఇల్లందు రోడ్ లోని ప్రగతి ప్రైడ్ కాలనీకి చెందిన బొగ్గారపు రామయ్య ఇటీవల మరణించిన విషయం విధితమే కాగా మంగళవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి రామయ్య చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళు లర్పించారు. రామయ్య అల్లుడు మందటి నరేష్ చౌదరి, కుమార్తె కౌముదిని, కుమారులు రణధీర్, అభినవ్ తో పాటు వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ



నామ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ తో పాటు పొట్ల హరినాధ్ బాబు, మాజీ పిఏసీఎస్ చైర్మన్ మన్నే బాలకృష్ణ, గుంటుపల్లి రఘు బాబు, యనమద్ది రాధాకృష్ణ, దేవభక్తని హేమంత్, బీఆర్ఎస్ నాయకులు వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా భూదేవి శ్రీదేవి శ్రీనివాసుల కళ్యాణం

**కనురాల తిలకించిన భక్తులు కళ్యాణం కమనీయం**

**మహాలక్ష్మి అమ్మవారి ఊరేగింపు**



వైరా నేటి శుభోదయ: వైరా లోని హనుమాన్ బజార్ లో ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో 23 వార్షికోత్సవం మూడు రోజులు పాటు వేడుకలుఅత్యంత ఘనంగా నిర్వహించారు మంగళవారం ఉదయం 9 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రాలు భాజా భజంత్రీలు నడుమ కళ్యాణోత్సవం మహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన మండపంలో ఉత్సవాలను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్ర ప్రకారం పూజ నిర్వహించి కళ్యాణ ఉత్సవం నిర్వహించారు కళ్యాణోత్సవంలో స్వామివారికి నంబూరు రామారావు శ్రీదేవి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు స్వామివారి విగ్రహాలను వారి అందించారు అనంతరం అర్చకులు బ్రహ్మశ్రీ రంగు భట్ల రాజశేఖర్ శర్మ ఆలయ అర్చకులు తిరునగరి రాము శ్రీనివాస కళ్యాణం నిర్వహించి భక్తులకు సకల శుభాలు కలగాలని కళ్యాణ వేడుక విశేషాలను భక్తులకు వివరించారు ఈ కళ్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీదేవిభూదేవి శ్రీనివాసుల కళ్యాణం తిలకించి పునీతులయ్యారు అత్యంత వైభవపేతంగా జరిగిన కళ్యాణ వేడుకల్లో 20 జంటలు పీటల మీద కూర్చుని కళ్యాణ నిర్వహించారు అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ తిరుపతి శివకుమారి శ్రీనివాసరావు దంపతులు ఓర్సు శీను తదితరులు పాల్గొన్నారు



మహా ఊరేగింపు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఊరేగింపు మేళతాళాలతో మంగళ వాయిద్యములతో కోలాట ఆటపాటలతో వైరా పట్టణ పురవీధుల్లో భారీ లైటింగ్ లు మధ్య ఆలయ అభివృద్ధి కమిటీ మరియు ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

**అంగన్వాడి కేంద్రం కి విద్యుత్ సరఫరా**

**పరిసరాలు పరిశుభ్రతగా ఉండాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ**



వైరా నేటి శుభోదయ :వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ మీటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మంగళవారం వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి కి విద్యుత్ శాఖ డీఈ రమేష్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి కౌన్సిలర్ వరలక్ష్మి కృషి చేస్తున్నారు. ఇటీవల ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా వార్డులో పర్యటించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ దృష్టికి కౌన్సిలర్ వరలక్ష్మి అంగన్వాడి కేంద్ర సమస్యలను వివరించారు. అందులో భాగంగా ఈరోజు అధికారులు అంగన్వాడి కేంద్రానికి కావలసిన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లకు సంబంధించిన వస్తువులను తీసుకురావడం జరిగిందని ఆమె అన్నారు, అంగన్వాడి కేంద్రం పావురంలో శుభ్రత అవసరమని పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని చైర్ పర్సన్ చంద్రకళ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణా, ఉంద్రు శ్యామ్ బాబు ,మాజీ కౌన్సిలర్ గూగులోత్ లక్ష్మీబాయి, పొదిలి హరినాథ్ తేజ వత్ నాగేశ్వరావు, గుగులోత్ విజయ్, తాడి రాజు, పృధ్వి, ఖాజా,లైన్ ఇన్స్పెక్టర్ జార్జి తదితరులు పాల్గొన్నారు

# రిటైర్డ్ ఎంఈఓ మోరంపూడి సత్యనారాయణకు మాజీ ఎంపీ నామ నివాళి



తల్లాడ, అక్షిత మీడియా ::: తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఇఓ మోరంపూడి సత్యనారాయణ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్వగృహానికి చేరుకుని సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం వారి సోదరుడు మోరంపూడి ప్రసాద్ రావు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, తల్లాడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీను, దుగ్గిదేవర అజయ్, బీఆర్ఎస్ నాయకులు నాయుడు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ కనకయ్య, శెట్టిపల్లి లక్ష్మణరావు, వెంకటరెడ్డి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



ముత్తారం:నేటి శుభోదయ-17:ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు సోదరి చెన్నమనేని జయశ్రీ ఇటీవల హనుమకొండలో మరణించగా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,ఏఎంసి డైరెక్టర్ బుచ్చం రావు,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బియ్యని శివకుమార్,ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు కోల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం లోని మహిళా డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ ) స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ సోమవారం ఉత్తర్వులు ఇచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోతు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తో కలిసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 1965 లో ప్రైవేట్ యాజమాన్యం కింద నెలకొల్పబడిన ఈ కళాశాల 1976 లో ప్రభుత్వం స్వాధీనం చేసుకొని జిల్లాలో మహిళ డిగ్రీ కళాశాల గా వెలుగులు పంచుతున్నట్లు, 2018 లో మొదటి సారి న్యాక్ 'ఏ' గ్రేడ్ సాధించిన కళాశాల, 2024లో మరొకసారి అదే 'ఏ' గ్రేడ్ నిలబెట్టుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. తద్వారా కళాశాలకు స్వయం ప్రతిపత్తి రావడంఈ ప్రాంత విద్యార్థినిలకు మేలు చేస్తుందని తెలిపారు.

# బిల్లులు చెల్లించి చిన్న పత్రికలను ఆదుకోండి

**ఆర్థిక మంత్రికి టీయుడబ్ల్యూజే వినతి**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: చిన్న, మధ్యతరగతి పత్రికలకు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ కోరారు. మంగళవారం రోజు శాసన సభలోని ఛాంబర్ లో టీయుడబ్ల్యూజే ప్రతినిధి బృందం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది. దాదాపు రెండేళ్లుగా చిన్న, మధ్యతరగతి పత్రికలకు బిల్లులు చెల్లించక పోవడంతో పడరాని తిప్పలు పడుతున్నారని, కనీసం కుటుంబంతో ఆనందంగా పండగ కూడా జరుపుకోలేని పరిస్థితిని అనుభవిస్తున్నారని విరాహత్ అలీ మంత్రి దృష్టికి తెచ్చారు. ఒక్క పెద్ద పత్రికకు చెల్లించే బిల్లుతో, వందలాది చిన్న, మధ్యతరగతి పత్రికలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్థిక శాఖలో పెండింగులో ఉన్న బిల్లుల ఫైలును వెంటనే క్లియర్ చేయాలని ఆయన కోరగా, భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని కిరణ్ కుమార్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజినీకాంత్ తదితరులు ఉన్నారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో 8వ వార్డులో నీటి సమస్య పరిష్కరించిన నూతన పాలకవర్గం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో 8వ వార్డులో నీటి సమస్య చాలా రోజుల నుండి ఉన్నది ఆ సమస్య మేము గెలిచిన వెంటనే తీరుస్తాం అని ఎన్నికలో భాగంగా మాట ఇవ్వడం జరిగింది బుధవారం గ్రామ సర్పంచ్ బండారి లింగం చేతుల మీదుగా ఓపెనింగ్ చేయడం జరిగింది 8వ వార్డు సభ్యులు రాణమ్మ కుమారుడు బూరుల నవీన్ కుమార్ మాట్లాడుతూ... గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల సహకారంతో ఈ యొక్క వార్డులో బోరు వేసి ప్రజలకు నీరు అందించినట్టుగా పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు.. పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, వార్డు మెంబర్లు కోర్ర రవి, తో పాటు కృపానందం, శరత్ రెడ్డి, తోట్ల నరసింహ బాలరాజ్, గ్రామ ప్రజలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టుగా.. బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు

## కాకి కుమారుడి రిసెప్షన్ లో హాజరైన పలువురు నాయకులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 17:)పిఎం ఎస్ జె ఫంక్షన్ హాల్ బ్రాహ్మణపల్లి లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్ కుమారుడు కాకి శివరామకృష్ణ వెడ్స్ ఉషారాణి రిసెప్షన్ నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్మ మోహన్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి. రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు వత్తుల నారాయణ. ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి కుమార్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామం పంచాయతీ నాలుగో వార్డ్ సభ్యులు సంజీవ. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ ఒగ్గు శంకర్. మహేశ్వరం జర్నలిస్టు బంటు వెంకటేష్ .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతర్ల సాంబయ్య యాదవ్. వరకల యాదగిరి గౌడ్. ఇంద్రకంటి నరసింహ గౌడ్.కాకి శ్రీశైలం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# పల్లెలు పరిశుభ్రంగా ఉంటేనే గ్రామం బాగుంటుంది సర్పంచ్ జయమ్మ కృష్ణయ్య



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పోరండ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ జయమ్మ కృష్ణయ్య మాట్లాడుతూ .... 99 రోజుల ప్రజా పాలన ప్రగతి లో భాగంగా పల్లె ప్రకృతి వనంలో ఉన్న చెత్తని మొత్తం శుభ్రం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ తెలియజేయడం జరిగింది అంటూ పరిసరాలు నీటిగా ఉంటేనే గ్రామం నీటిగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు మరియు గ్రామ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు

## గ్రామ అభివృద్ధిలో నేను సైతం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పాలకవర్గంతో నర్సరీని సందర్శించడం జరిగిందని తెలియజేశారు అక్కడికి వెళ్లి చూడగా చాలా చెట్లు కొమ్మలు ఉండడంతో స్వయంగా తానే గొడ్డలి తీసుకొని చెట్లు కొమ్మలు తొలగించడం జరిగిందన్నారు తనతో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతి ఒక్కరు పాల్గొని గ్రామపంచాయతీలో పండ్ల చెట్లను పూల మొక్కలను పెంచాలని నర్సరీని మరింత అభివృద్ధి చేయాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తో పాటు ఉపసర్పంచ్ మహేందర్ ఎం రవి ఎం మోహన్ ఎం లావణ్య పంచాయతీ కార్యదర్శి నవీన్ యాదవ్ ఎం శ్రీను గ్రామపంచాయతీ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టుగా గ్రామ సర్పంచ్ తెలియజేశారు

# కాసువాగు భూములపై కేఎల్ఆర్ కు రైతుల ఫిర్యాదు

**అక్రమ ప్రహారి నిర్మాణాలను అడ్డుకోవాలని విజ్ఞప్తి**

**నాడు ఇందిరమ్మ ఇచ్చిన సీలింగ్ భూముల్లో ప్రైవేటు పెత్తనం**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండలం బడంగ్ పేట డివిజన్ నాదర్ గుల్ గ్రామం సర్వే నంబర్ 613లో 373 ఎకరాలను ఓ ప్రైవేటు సంస్థ అక్రమంగా ప్రహారీ నిర్మిస్తున్నారని రైతులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన కేఎల్ఆర్ ... రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. కాసువాగు రైతులకు న్యాయం చేయాలని కోరారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కే. లక్ష్మారెడ్డితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు రైతులు. అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడలను తొలగించాలని... అవసరమైతే పోలీస్ బలగాల సహాయం తీసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు. గత కొన్నేళ్లుగా కాసువాగు రైతులు ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఇబ్బందులు పడుతున్నామని కిచ్చెన్న దృష్టికి తెచ్చారు.ఇందిరమ్మ పాలనలో సీలింగ్ భూములను పేదలు, బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పేదలకు తప్పకుండా న్యాయం చేస్తామని... కాసువాగు రైతులు ధైర్యంగా ఉండాలని లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం నాదర్ గుల్, బడంగ్ పేట డివిజన్ల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## నందుపల్లి గ్రామంలో డ్వాక్రా భవనానికి భూమి పూజ చేసిన ఎంపీడీవో శైలజ రెడ్డి




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ.. గ్రామంలో డ్వాక్రా మహిళ భవనం లేకపోవడంతో మహిళలందరూ చాలా ఇబ్బందులకు గురి కావడం జరిగిందని ఎన్నికలలో భాగంగా గెలిచిన వెంటనే ఈ యొక్క డ్వాక్రా మహిళా భవనాన్ని నిర్మిస్తానని గ్రామస్తులకు మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ఎంజైరేగ్స్ ఫండ్ ఆధ్వర్యంలో మహేశ్వరం ఎంపిడిఓ శైలజ రెడ్డి మరియు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ మహేశ్వరం ఏఈ రాంప్రసాద్ రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అనిల్ కుమార్ చేతుల మీదుగా బాణం ఏర్పాటుకు ముగ్గు పోయించి పనులు ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ షేక్ ఎజాస్, కల్వకోల్ మహేందర్, దేశపాగ రమేష్, పంచాయతీ కార్యదర్శి జానయ్య గ్రామంలో పెద్దలు యొక్క కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ విలేకరులకు తెలియజేశారు

## ఎంపీ అర్వింద్ కృషితో బోధన్,నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయాల్లో అదనపు సెక్షన్లు మంజూరు

**నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సైతం మరింత పెరగనున్న సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా వాసులు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 17 నేటి శుభోదయ :నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి నిరంతర కృషి ఫలితంగా నిజామాబాద్,బోధన్ కేంద్రీయ విద్యాలయాల్లో అదనపు సెక్షన్లు మంజూరు అయ్యాయి.కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కెవిఎస్) 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి విడుదల చేసిన ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకోబడింది.ఈ నిర్ణయంతో బోధన్ కేంద్రీయ విద్యాలయంలో 2వ తరగతి నుండి 5వ తరగతి వరకు అదనపు సెక్షన్లు,నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో 3వ తరగతి నుండి 5వ తరగతులకు అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయబడనున్నాయి.అంతేకాకుండా నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం(సైన్స్)కి సైతం అనుమతి లభించింది.దీంతో తరగతికి 40 మంది చొప్పున మొత్తం సుమారు 320 మంది విద్యార్థులకు సి.బి.ఎస్.ఇ విధానంలో నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుంది.అదేవిధంగా రెండు కేంద్రీయ విద్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకానికి మార్గం సుగమం కానుంది.ప్రాంతంలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న అడ్మిషన్ సమస్యలకు కూడా ఉపశమనం కలిగించనుంది.మరింత మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా మార్గం సుగమం అవుతుంది.ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ....అదనపు సెక్షన్ల మంజూరుకు కేంద్ర మంత్రి కి,ఉన్నతాధికారులకి గతంలోనే విన్నవించానని,ఈ సంవత్సరం నుండి అదనపు సెక్షన్లు మంజూరవడం ఆనందంగా ఉందన్నారు.ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడం నా ప్రాధాన్యత అని అంటూ,కేంద్రీయ విద్యాలయాల్లో సౌకర్యాల విస్తరణ కోసం నా ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు.జిల్లా ప్రజలు,తల్లిదండ్రులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ అర్వింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టరేట్ లోని వారధి సొసైటీలో నమోదు చేసుకోవాలి

**దళారులు చెప్పే మాటలు విని ప్రజలు మోసపోవద్దు**

**జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ కె శ్రీధర్**



పెద్దపల్లి, మార్చ్ - 17 నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో అవుట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకాలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో వారధి సొసైటీ ద్వారా మాత్రమే నిర్వహించబడతాయి. ఉద్యోగం కావాలనుకునే ఆశావహులు కలెక్టర్ కార్యాలయంలో ఉన్న వారధి సొసైటీలో నమోదు చేసుకోవచ్చు. మధ్యవర్తులు, దళారులు చెప్పే మాటలకు మోసపోవద్దు. ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు అడిగితే నమ్మకండి. అదేవిధంగా మా జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి సర్వదా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మేము , మా సిబ్బంది ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉంటాము అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.


## అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగు విధానంపై కిసాన్ మెళా




ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: అధిక సాంద్రతలో పత్తి సాగు చేయడం వలన అధిక ప్రయోజనాలు ఉంటాయని, పంటల వైవిధ్యకరణ చేయాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు యాకాద్రి అన్నారు. వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు విధానంపై కిసాన్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల డీన్ హనుమంతు కుమార్ మాట్లాడుతూ, అధిక సాంద్రత పత్తి సాగులో చేపట్టవలసిన చీడపీడల యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతో మంచి లాభాలు గడించవచ్చని, ఆయిల్ ఫామ్ ఆవశ్యకతను తెలియపరిచారు. ప్రస్తుతం ఉద్యాన శాఖలో అమలుచేతున్న పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ప్రశాంత్ మాట్లాడుతూ, పత్తికి అనువైన వంగడాలు గురించి, సాగు వివరాలను తెలియపరిచారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త రుక్మిణి దేవి, జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య, ఆర్.ఈ.సి. మెంబర్ యాదగిరి, వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ సుచరిత దేవి, శాస్త్రవేత్తలు చైతన్య, పావని, ఫణిశ్రీ, వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు రాంప్రసాద్, శిరీష, వైరా వ్యవసాయ సంచాలకులు కరుణశ్రీ, వ్యవసాయ అధికారి అనిల్, రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి సమగ్ర భూ రీసర్వే చేయించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




సంగారెడ్డి, మార్చి 17 నేటి శుభోదయ ప్రతినిధి :భూములకు సంబంధించిన వివాదాలు తగ్గించి రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా పాల్గొని తమ భూములను రీ సర్వే చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. భూములకు సంబంధించిన సమస్యలు, సరిహద్దు వివాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు.మంగళవారం నాగలిగిద్ద మండలంలోని వల్లూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని భూముల రీసర్వేపై గ్రామ ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.



జిల్లాలో ఎంపిక చేసిన 17 గ్రామాల్లో సమగ్ర భూ రీసర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.రెవెన్యూ మరియు అటవీశాఖ అధికారుల సమన్వయంతో ఆధునిక రోవర్ సాంకేతికతను వినియోగించి వ్యవసాయ భూముల రీసర్వే నిర్వహించి, భూముల ఖచ్చితమైన హద్దులను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత భూములపై ఉన్న అనేక వివాదాలు తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు.భూముల కొలతలు సరిగ్గా నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను రీసర్వే చేయించుకుంటే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సారస్వత పరిషత్‌లో ఘనంగా ‘శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కారాల’ వేడుక




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 17:) రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్ వేదికగా ‘శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కార వేడుకలు‘ అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. శ్రీ చండీ పరమేశ్వరి పీఠం దివ్య సౌజన్యంతో, జి.ఎమ్.కే (జీఎంకె ) ఫౌండేషన్ మరియు ఆదిలీల ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.

### ప్రముఖుల సమక్షంలో పురస్కార ప్రదానం:

శ్రీ చండీ పరమేశ్వరి పీఠాధిపతి, ప్రముఖ సిద్ధాంతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ దివ్య ఆశీస్సులతో ప్రారంభమైన ఈ వేడుకలో పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణప్రసాద్, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, శాసన మండలి సభ్యురాలు ( ఎమ్మెల్సీ) పోతుల సునీత, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మరియు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి, జి.ఎమ్.కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు జి. మణికంట, మరియు ఆదిలీల ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.

### వివిధ రంగాల ప్రముఖులకు సన్మానం:

సమాజ సేవలో, ఆధ్యాత్మిక రంగంలో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులకు ఈ సందర్భంగా ఉగాది పురస్కారాలు, సేవా రత్న, జ్యోతిష్య మరియు ధార్మిక పురస్కారాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే ఉగాది పండుగను పురస్కరించుకుని, సేవా దృక్పథం కలిగిన వ్యక్తులను గౌరవించుకోవడం అభినందనీయమని కొనియాడారు. సమాజ హితం కోసం పాటుపడే సంస్థలకు పీఠాధిపతుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, ఆధ్యాత్మికవేత్తలు మరియు పురస్కార గ్రహీతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

## హెల్త్ క్యాంప్ ప్రారంభించిన జిల్లా వైద్యా అధికారి

**జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె లలిత దేవి గారు**

**కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్**

**డిప్యూటీ సర్పంచ్ చందు**

**డాక్టర్ వి విజయలక్ష్మి**

**డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 17: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొందుర్గు మండలంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కొందరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమృత జోసెఫ్ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ వైద్యులచే ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంప్ క్యాంపును కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్, డిప్యూటీ సర్పంచ్ చందు, మరియు రంగారెడ్డి జిల్లా వైద్య అధికారిని డాక్టర్ కే. లలితా దేవి గారు, డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ , షాద్నగర్ మార్కెట్ చైర్మన్ కృష్ణారెడ్డి గారు, మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి గారు , వార్డు మెంబర్లు వెంకటేష్, నవీన్, శ్రీకాంత్, శ్రీను, ప్రవీణ్ ,లింగం, వాసూరి ,ముత్యాలు ,ఏ.పిఎం హరిలాల్, సెక్రటరీ సురేఖ, హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు మరియు పిహెచ్సి కొందుర్గు వైద్య సిబ్బంది కలిసి మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ క్యాంపులో జిల్లా వైద్య అధికారి కే లలితా దేవి గారు మాట్లాడుతూ మన గ్రామంనకు ఆరు మంది స్పెషలిస్ట్ వైద్య అధికారులు వచ్చారు అని, అందులో ఒకరు స్త్రీ వైద్యాన్నిపులు, దంత వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, ఆర్తో, ఆప్తమాలజిస్ట్ మరియు చిన్నపిల్లల వైద్యులు వచ్చారు అని, వీరి యొక్క సేవలు మన కొందుర్గ మండలం ప్రజలందరూ తప్పకుండా ఉపయోగించుకోవాలని చెప్పారు. అలాగే ఈ క్యాంపులో అన్ని రకాల పరీక్షలు ఫ్రీగా నిర్వహిస్తారు అని , అలాగే స్త్రీలకు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పాప్స్ స్మియర్ పరీక్ష కూడా నిర్వహిస్తారని జిల్లా వైద్య అధికారి తెలియజేశారు. అలాగే ప్రజలందరికీ కావలసిన మందులన్నీ ఇక్కడ ఫ్రీగా అందజేస్తారని, మన తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపు సేవలు అందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అలాగే మార్చి 8వ తారీఖున మహిళా ఆరోగ్య దినోత్సవం రోజున క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్తగా మన తెలంగాణ ప్రభుత్వము హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరం నుండి 15 సంవత్సరం లోపు అమ్మాయిలకు ఫ్రీగా ఇస్తున్నారని తెలియజేశారు. ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రైవేట్ లో ఇప్పించుకున్నట్లయితే 4 వేల నుండి 5 వేల రూపాయలు ఖర్చు అవుతుందని , అలాంటి మందును మన తెలంగాణ ప్రభుత్వం ఫ్రీ గా ఇస్తున్నందువలన, షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందరూ తీసుకోవాలని తెలియజేశారు. తదుపరి సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ మన గ్రామంలో స్పెషలిస్ట్ వైద్యులచే ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంపులో గ్రామ ప్రజలందరూ కూడా వారి సేవలను వినియోగించుకోవాలని, అలాగే రోగాలు రాకుండా ముందు జాగ్రత్తగా స్త్రీలందరూ వారి యొక్క ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ ఈ మెగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల వ్యాధులకు ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి వచ్చిన స్పెషలిస్టు వైద్యులచే పరీక్షలు నిర్వహించి వారందరికీ ఫ్రీ మందులు అందజేస్తారని, ఇలాంటి కార్యక్రమమును కొందరు గ్రామ ప్రజలందరూ కూడా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈరోజు కొందుర్గ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెగా హెల్త్ క్యాంపులో మొత్తం టోటల్ ఓపి 432 మందినీ పరిశీలించారని, అందులో 80 మంది గైనిక్ ప్రాబ్లమ్ ఉన్న స్త్రీలకు పరీక్షలు నిర్వహించారు అని, 71 మంది ఆర్థో పేషంట్లను పరిశీలించారని, 89 మంది కన్ను సమస్యలు ఉన్నవారిని పరిశీలించాలని, 19 మంది చిన్నపిల్లలను పరిశీలించారు అని, 44 దంత సమస్యలు ఉన్నవారిని పరిశీలించాలని, జనరల్ మెడిసిన్ వైద్యాధికారి 129 మందిని పరిశీలించారు అని, అలాగే 62 మందికి ల్యాబ్ పరీక్షలు టెస్టులు చేశారు అని, 12 మంది స్త్రీలకు క్యాన్సర్ కు సంబంధించిన పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించారు అని డాక్టర్ వి. విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, డాక్టర్ అమృత జోసఫ్, ఏ.పీ.ఎం.ఓ వెంకటేశ్వర్లు, ఎం పి హెచ్ ఈ ఓ లు శ్రీనివా,స్ రామ్మోహన్ ,హెల్త్ అసిస్టెంట్లు రాఘవులు, అశ్వక్ ,ఎల్ డి కంప్యూటర్ శివ, ల్యాబ్ టెక్నీషియన్లు వెంకట ముని, పరమేశ్వర్, ఎంఎల్ హెచ్పి వైద్య అధికారులు, హెల్త్ సూపర్వైజర్ పుష్ప , ఫార్మసిస్ట్ గోపాలకృష్ణ , స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, స్పెషలిస్ట్ వైద్య అధికారులు డాక్టర్ చరణ్ కుమార్ దంత వైద్యులు, డాక్టర్ నబి ఆర్థోపెటిక్, డాక్టర్ దివ్య రెడ్డి జనరల్ మెడిసిన్, డాక్టర్ అనూష గైనకాలజిస్ట్, డాక్టర్ దారా కిషన్ క్యూరాయిషి ఆప్తాలిమిక్, డాక్టర్ గాయత్రి పిల్లల వైద్యులు , అశ్విన్ జ్యోతి నర్సింగ్ ఆఫీసర్ మరియు ఆశలు, గ్రామ పెద్దలు మొదలగున వారు పాల్గొన్నారు..

## సంగారెడ్డి జిల్లా పోలీసు ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు

**: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**




సంగారెడ్డి జిల్లా మార్చ్ 17 నేటి శుభోదయ ప్రతినిధి :ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ... ముస్లింలా పవిత్ర మాసం రంజాన్ అని, రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్దలతో, నిష్టగా ఉపవాస దీక్ష చేస్తారని అన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల అయిన పవిత్ర రంజాన్ మాసంలో రోజువారీ ఉపవాసాన్ని ముగించడానికి, సూర్యాస్తమయం తర్వాత మగ్రిబ్ ప్రార్థన అనంతరం తీసుకునే పండ్లు, ఫలహారం భోజనమే ఇఫ్తార్.. అని తెలిపారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈ రోజు తేది: 17.03.2026 నాడు జిల్లా పోలీసు మోటర్ వెహికల్ సెక్షన్ నందు జిల్లా పోలీసులకు‘దావత్-ఇ-ఇఫ్తార్’ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ విందులో జిల్లా పోలీసు అధికారులతో పాటు ముస్లిం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని, ఉపవాస దీక్ష ను విరమింపజేశారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంబడి అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ప్రభాకర్, సురేందర్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, క్రాంతి కుమార్, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, డానియెల్, శ్రీనివాస్ రావ్, ముస్లిం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నుండి నూతనంగా నియమితులైన జిల్లా నాయకులూ

**సన్మానించిన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 17 :షాద్ నగర్ పట్టణంలోని స్థానిక ఏబీ కాంప్లెక్స్ లో రంగారెడ్డి జిల్లా కమిటీలో పదవులను పొందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా కక్కునూరి వెంకటేష్ గుప్త, బిజెపి జిల్లా కార్యదర్శిగా ఇస్నాతి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జిగా నవీన్ ని బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, టంగుటూరు విజయ్ కుమార్ గారు ఘనంగా సన్మానించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, టంగుటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, మోహన్ సింగ్,చెట్ల వెంకటేష్, చేగు సుధాకర్ అప్ప,శ్యామ్ సుందర్ రెడ్డి , మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, అరవింద్ చారి, పిట్టల సురేష్,క్యామ మహేష్,మిద్దె గణేష్, శ్రీనివాస్ చారి,బోయ కుర్మయ్య, కాసోజు శివ, సందీప్, నర్సిములు, విట్యాలా నర్సిములు, పాలాది శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం

**- అధికారులకు ఫిర్యాదు చేసిన కాలనీ వాసులు**




వరంగల్ ప్రతినిధి : మార్చి 17 నేటి శుభోదయ :గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ వివేకానంద కాలనీలోని రోడ్ నెంబర్ 4నుండి 5వ నంబర్ వెళ్లే దారిలో ఓవ్యక్తి రోడ్డును ఆక్రమించడమే కాకుండా మున్సిపల్ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా ఇంటి నిర్మాణం చేపడుతుండగా మంగళవారం స్థానికులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివేకానంద కాలనీలోని ఇంటి నెంబర్ 11-18-678/2 గల ఇంటిని ఆనుకుని ఉన్న 15ఫీట్ల రోడ్డును యాదగిరి సుజాత ఆమె కుమారులు అఖిల్, అభినవ్ లు 15 ఫీట్ల రోడ్డును మూసివేసి తమ దస్తావేజులలో 15ఫీట్ల రోడ్డు అని ఉన్నప్పటికీ స్థానిక నాయకుల అండతో రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే రోడ్డును సుజాత కుటుంబ సభ్యులు ఆక్రమించడంపై స్థానికులు ప్రశ్నించగా తమకు రాజకీయ నాయకుల అండ దండాలు ఉన్నాయని తమను ఎవరు ఏమి చేయలేరని దూషిస్తూ స్థానికులను సుజాత కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు వారు తెలిపారు. దీంతో తాము మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి సుజాత ఆమె కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని రోడ్డును పునరుద్ధరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## నిరుపేద ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ



ఖమ్మం, నేటి శుభోదయ :::రంజాన్ ఉపవాస పర్వదినం సందర్భంగా 21వ డివిజన్‌లో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉస్మాన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు, మున్సిపల్ వర్కర్లకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మదర్సా మజిద్ లకి ఇఫ్తార్ కొరకు ఆర్థిక సహాయం కూడా అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ మక్బుల్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా దుస్తులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాల కాలంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. ప్రతి పేద ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా అందించడంతో పాటు “షాదీ ముబారక్” పథకం ద్వారా పేద కుటుంబాల బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం అందించిందని పేర్కొన్నారు.మసీదుల నిర్మాణం, అభివృద్ధికి నిధులు కేటాయించడం, ఇమామ్‌లు, ముయజ్జిన్‌లకు గౌరవ వేతనాలు పెంచి ఇవ్వడం ద్వారా మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటు స్పష్టమైందని చెప్పారు. మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందని వివరించారు.అలాగే ఉర్దూ భాష అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, హజ్ యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్వయం ఉపాధి కోసం రుణాలు, సబ్సిడీలు అందించడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టి మైనారిటీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడిందని తెలిపారు.అంతేకాకుండా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ తమ సొంత ఖర్చులతో ప్రతి మసీదు పరిధిలోని పేద ముస్లిం కుటుంబాలకు సేమియా కిట్లను పంపిణీ చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నగర ప్రచార కార్యదర్శి షకీనా, డా“ఖిజర్, యూత్ నాయకులు వెంకట్, మహిళా విభాగం లక్ష్మి, సల్మా, రహిమా, ఫాతిమా, రెహనా తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే అధిక లాభాలు

## ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్

## బూర్గుల రైతు వేదికలో రైతులకు కిట్ల పంపిణీ




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 17 : షాద్నగర్ నియోజకవర్గం ఫరక్ నగర్ మండలం , బూర్గుల గ్రామ రైతులు రసాయన ఎరువులను వీడి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఆర్జించవచ్చని మండల వ్యవసాయ అధికారి నిషాంత్ కుమార్ అన్నారు. మంగళవారం ఫరూఖ్నగర్ మండలంలోని బూర్గుల రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వ పథకమైన నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ కింద ఎంపికైన 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ నిషాంత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కిట్లలో జీవామృతం, ఘనజీవామృతం, బీజామృతం తయారీకి అవసరమైన పదార్థాలతో పాటు వాటి



వినియోగంపై పూర్తి స్థాయి సూచనలు ఉన్నాయని తెలిపారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక మెళకువలు, ప్రభుత్వ రాయితీలపై అవగాహన కల్పించారు. పెట్టుబడి లేని వ్యవసాయానికి అవసరమైన ద్రావణాల తయారీకి ఈ కిట్లు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాంబాబు, తేజ్ కుమార్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం లోని మహిళా డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ ) స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ సోమవారం ఉత్తర్వులు ఇచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోతు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తో కలిసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 1965 లో ప్రైవేట్ యాజమాన్యం కింద నెలకొల్పబడిన ఈ కళాశాల 1976 లో ప్రభుత్వం స్వాధీనం చేసుకొని జిల్లాలో మహిళ డిగ్రీ కళాశాల గా వెలుగులు పంచుతున్నట్లు, 2018 లో మొదటి సారి



న్యాక్ 'ఏ' గ్రేడ్ సాధించిన కళాశాల, 2024లో మరొకసారి అదే 'ఏ' గ్రేడ్ నిలబెట్టుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. తద్వారా కళాశాలకు స్వయం ప్రతిపత్తి రావడంఈ ప్రాంత విద్యార్థినిలకు మేలు చేస్తుందని తెలిపారు.

# 3 విడుతలలో రైతు భరోసా నిధులు జమ

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్




పెద్దపల్లి, మార్చి-17 నేటి శుభోదయ: యాసంగి 2026 సీజన్ సంబంధించి రైతు భరోసా నిధులను మూడు విడుతలలో విడుదల చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 22న సిద్దిపేట జిల్లాలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ నూనె ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాసంగి సీజన్ 2026 రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని, మన జిల్లాకు సంబంధించి 1,51,300 మంది రైతుల ఖాతాలలో 162 కోట్ల 52 లక్షల రూపాయలు మూడు దఫాలుగా విడుదల ఏప్రిల్ నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ అవుతాయని అన్నారు. ఫిబ్రవరి 28 నాటికి జారి అయిన పట్టాదారు పాస్ పుస్తకాల కు సంబంధించిన రైతులకు రైతు భరోసా చెల్లించడం జరుగుతుందని, నూతనంగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు రైతు భరోసా నిధుల కోసం తమ బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయాలని, ఇతర వివరాల కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## హామీలు ఇచ్చి మోసం చేసిన ప్రభుత్వానికి

# కలెక్టరేట్ ముట్టడి మా సమాధానం

## బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 17 నేటి శుభోదయ :బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ రోజు,రేపు మండల స్థాయిలో ఎమ్మార్వో కార్యాలయాలకు వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. అలాగే ఈ నెల 21వ తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఇందూరు జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత హామీలపై ప్రజల తరఫున ప్రశ్నిస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను నిలబెట్టడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల విషయంలో ఇప్పటివరకు ఒక్క ఇంటిని కూడా ప్రజలకు అందించలేకపోయిందని తెలిపారు. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతుల సమస్యలపై స్పందిస్తూ,మొక్కజొన్న పంటలకు సరైన ధర లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మార్కెట్లో ధర 15001600 మధ్య ఉండటం వల్ల రైతులకు నష్టం జరుగుతోందని ప్రశ్నించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ:రైతు రుణమాఫీ హామీ అమలు కాలేదని,నిరుద్యోగ భృతి ఇవ్వడంలో విఫలమయ్యారని,పింఛన్ల పెంపు,సామాజిక భద్రత పథకాలు నిలిచిపోయాయని,విద్య,వైద్య రంగాల్లో సరైన సదుపాయాలు కల్పించలేకపోయారని,మహిళల భద్రతపై ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ధరల పెరుగుదల నియంత్రణలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని,అవినీతి,అక్రమాలు పెరిగిపోయాయని తీవ్రంగా విమర్శించారు. జిల్లాలో ప్రభుత్వ సలహాదారులు,పీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్యే లు,కార్పొరేషన్ చేర్మెన్ లకు ప్రజల మీద పట్టింపు లేదన్నారు. ఈ అన్ని సమస్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి కలెక్టర్కు అందజేస్తామని తెలిపారు. ప్రజలందరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతనకర్ లక్ష్మి నారాయణ,నాగోల్ల లక్ష్మి నారాయణ,జిల్లా ఉపాధ్యాక్షులు ప్రమోద్ కుమార్,బంటు రాము,నిమ్మల శ్రీనివాస్,బాన్సువాడ ఇంచార్జి కోనేరు శశాంక్,రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి,జిల్లా కార్యదర్శిలు దాంపల్లి జ్యోతి,పోల్కం వేణు,పాలేపు రాజు,బద్దం కిషన్,పుట్ట వీరేందర్,జగన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అమంద్ విజయ్ కృష్ణ,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల ర్యాలీ, కమీషనర్ ఛాంబర్ ముందు ధర్నా

**పరిస్థితి ఉద్రిక్తం,పోలీసు బందోబస్తు,సొమ్మసిల్లిన మహిళా కార్మికులు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్తామన్న టీయుసిఐ,ఏఐటీయూసీ,సిఐటియు సంఘాల నాయకులు. అడిషనల్ కమిషనర్ కి సమ్మె నోటీస్ అందజేత.**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 17 నేటి శుభోదయ :మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,ఇప్పటికే ఉన్న సీఐజీ గ్రూపులను యధావిధిగా కొనసాగించాలని,ఏజెన్సీలను రద్దుచేసి,కొత్త గ్రూపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ టీయుసీఐ,ఏఐటియుసి,సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు డ్రైవర్లు,పాత మున్సిపల్ కార్యాలయం నుండి కోర్టు చౌరస్తా,ధర్నా చౌక్ మీదుగా కొత్త మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి కమిషనర్ ఛాంబర్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. పోలీసులు కార్మికులను మున్సిపల్ కార్యాలయంలోకి రానివ్వకపోవడంతో కార్మికులు నినాదాలతో ఒక్కసారిగా చొచ్చుకుపోయి కమిషనర్ ఛాంబర్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రమేష్ బాబు,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఓమయ్య,డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మణ్ లు మాట్లాడుతూ.... నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య విభాగంలో ఔట్సోర్సింగ్ కార్మికులతో ఇప్పటికే కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులు (సిఐజి) ఉన్నాయన్నారు. ఇవి కాకుండా ఔట్సోర్సింగ్ ఏజెన్సీలో 330 మంది కార్మికులు ఉన్నారన్నారు. వాటర్ వర్క్స్ కార్మికులు డ్రైవర్లు సిఐజి గ్రూపుల్లో లేరన్నారు. వీరిని మాత్రమే కొత్తగా గ్రూపులుగా చేయాలన్నారు. ఇప్పటికే ఉన్న సిఐజి గ్రూపులను రద్దుచేసి కొత్త గ్రూపులు ఏర్పాటు చేయాలనుకోవడం సరైంది కాదన్నారు. అందువల్ల పని భారం పెరుగుతుందన్నారు. ఇప్పటికే ఉన్న సిఐజి గ్రూపులను కొనసాగిస్తూ,అవుట్సోర్సింగ్ ఏజెన్సీ 330 మంది,వాటర్ వర్క్స్ కార్మికులను 25 నుండి 35 మందితో ఒక గ్రూపుగా ఏర్పాటు చేయాలన్నారు. పాత సిఐజి గ్రూపులను కదపాలని చూస్తే పెద్దఎత్తున ఆందోళనలకు పూనుకుంటామన్నారు. ఏజెన్సీ కార్మికులకు వేతనాలు ఇచ్చి సిఐజి గ్రూపు కార్మికులకు వేతనాల ఆపడం అన్యాయం అన్నారు. ఉగాది,రంజాన్ పండుగల నేపథ్యంలో రేపు సాయంత్రంలోగా కార్మికులకు జీతాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ యూనిఫామ్, సబ్బులు, నూనెలు, రక్షణ పరికరాలు ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకి ఉద్యోగ అవకాశం ఇవ్వడంలో కొర్రీలు పెట్టడం మానుకోవాలన్నారు. కేటగిరీల వారీగా ఇతర మున్సిపల్ కార్పొరేషన్ లో ఇస్తున్నట్లు వేతనాలు చెల్లించాలని,పిఎఫ్,ఈఎస్ఐలలో ఉన్న తప్పులను సరిదిద్దాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను 14 రోజుల్లో పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్తామని అడిషనల్ కమిషన్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ కమిషనర్ కలవడానికి వెళ్ళిన కార్మికుల్లో మాధవి,పార్వతి అనే మహిళా కార్మికులు సొమ్మసిల్లి పడిపోయారు. తోటి కార్మికులు సపర్యలు చేసి,అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు భూపతి, రాజేశ్వర్, కిరణ్, గోవర్ధన్, రవి, కిషోర్, నవీన్,సావిత్రి, చంద్రశేఖర్, బాలాజీ, హరీష్, సుజాత, మహేష్, యాదమ్మ, లక్ష్మి, శైలజ, మున్సిపల్ కార్మికులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.




# రాజీమార్గమే రాజమార్గం

## -ఈ నేల 28 న జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి



నేటిశుభోదయ: తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా అమన్గల్ సివిల్ కోర్టులో ఈనెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని ఆమనగల్ సివిల్ కోర్టు పరిధిలోని పోలీసు అధికారులతో జూనియర్ సివిల్ జడ్జి-కమ్-అడిషనల్ జ్యుడీషియల్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ కాటం స్వరూప సమక్షంలో సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు,న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి,ఆమనగల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,కడ్తాల్ ఇన్స్పెక్టర్ గంగాధర్,మాడుగుల ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రావు,ఎస్ఐ,సీతారాంరెడ్డి,ఎక్సైజ్ ఎస్సై పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్కు మహేశ్వరం మండలం

## బీజేపీ నాయకులు వినతి హామీలు అమలు చేయాలని డిమాండ్.





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి17:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల తహశీల్దార్కు బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,అలాగే మండల పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య,వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు,కళ్యాణ లక్ష్మి,పేదలకు గృహ నిర్మాణ పథకం,రైతులకు రైతు భరోసా,భూ సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో పురోగతి లేదని విమర్శించారు. మండలంలో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రైతు భరోసా సమయానికి అందక అప్పులపాలవుతున్నారని తెలిపారు. అలాగే ఆసరా పెన్షన్లు అర్హులకు అందకపోవడంతో వృద్ధులు,వికలాంగులు, ఒంటరి మహిళలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే ఆమోదించి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని,భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం,మౌలిక సదుపాయాలు,వీధి దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. నివాస,ఆదాయ,కుల ధృవీకరణ పత్రాల జారీలో జరుగుతున్న ఆలస్యాన్ని తగ్గించి,నిర్ణీత సమయంలో జారీ చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తెల్ల మల్ల యాదిష్,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పొత్తర్ల సుదర్శన్ యాదవ్,జిల్లా కార్యదర్శి అయిల్ల యాదయ్య గౌడ్,దేశ్యనాయక్,మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్,బి.ఉపేందర్,మోర్చా అధ్యక్షులు ఎర్ర పాండు ,జి.మాధవ్, రఘువీర్,బి.భారత్, ఎం.దేవేందర్, ఎం.శివసాయినాథ్, ఏ.ప్రకాశ్, మోతె యాదయ్య, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# నానో ఎరువులపై రైతులకు అవగాహన



ఏన్కూర్, నేటి శుభోదయ:::ఏన్కూర్ మండల పరిధిలోని నాచారం రైతు వేదికలో ఆత్మ కమిటీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నానో ఎరువుల వినియోగం, హెర్బిసైడ్ టాలరెంట్ పత్తి వల్ల కలిగే నష్టాలు, సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇఫ్కో డెవలప్మెంట్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ...నానో యూరియా, నానో డి.ఏ.పీ వంటి ఎరువులు తక్కువ పరిమాణంలోనే పంటలకు అవసరమైన పోషకాలను అందిస్తాయని తెలిపారు. దీంతో ఖర్చు తగ్గడంతో పాటు దిగుబడి పెరుగుతుందని, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. వ్యవసాయ



అధికారి ఏ. నరసింహారావు మాట్లాడుతూ... హెచ్టీఈ పత్తి విత్తనాల వినియోగం చట్టవిరుద్ధమని, వీటి వల్ల కలుపు నియంత్రణ కష్టమవుతుందని హెచ్చరించారు. రైతులు నాణ్యమైన అనుమతిపొందిన విత్తనాలనే వినియోగించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారం పెరుగుతుందని, తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, అశోక్, కరుణాకర్, భాగ్యలహరి, నవ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి కాలనీలో భోగ్ బండారో పూజలు నిర్వహణ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి17:)జల్పల్లి జిహెచ్ఎంసి సర్కిల్-17 పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీలో ఉన్న సేవాలాల్ గుడి ఆవరణలో ప్రతి మంగళవారం నిర్వహించే భోగ్ బండారో పూజలు ఈరోజు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ పూజా కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాణిక్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దేవుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూప్ సింగ్ నాయక్,దగ్గు నాయక్,పూజారి గణేష్ నాయక్,మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు ప్రతి వారం నిర్వహించే ఈ పూజా కార్యక్రమం శాంతి,సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్లో సత్తా చాటిన కానిస్టేబుల్ అశోక్: సీపీ, డీసీపీ చేతుల మీదుగా పురస్కారం




సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి మార్చ్ 17, 2026.:ఇటీవల నిర్వహించిన సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్లో బాలానగర్ పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ అశోక్ అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో తన నైపుణ్యాన్ని చాటుకుని తృతీయ స్థానాన్ని (3 స్థానం) కైవసం చేసుకున్నారు. మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ డా. రమేష్ రెడ్డి, కానిస్టేబుల్ అశోక్ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన ప్రతిభను కొనియాడుతూ నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, సీటీసీ ఏసీపీ గంగారాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజుతో కలిసి కానిస్టేబుల్ అశోక్, బాలానగర్ జోన్ డీసీపీ రితి రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీ నగదు పురస్కారం అందించి కీలక సూచనలు చేశారు.. పోలీసులు ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయి. నేర పరిశోధనలో ప్రతిభ చూపిన వారిని గుర్తించి గౌరవించడం వల్ల, తోటి సిబ్బందిలో కూడా ఉత్సాహం పెరుగుతుందని డిసిపి అభిప్రాయపడ్డారు.

## దావత్-ఏ-ఇఫ్తార్లో డీసీసీ అధ్యక్షులు అయూబ్ మహమ్మద్



వరంగల్ ప్రతినిధి: మార్చి 17 నేటి శుభోదయ :పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హన్మకొండ 50వ డివిజన్ పరిధిలోని జులైవాడ మసీద్లో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన దావత్-ఏ-ఇఫ్తార్ విందులో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, సహనం, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొని అన్ని మతాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర మాసం ద్వారా మనుషుల మధ్య సోదరభావం,పరస్పర గౌరవం మరింత బలపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ & కాజిపేట్ దర్గా పీఠాధిపతి సయ్యద్ షా గులాం అఫ్జల్ బియబాని (కుస్రో పాషా) తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్,హన్మకొండ జిల్లా మైనారిటీ చైర్మన్ మీర్జా అజీజుల్లా భేగ్,స్థానిక కార్పొరేటర్ నెక్కొండ కవిత-కిషన్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు,మసీద్ కమిటీ సభ్యులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## రైతులు వాతావరణానికి అనుకూలంగా పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలి




ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ విస్తరణ అధికారి డాక్టర్ యాకాద్రి రైతులకు సూచించారు

వైరా నేటి శుభోదయం:వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళా రైతు సదస్సును ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ విస్తరణ అధికారి డాక్టర్ ఎం యాకాద్రి, అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కిసాన్ మేళ రైతు సదస్సులో వారు మాట్లాడుతూ రైతులు అపరాలు కంది పెసర పత్తి మొక్కజొన్న పంటలు పామ్ ఆయిల్ సాగుపై అవగాహన పెంచుకోవాలని కోరారు. శాస్త్రవేత్తల సలహాలతో పంటలు సాగు చేయాలని కోరారు. వాతావరణానికి అనుకూలంగా సాగు చేసే పంటలు అధిక దిగుబడులు నిస్తుందని తెలిపారు. కిసాన్ మేళాలో రైతులకు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ను యూనివర్సిటీ విస్తరణ అధికారి డాక్టర్ ఎం యాదాద్రి ప్రారంభించారు. ఎగ్జిబిషన్లో పలు కంపెనీల కు చెందిన విత్తనాలు ఎరువులు పురుగుమందులు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి పుల్లయ్య, ప్రోగ్రాం నిర్వాహకులు డాక్టర్ దేవి, శాస్త్రవేత్తలు ప్రశాంతి, పని శ్రీ చైతన్య,పావని,యాదగిరి, మధుసూదన్, కరుణ శ్రీ, కెవికె శాస్త్రవేత్తలు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లిం లకు ఇఫ్తార్ విందు



వైరా నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార పూర్వకంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులకు భోజనాలను అందించారు ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూముస్లింలా పవిత్ర మాసం రంజాన్ అని, రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్దలతో, నిష్టగా ఉపవాస దీక్ష చేస్తారని అన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్లో తొమ్మిదవ నెల అయిన పవిత్ర రంజాన్ మాసంలో రోజువారీ ఉపవాసాన్ని ముగించడానికి, సూర్యాస్తమయం తర్వాత మగ్రిబ్ ప్రార్థన అనంతరం తీసుకునే పండ్లు, ఫలహారం భోజనమే ఇఫ్తార్.. అని తెలిపారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకొనిజిలదావత్-ఇ-ఇఫ్తార్'ను ఏర్పాటు చేయడం జరిగిందని జి పేర్కొన్నారు. ఈ విందులో అధికారుల తో పాటు ముస్లిం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని, ఉపవాసదీక్షనువిర మింపజేశారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బొళ్ళ గంగారావు వీరం శెట్టి సీతారాములు ముళ్ళపాటి సీతారాములు శీలం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, నేల సహజ వనరులను అందించాలి

. మంథని డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ



మంథని, మార్చి-17 నేటి శుభోదయ:భావితరాలకు విద్యార్థులు స్వచ్ఛమైన గాలి, నీరు, నేల సహజ వనరులను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంథని డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కళాశాల విద్యాశాఖ, గ్రీన్ రెవల్యూషన్ కౌన్సిల్ సూచన మేరకు పర్యావరణ పరిరక్షణ అవగాహన లో భాగంగా కళాశాలలో ఉన్న వేప వృక్షాన్ని "మాతృ వృక్షం" (మదర్ ట్రీ) గా ప్రకటించారు. ఈ సందర్భంగా పర్యావరణ అనుకూలమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా ప్రతి జీవి అస్థిత్వానికి కారణమైన పుడమితల్లి సంరక్షణ ను ఒక బాధ్యతగా భావిస్తూ, పుడమితల్లిని సంరక్షిస్తామని, భావితరాలకు సురక్షితమైన, సుస్థిర మైన, ఆరోగ్యకరమైన, కాలుష్య రహిత సహజ వనరులు, పర్యావరణముతో కూడినభవిష్యత్తు' అందించేందుకు కృషి చేస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓజా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణాన్నిసంరక్షించే చర్యలను ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కమిటీ సభ్యులు, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పరిషయ్య, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి డా. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుంద, ఫర్జానా, మానస, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నమోదు ప్రక్రియ చివరి తేదీ మార్చి 25

మండల వ్యవసాయ అధికారి నర్సయ్య.

నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం



(నేటిశుభోదయ) మార్చి 17.:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంట పెట్టుబడి సాయంగా "రైతు భరోసా"పథకం కింద యాసంగి పంట సీజన్ కు ఎకరానికి 6000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుంది. 28-02-2026 వరకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు, అలాగే ఇప్పటివరకు రైతు భరోసా పొందని అర్హులైన రైతులు పట్ట పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్ బుక్, దరఖాస్తు ఫారంతో సిరికొండ మండలంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు(ఁాజుఁాఁ)ను సంప్రదించాలి. రైతు భరోసా నమోదు చివరి 25-03-2026 తేదీగా నిర్ణయించబడింది. అందువల్ల మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిరికొండ మండల వ్యవసాయ శాఖ అధికారి నర్సయ్య విజ్ఞప్తి చేశారు.

## ఇంకుడు గుంతలపై విద్యార్థులకు అవగాహన



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ) మార్చి17.:సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల కళాశాలలో మంగళవారం ఎకో క్లబ్ కార్యక్రమంలో భాగంగా వర్మి కంపోస్ట్, ఇంకుడు గుంతల ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. వర్మీ కంపోస్టుతో సేంద్రియ ఎరువు తయారీ విధానం, భూగర్భ జలాలు పెరగాలంటే ఇప్పుడు గుంతల నిర్మాణం గురించి వివరించారు.

# ఆత్మనిగ్రహం... ఆత్మస్థైర్యం




మనస్సు చంచలమైనది. అది నిరంతరం ఏదో ఒక దానిగురించి ఆలోచిస్తూ ఉంటుంది. అలాంటి మనస్సును స్వేఛగా వదిలేస్తే ఇంద్రియాలకు అధీనమైపోతుంది. కామక్రోధాదులను బలపరుస్తుంది. అహంకార మమకారాలను వ ృద్ధి చేస్తుంది. ఈ క్రమంలో ఇంద్రియాలకు లాలసుడైన మనిషి విచక్షణను కోల్పోయి క్షణిక సుఖాలకు దగ్గర అవుతాడు. దీంతో అభివ ృద్ధి నిలిచిపోయి అథఃపాతాళంలోకి పడిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే మనస్సును ఎప్పటికప్పుడు నిగ్రహించుకుంటూ ఇంద్రియ వశం కాకుండా మంచి పనులు మాత్రమే చేయాలనే నిబద్ధతతో మనస్సును అధీనంలో ఉంచుకోవడమే ఆత్మ నిగ్రహం. చంచలమైన మనస్సును నిశ్చలంగా చేయడం సాధారణమైన విషయం కాదు. సామాన్యులకే కాదు, అత్యంత శూరుడైన అర్జునికి కూడా మనస్సును నిగ్రహించుకోవడం సాధ్యం కాలేదు. మనసును నిగ్రహించడం వాయువును బంధించడం కన్నా కష్టమైందని అర్జునుడే స్వయంగా అన్నాడు. భారత యుద్ధం ప్రారంభం కావడానికి ముందు తనకు సారథ్యం వహిస్తున్న శ్రీ క ృష్ణ?నితో అర్జునుడు ఈ మాటలు పలికాడు. యుద్ధంలో ప్రతిపక్షం మీద ద ృష్టి సారించి తన తాత భీష్ముడు, గురువు ద్రోణాచార్యుడు, సహాధ్యాయ గురుపుత్రుడు అశ్వత్థామ, అన్నదమ్ములైన కౌరవ సోదరులను చూసి విషాదంలో పడి పోయాడు. వారంతా తన స్వజనం కావడంతో యుద్ధం చేయడానికి అతనికి మనస్కరించలేదు. దాంతో అతని చేతిలో నుంచి ధనస్సును జార విడుస్తూ "క ృషా? నాకు విజయం వద్దు... రాజ్య సుఖాలు వద్దు... ఆచార్యుణి?, పితామహుణి?, బంధువులను నేను సంహరించలేను" అంటూ మౌనం వహించి విముఖుడై కూర్చుండిపోయాడు. అతని మనస్సు నిగ్రహాన్ని కోల్పోయింది. అందువల్లనే అర్జునికి ఇలాంటి స్థితి ఏర్పడింది. ఇది గమనించిన శ్రీ క ృష?డు అర్జునుణి? యుద్ధానికి సన్నద్ధం చేయడానికి ఎంతో శ్రమ పడాల్సి వచ్చింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 18 అధ్యాయాలుగా ఉండే భగవద్గీతను బోధించాడు. భౌతికమైనవి, తాత్వికమైనవి అనేకానేక విషయాలు తాను గురువుగా మారి అర్జునునికి బోధించాడు.

దాంతో అర్జునుడు శత్రువులను సంహరించడానికి అంగీకరించాడు. మనోనిగ్రహం పొందడం చేతనే అర్జునుడు తిరిగి మామూలు స్థితికి వచ్చాడు. తన ధర్మాన్ని తాను నిర్వర్తించాడు. దీనినే మనం నిత్య జీవిత పోరాటంలో పాఠంగా మలచుకోవాలి. ఆ పాఠం మనల్ని సత్యసంధులుగా, న్యాయవేత్తలుగా, నీతిపరులుగా తీర్చిదిద్దుతుంది. మనో నిగ్రహం అలవడితే సద్గుణ సంపన్నులు అవుతారు. భక్తి, జ్ఞాన, వైరాగ్య భావనలు కలిగి, సమద ృష్టి అలవడుతుంది. అయితే ఆత్మ నిగ్రహానికి, ఆత్మస్థైర్యానికి అవినాభావ సంబంధం ఉంది. ఆత్మ స్థైర్యం ఉన్న మనిషికి ఆత్మ నిగ్రహం ఏర్పడుతుంది. ఆత్మ పట్ల నమ్మకం, విశ్వాసం ప్రోది చేసుకున్న వ్యక్తి ఆత్మ స్థైర్యాన్ని సంపూర?ంగా కైవసం చేసుకోవచ్చు. స్వార్థరహితమైన మనసు, ప్రవత్తి, వ్యాపకం వంటివి మనిషి ధీరోదాత్తతకు ఉపకరణాలు. ఏ ప్రలోభాలకూ లొంగని స్వభావం వల్ల మనిషి ఆత్మస్థైర్యాన్ని సంతరించుకుంటాడు. దైవం పట్ల ప్రత్యేక శ్రద్ధ లేకపోయినప్పటికీ తన పట్ల గురి, నమ్మకం ఉన్న వ్యక్తి ఆత్మస్థైర్య సంభూతుడే అవుతాడు. ఆత్మ స్థైర్యం మనిషి శక్తి సామర్థ్యాలను ద్విగుణీక ృతం చేస్తుంది. పిరికితనాన్ని పారదోలుతుంది. విద్యార్జనకు, ఆరోగ్య సాధనకు తోడ్పడుతుంది. భిన్నత్వం గల సమాజంలో ఏకతాభావన సాధించేందుకు బలం ఇస్తుంది. ఆధ్యాత్మిక అంశంలో సైతం ముందుకు సాగేందుకు తోడ్పడుతుంది. అందువల్ల జీవితంలో ఉన్నత సోపానాలను అధిరోహించాలనుకునే ప్రతివ్యక్తి ఆత్మస్థైర్యం పెంపొందించుకుంటే ఆత్మనిగ్రహం దానికదే సొంతమవుతుంది. మనోనిగ్రహం ఆధ్యాత్మిక సాధనకు అత్యవసరం. లౌకిక విషయాల సాధనకు కూడా మనో నిగ్రహం అవసరం. అలాంటపుడే మనిషి సజ్జనుడుగా నలుగురిలో కీర్తింపబడతాడు. చంచల చిత్తమైన మనస్సును, విషయలోలత్వం నుంచి మరల్చి ఆత్మయందే స్థాపితం చేసి ఆత్మకు సర్వదా అధీనమై ఉండేటట్లు చేయాలని భగవద్గీత కూడా స్పష్టం చేసింది.

# ఫోన్.. సమస్యల జోన్

స్మార్ట్‌ఫోన్స్‌తో 12 ఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం
పొంచి ఉన్న మానసిక అనారోగ్యం, ఊబకాయం
చుట్టుముడుతున్న నిరాశ, నిద్రలేమి సమస్యలు
స్క్రీన్ వినియోగం తగ్గించాలంటున్న నిపుణులు



తిండి, బట్ట, నీడ.. వాటి సరసన స్మార్ట్‌ఫోన్ కూడా వచ్చి చేరింది. ఎంతలా అంటే ఈ ఉపకరణం లేకుంటే జీవితమే లేదన్నంతగా. టీనేజ్‌కు రాకముందే పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్లు ఉంటున్నాయంటే అతిశయోక్తి కాదు. 12 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం హానికరమని ఒక కొత్త అధ్యయనం తెలిపింది. చంటి పిల్లలు ఏడవకుండా ఉండేందుకు తల్లిదండ్రులు వారి స్మార్ట్‌ఫోన్లలో వీడియోలను చూపిస్తున్నారు. పిల్లలకు నడక మొదలైన నాటి నుంచే వారికి మొబైల్ ఫోన్లు అలవాటు చేస్తున్నారు. 'ఫోన్ ఇస్తే చాలు.. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ ఓ మూలన కూర్చుంటారు. వాళ్లతో ఎటువంటి ఇబ్బంది ఉండదు'అనే ఆలోచనతో బలంగా అమలు చేస్తున్నారు. చదువు, విజ్ఞానం కోసం పిల్లలు స్మార్ట్ ఫోన్స్‌తో వెచ్చించే సమయం పిసరంత అయితే.. వీడియో గేమ్స్, రీల్స్, చాటింగ్‌కు సమయం కొండంత ఉంటోంది. అయితే పిల్లలకు స్మార్ట్‌ఫోన్స్ ఇవ్వడం స్వయంగా అనారోగ్యాన్ని తెచ్చిపెట్టినట్టేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పీడియాట్రిక్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం 12 ఏళ్లలోపు పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం వల్ల మానసిక అనారోగ్య సమస్యలు, ఊబకాయం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేలింది. అంతేకాదు.. ఇతరులతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్స్ ఉన్న పిల్లల్లో నిరాశ, నిద్రలేమి వంటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని వెల్లడైంది.

### ఎవరు విశ్లేషించారంటే..

యూఎస్‌లో 2018 నుంచి 2020 మధ్య కాలంలో అడాల్‌సెంట్ బ్రెయిన్ కాగ్నిటివ్ డెవలప్‌మెంట్ (ఏబీసీడీ) అధ్యయనంలో 10,588 మంది కౌమారదశ పిల్లలు పాలుపంచుకున్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ నిధులు సమకూర్చిన ఈ అధ్యయనం యూఎస్‌లో 'మెదడు అభివ ృద్ధి, పిల్లల ఆరోగ్యం'పై అతిపెద్ద దీర్ఘకాలిక అధ్యయనంగా నిలిచింది. చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆఫ్ ఫిలడెల్ఫియా, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, కొలంబియా విశ్వవిద్యాలయ పరిశోధకులు ఈ అధ్యయన సమాచారాన్ని విశ్లేషించారు. వారి కంటే మెరుగ్గా..: ఏబీసీడీ అధ్యయనంలో పాల్గొన్న వారిలో 63.6% మందికి స్మార్ట్‌ఫోన్స్ ఉన్నాయి. సగటున 11 ఏళ్లకే వారు ఈ ఉపకరణాన్ని దక్కించుకున్నారు. ఆ డేటా ఆధారంగా చిన్న పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్ ఉండటం వల్ల నిద్రలేమి, ఊబకాయం వంటి ప్రమాదాలు పెద్దవారి కంటే ఎక్కువగా ఉన్నాయని పరిశోధకులు నిర్ధారించారు. స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారిలో తక్కువ వయసున్న పిల్లల్లో ఆరోగ్య ఫలితాలు మరింత దిగజారుతున్నాయని వెల్లడైంది. 12 సంవత్సరాల వయసులోపు స్మార్ట్‌ఫోన్ పొందిన పిల్లలను, స్మార్ట్‌ఫోన్ లేని పిల్లలను కూడా ఈ అధ్యయనం పోల్చింది. ఒక సంవత్సరం తరువాత స్మార్ట్‌ఫోన్‌లు లేనివారు వాటిని కలిగి ఉన్న వారి కంటే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని అనుభవిస్తున్నారని పరిశోధకులు కనుగొన్నారు. పిల్లల దగ్గర ట్యాబ్లెట్ పీసీలు లేదా ఐప్యాడ్స్ వంటి ఇతర పరికరాలు ఉండవచ్చని.. వాటి వినియోగం వల్ల కూడా ఫలితాలు ఇలాగే ఉంటాయని తెలిపారు. ఓ కన్నేసి ఉంచండి..: అయితే స్మార్ట్‌ఫోన్లు కౌమారదశలో ఉన్న అందరి ఆరోగ్యానికి హానికరమని తాము చెప్పడం లేదని పరిశోధకులు స్పష్టం చేశారు. సానుకూల, ప్రతికూల పరిణామాలను సమతౌల్యం చేస్తూ అధిక స్క్రీన్ వినియోగం వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలను జాగ్రత్తగా పరిశీలించాలని వారు సూచిస్తున్నారు. పిల్లలకు ఫోన్ ఇచ్చే ముందు ఎంత సమయం వాడాలనే అంశాన్ని స్పష్టంగా వివరించాలన్నారు. బెడ్‌రూమ్‌లో, భోజనం, హోంవర్క్ సమయంలో ఎలా వాడాలో తెలియజేయాలని... ప్రైవసీ, కంటెంట్ సెట్టింగ్స్‌ను మార్చాలని సూచిస్తున్నారు. పిల్లలు వారి ఫోన్లలో ఏమి చేస్తున్నారో పర్యవేక్షించాలని... అనుచితమైన కంటెంట్‌కు వారు గురికాకుండా, స్మార్ట్‌ఫోన్లు నిద్రకు అంతరాయం కలిగించకుండా చూసుకోవాలని చెబుతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా 12 ఏళ్లలోపు పిల్లల్లో 71%, 10 ఏళ్లలోపు చిన్నారుల్లో 42% మంది వద్ద సొంత స్మార్ట్‌ఫోన్ ఉంది.

ప్యూ రీసెర్చ్ ప్రకారం 2024లో 13-17 ఏళ్ల టీన్స్‌లో 95% మంది స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నారు.

12 ఏళ్లలోపు వారిలో 42% మంది ప్రతిరోజూ సగటున 2-%4 గంటలు డిజిటల్ తెరల ముందు గడుపుతున్నారు.

భారత్‌లో వయసుల వారీగా స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారి శాతం..

| వయసు | సొంత స్మార్ట్‌ఫోన్ |
|---|---|
| 8-9 | 30 |
| 12 | 70 |
| 10-14 | 83 |

మొబైల్ స్క్రీన్ ముందు రోజూ వెచ్చిస్తున్న సమయం...

| వయసు | గంటలు |
|---|---|
| 2-4 | 2-2.5 |
| 5-8 | 3, ఆపైన |
| 8-12 | సగటున 5 |

# వెనక్కి తగ్గిన 'సాథీ'!




ఉద్దేశాలు మంచివైనప్పుడు దాపరికాలు అవసరం లేదు. జనానికి మేలు చేయటమే ధ్యేయమైనప్పుడు చాటుమాటు చర్యలు సరికాదు. రెండేళ్ల క్రితం తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్ మూణె?ల్లలో ఫోన్లలో ఉండితీరాలంటూ కేంద్రం మొబైల్ ఉత్పత్తిదారులకు మొన్న శుక్రవారం చడీచప్పుడూ లేకుండా ఇచ్చిన ఆదేశాలు తీవ్ర వివాదాస్పదం కావటం ఇందువల్లే. మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తిన విమర్శలకు జడిసి ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇక్కడ ఉత్పత్తవుతున్న, దిగుమతవుతున్న ఫోన్లకు వర్తించటంతోపాటు ఇప్పటికే వినియోగదారుల దగ్గరున్న ఫోన్లకు సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ యాప్‌ను చేరేయాలని టెలికమ్యూనికేషన్ల విభాగం మూడు రోజుల క్రితం మొబైల్ ఉత్పత్తిదారుల్ని ఆదేశించింది. తాజాగా అది తప్పనిసరి కాదంటూ ప్రకటించింది. పౌరుల శ్రేయస్సును ఆశించి, వారు మోసగాళ్ల బారిన పడకుండా చూసేందుకు ఇది రూపొందించామనీ, ఇందులో గూఢచర్యం లేదా ఫోన్ సంభాషణల పర్యవేక్షణ ఉద్దేశం లేనేలేవనీ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సంజాయిషీ ఇచ్చారు. దాదాపు కోటిన్నరమంది దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని లబ్ధి పొందుతున్నారనీ, 41 లక్షల మోసపూరిత మొబైల్ నంబర్లను గుర్తించి నిరోధించామనీ, అపహరించిన దాదాపు 26 లక్షల మొబైల్ సెట్ల జాడ కనిపెట్టి 7 లక్షల సెట్లను వాటి యజమానులకు అందించా మనీ సింధియా చెబుతున్నారు. ఈ గణాంకాలతో విభేదించాల్సిన అవసరం లేదు. కానీ యాప్ ద్వారా ప్రయోజనాలు వెల్లువెత్తుతుంటే ఆ మాటే చెప్పి, మరింతమందిని ప్రోత్స హించవచ్చు. తదుపరి చర్యలు అవసరమనుకుంటే వెల్లడించవచ్చు. ఇదేం లేకుండా రహస్య చర్య ఆంతర్యమేమిటి? దాదాపు నలభయ్యేళ్ల క్రితం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ 'పోస్టల్ బిల్లు' తీసుకొచ్చి నప్పుడు జరిగిందేమిటో పాలకులు గ్రహించివుంటే వ్యక్తిగత గోప్యతను పౌరులు ఎంత ప్రాణప్రదంగా పరిగణిస్తారో అర్థమై ఉండేది. కనీవినీ ఎరుగని స్థాయిలో 400 స్థానాలకు పైగా కైవసం చేసుకుని, తిరుగులేదనుకున్నవేళ పౌరులకు తెలియకుండా వారి ఉత్తరా లను చదివేందుకుద్దేశించిన బిల్లు తీసుకొచ్చి ఆయన అభాసుపాలయ్యారు. జస్టిస్ పుట్టస్వామి కేసులో 2017లో సుప్రీంకోర్టు వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుల్లో చేర్చింది. జాతీయ భద్రత లేదా సముచిత ప్రజాప్రయోజనం ఉన్నదని ప్రభుత్వం భావిస్తే గోప్యత నియంత్రణకు తగిన చట్టం తీసుకురావొచ్చని స్పష్టం చేసింది. అప్పుడు ప్రజల్లో, పార్లమెంటులో విస్త ృత చర్చ జరుగుతుంది. ఇవేమీ లేకుండా ఒక నోటీసు ద్వారా పనికానిచ్చేద్దామనుకోవటం ప్రజాస్వామ్యంలో చెల్లుబాటవుతుందా? అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినా మన దగ్గర డిజిటల్ వినియోగం బాగా పెరిగింది. క్రయవిక్రయాలు, చెల్లింపులు, వసూళ్లు, ఆన్‌లైన్ నమోదులు ముమ్మర మయ్యాయి. వాటితోపాటే సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. డిజిటల్ అరెస్టు పేరుతో మోసగాళ్లు కోట్లు కాజేస్తున్నారు. ఆ నేరగాళ్లను పట్టుకోవటానికీ, పోగొట్టుకున్న ఫోన్లు పొందేందుకూ 'సంచార్ సాథీ' తోడ్పడటం నిజమే కావొచ్చు. కానీ గుప్పెడుమంది నేరగాళ్లను పట్టుకోవడానికి కోట్లాదిమందిని నిఘా నీడలోకి తెస్తామనటం ఏం తర్కం? ఉత్పత్తిదారులకు తప్పనిసరంటూ ఆదేశాలిచ్చి,

ఇష్టపడకపోతే వినియోగదారులు తొలగించుకోవచ్చని చెప్పడంలో మర్మమేమిటి? వ్యక్తిగత గోప్యత విషయంలో పౌరులకు ఎంత పట్టింపు ఉంటుందో నిత్యజీవితంలో చూస్తుంటాం. తల్లిదండ్రులు తమ ఫోన్లు గమనిస్తున్నారంటే పిల్లలకు కోపం. ప్రాణ స్నేహితుడైనా చాటుగా ఫోన్ చూస్తే సహించరు. భార్యాభర్తలే ఒకరి ఫోన్లు మరొకరు చూశారని తెలిస్తే దుమ్మెత్తిపోసుకుంటారు. అలాంటిది ప్రభుత్వ నిఘాకు అవకాశమిచ్చే యాప్‌ను జనం అంగీకరించగలరా? కాల్స్ వినేందుకూ, ఎస్సెమ్మెస్‌లు, ఫోన్ నంబర్లు, ఫొటోలు వగైరాలన్నిటినీ చూసేందుకూ... ఆఖరికి మనకు తెలియకుండా కెమెరా వినియోగానికి కూడా ఈ యాప్ అవకాశమిస్తుందన్నది నిపుణుల మాట. బహుశా '1984' రచయిత జార్జి ఆర్వెల్ కూడా ఇంత చేటు నిఘా ఊహించలేదు. ఏదేమైనా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. అది వివేకవంతమైన చర్య.

# హంగామా..ఆర్భాటం లేని తెలుగు హీరోయిన్!



హీరోయిన్లు అయ్యారంటే? వాళ్ల బ్యాక్ గ్రౌండ్ స్ట్రాంగ్ గానే ఉంటుంది. ఆ మాత్రం సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి రారుబిజినెస్ మెన్ కుమార్తెలు..ఆర్మీ ఆఫీసర్ల కూతుళ్లు..రాజకీయ నాయకుల కూతుళ్లు కనిపిస్తుంటారు. దాదాపు అంతా హైఫై ఫ్యామిలీ నుంచి వచ్చిన వారే ఉంటారు. వారి కెరీర్ ఎలా ఉండాలి? అన్నది స్కూల్ డేస్ లోనే డిసైడ్ అయిపోతుంది. అందుకు తగ్గట్టు ప్రణాళిక సిద్ధం చేసుకుని తాము అనుకున్న రంగంవైపు వెళ్తుంటారు.అలాంటి కుటుంబాల నుంచి వచ్చిన వారంతా దాదాపు గోల్డ్ స్పూన్ అన్నట్లే ఉంటారు. చిన్నప్పటి నుంచి కష్టాలనేవి లేకుండా పెరుగుతారు.

**శ్రీలీల వాళ్లకి భిన్నంగా:**

కార్పోరేట్ స్కూల్స్.. కాలేజీల్లో చదువులు ముగిస్తారు. అటుపై మోడలింగ్, యాడ్స్ అంటూ మెల్లగా సినిమాల్లోకి వస్తారు. నటిగా సక్సెస్ అవుతారా? లేదా? అన్నది తర్వాత సంగతి. హీరోయిన్ గా మ్యాకప్ వేసుకోవడం మాత్రం తప్పనిసరి. దాదాపు నార్త్ సహా సౌత్ లో తమిళ నాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే వారు ఎక్కువగా కనిపిస్తుంటారు. ఆ ప్రాంతాల నుంచి హీరోయిన్లుగా దిగుమతి అయ్యేవారు..ప్రత్యేకించి నార్త్ నుంచి వచ్చే వారు కాస్త ఆర్భాటంగానే కనిపిస్తారు. కానీ తెలుగు హీరోయిన్ శ్రీలీల మాత్రం అలాంటి వారికి భిన్నం అంటుంది.

**నలుగురిలో కలిసే నటి:**

చిన్నప్పటి నుంచి తాను ఎలాంటి కష్టాలు.. సమస్యలు..ఇబ్బందులు లేకుండా పెరిగినా? గోల్డ్ స్పూన్ లా ఉండటం మాత్రం తనకు ఎంత మాత్రం నచ్చదంది. చాలా సింపుల్ గా లైఫ్ లీడ్ చేయడం ఇష్టమంది. హంగామా, ఆర్భాటం చేయడం...ఇంగ్లీష్ లో పుట్టి పెరిగిన అమ్మాయిలా రకరకాల స్లాంగ్స్ లో మాట్లాడటం ఇలాంటివి చేయడం తనకు నచ్చవంది. ఇంట్లో సాధారణ తెలుగు అమ్మాయిలా ఉంటానంది. తల్లిదండ్రులతో నడుచుకునే విధానం గానీ...ఇతర కుటుంబ సభ్యులతో మెలిగే విధానం అంతా చాలా సింపుల్ గా ఉంటుందని తెలిపింది.

**శ్రీలీల డౌన్ టూ ఎర్త్:**

చుట్టు పక్కల వారితోనూ..తెలిసిన వారిన ఆప్యాయంగా పలకరిచండం వంటివి చిన్న నాటి నుంచి తనకున్న అలవాటు గా పేర్కొంది. తానేదో సినిమా నటిని అని మూతి బిగించుకుని మూల కూర్చోవడం...బిల్డప్ లు కొట్టడం తనకు అస్సలు అలవాటు లేవంది. తానెంత సరదాగా ఉంటాను అన్నది సోషల్ మీడియాలో తన పోస్ట్ చేసిన వీడియోలు చూస్తే అర్దమవుతుందని తెలిపింది. శ్రీలీల చెప్పిందంతా అక్షర సత్యం. ఈ తెలుగు నటి ఎంతో డౌటన్ ఎర్త్ ఉంటుంది.



# చీరకట్టులో గిలిగింతలు పెడుతున్న సిమ్రాన్ చౌదరి!


కాస్త సమయం దొరికితే చాలు సోషల్ మీడియాలో అలా వాలిపోతూ తమ అందమైన ఫోటోలతో అభిమానులకు మంచి అందాల బిందు వడ్డిస్తున్నారు గ్లామర్ బ్యూటీస్. ఒక్కొక్కసారి చీరకట్టులో చాలా సాంప్రదాయంగా కనిపించే వీరు.. మరొకసారి చిట్టిపొట్టి దుస్తులు వేస్తూ గ్లామర్ తో ఆకట్టుకుంటున్నారు. అంతేకాదు కొంతమంది సినిమాలలో అవకాశాల కోసం ఇలా పాపులారిటీ దక్కించుకోవడానికి నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న విషయం తెలిసిందే. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. సోషల్ మీడియాలో ఎవరికైతే ఎక్కువ ఫాలోవర్స్ ఉంటారో వారికే దర్శక నిర్మాతలు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు అని ఇటీవల టాలీవుడ్ స్టార్ హీరో, యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ కూతురు శివాత్మిక కూడా సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అందుకే ఇప్పుడు చాలామంది సెలబ్రిటీలు ఇలా సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారా అనే అభిప్రాయాలు కూడా నెటిజన్స్ నుంచి వ్యక్తం అవుతున్నాయి. అలా ఎప్పుడూ తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే సిమ్రాన్ చౌదరి కూడా మరొకసారి ఆడియన్స్ ను అలరించడానికి వచ్చేసింది. తాజాగా చీరకట్టులో కనిపించి అబ్బురపరిచింది. వైట్ కలర్ బ్లౌజ్.. ఆపోజిట్ బ్లూ కలర్ సారీ ధరించిన ఈమె వర్షాకాలపు అందాలను ఆస్వాదిస్తూ ఫోటోలను షేర్ చేసింది. ప్రకృతి మధ్య లేడిలా ఫోటోలకు ఫోజులిచ్చింది. నడుము వయ్యారాలను హైలెట్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.తెలంగాణ, హైదరాబాదులో పుట్టి పెరిగిన సిమ్రాన్ చౌదరి డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో పాఠశాల విద్యను పూర్తి చేసింది. హైదరాబాదులోనే సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్ నుండి డిగ్రీ పట్టా అందుకున్న ఈమె.. మోడల్గా తన కెరీర్ ను ప్రారంభించింది. అయితే 2014లోనే తెలుగు చిత్రం 'హమ్ తుమ్' అనే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. ఆ తర్వాత తొలిసారి 2017లో ఫెమినా మిస్ ఇండియా తెలంగాణ టైటిల్ ను సొంతం చేసుకుంది. అలాగే మిస్ టాలెంటెడ్ టాలీవుడ్, మిస్ హైదరాబాద్ టైటిల్స్ ని కూడా సొంతం చేసుకుంది. 2018లో వచ్చిన 'ఈ నగరానికి ఏమైంది' అనే సినిమాతో వెలుగులోకి వచ్చిన ఈమె.. 2020లో బాంబాత్ అనే సినిమాలో మాయా పాత్ర పోషించింది. అలా తనిఖీ, పాగల్, ఆ ఒక్కటి అడక్కు అంటూ పలు చిత్రాలు చేసింది సిమ్రాన్ చౌదరి. చివరిగా అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించిన 'లవ్ మీ' అనే సినిమాలో హీరోయిన్గా నటించింది ఈ సినిమా గత ఏడాది 25వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది.




# రెడ్ డ్రెస్ లో యువత మనసు దోచుకుంటున్న కాత్యాయిని!



' లిటిల్ హార్ట్స్: నో టచింగ్.. ఓన్లీ హార్ట్ టచింగ్' అనే ట్యాగ్ లైన్ తో 2025 సెప్టెంబర్ 5న థియేటర్లలో చిన్న సినిమాగా విడుదల అయింది. రొమాంటిక్ కామెడీ సినిమాగా వచ్చిన ఈ చిత్రానికి ఈటీవీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఆదిత్య హాసన్ నిర్మించారు. సాయి మార్తాండ్ దర్శకత్వంలో మౌళి తనూజ్, శివాని నాగారం, రాజీవ్ కనకాల, అనిత చౌదరి, ఎస్ ఎస్ కాంచీ తదితరులు కీలకపాత్రలు పోషించారు. చిన్న సినిమాగా వచ్చి ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. అక్టోబర్ 1 నుండి ఈటీవీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఈ సినిమాలో కాత్యాయిని పాత్ర పోషించి, తన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది శివాని నాగారం. అదృష్టం తలుపు తడితే ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీ అయిపోవచ్చు అనడానికి ఈమె కూడా ఒక చక్కటి ఉదాహరణ అని చెప్పవచ్చు. 2024లో అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ అనే సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఈమె మొదటి సినిమాతోనే గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఊహించిన పాపులారిటీ రాలేదనే చెప్పాలి. ఇక ఇప్పుడు లిటిల్ హార్ట్స్ సినిమాతో కాత్యాయిని పాత్ర పోషించి భారీ క్రేజ్ దక్కించుకుంది అని చెప్పవచ్చు. ఇందులో తన అద్భుతమైన నటనతో అందరి హృదయాలను దోచుకుంది.



అంతేకాదు కుర్రకారు క్రష్ గా కూడా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం హే భగవాన్ అనే సినిమాలో అవకాశం అందుకుంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా మరొకవైపు సోషల్ మీడియాలో తన క్రేజ్ పెంపొందించుకోవడానికి పలు రకాల ఫోటోలు షేర్ చేస్తోంది. అందులో భాగంగానే రెడ్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె అందులో ఘాటు మిర్చిలా అందాలతో ఆకట్టుకుంది. తాజాగా ఈ రెడ్ కలర్ ఫ్రాక్ శివాని నాగారం మేని ఛాయను మరింత పెంచేసింది అని చెప్పవచ్చు. ఈమెను ఇలా చూసేసరికి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తమ అభిమాన బ్యూటీ రోజుకు మరింత అందంగా మారిపోతుంది అంటూ కామెంట్ చేస్తున్నారు. శివాని నాగారం లిటిల్ హార్ట్స్ సినిమాలోని పాత్ర తనకు మంచి పేరు అందించింది అని తన ఇన్స్టాగ్రామ్ ప్రొఫైల్ ని కూడా కాత్యాయినిగా పెట్టుకుంటానంటూ తెలిపింది ..అంతే కాదు ఇకపై స్క్రీన్ నేమ్ కూడా ఇదే అంటూ చెప్పిన ఈమె.. మరి వచ్చే సినిమాకు ఇదే పేరును కొనసాగిస్తుందా లేక శివాని పేరుగా కంటిన్యూ అవుతుందా అన్నది తెలియాల్సి ఉంది.



శివాని నాగారం 1998 ఆగస్టు 25వ తేదీన హైదరాబాద్లో జన్మించింది. ఈమె నటి మాత్రమే కాదు గాయని కూడా.. 2024 లో వచ్చిన ఆరంభం అనే సినిమాలో పాట పాడి మంచి పేరు దక్కించుకుంది . ఏది ఏమైనా చేసింది తక్కువ సినిమాలే అయినా ఈ తెలుగమ్మాయికి అవకాశాలు వరుసగా రావాలి అని అభిమానులు కోరుకుంటున్నారు.

# షార్ట్ ఫ్రాక్ లో కృతి అందాలు..

ఆధునిక ప్రపంచంలో సోషల్ మీడియా వాడకం ఎక్కువగా పెరిగిపోయింది.. అందుకే ఎవరికైనా పాపులారిటీ లభించాలి అంటే ఈ సోషల్ మీడియాను ఎక్కువగా సాధనంగా ఉపయోగించుకుంటున్నారు. అటు హీరోయిన్స్ గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గ్లామర్ వలకబోస్తూ రోజుకొక ఫోటో షేర్ చేస్తూ అభిమానులలో.. ఫాలోవర్స్ లో ఎక్కడలేని పాపులారిటీ దక్కించుకుంటున్నారు. ముఖ్యంగా ఇంట్లో జరిగే విషయం మొదలుకొని తమ వ్యక్తిగత జీవితంలో జరిగే విషయాల వరకు అలాగే సినిమా షూటింగ్లకు సంబంధించిన ఇలా ప్రతి విషయాన్ని కూడా అభిమానులతో పంచుకుంటున్నారు.ఒకప్పుడు హీరోయిన్స్ ని కలవాలి అంటే ఎంతో కష్టం అయ్యేది. కానీ ఇప్పుడు సోషల్ మీడియా వచ్చిన తర్వాత వారితో నేరుగా మెసేజ్లు చేస్తున్నారు. మాట్లాడుతున్నారు కూడా.. అలా సోషల్ మీడియా అందరికీ అందుబాటులోకి వచ్చేసింది.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ని పెంచుకొని సినిమాలలో అవకాశాలు కూడా అందుకుంటున్నారు. ఇదిలా ఉండగా ప్రముఖ హీరోయిన్స్





ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో బిజీబిజీగా గడిపేసి ఇప్పుడు అవకాశాల కోసం మళ్లీ సోషల్ మీడియాను వాడుకుంటున్నారు. అలాంటి వారిలో కృతి శెట్టి కూడా ఒకరు అని చెప్పవచ్చు. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సనా దర్శకత్వంలో మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా వచ్చిన ఉప్పెన సినిమాతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయమైంది కృతి శెట్టి. మొదటి సినిమాతోనే 100 కోట్లకు క్లబ్లో చేరిపోయిన ఈ ముద్దగుమ్మ.. ఈ సినిమా తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు అంటూ వరుసగా హ్యాట్రిక్ విజయాలను తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమా తరువాత వరుసగా ఆఫర్లు తలుపు తట్టాయి. కానీ ఏ చిత్రం కూడా ఈమెకు విజయాన్ని అందించలేదు. అలా ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, ది వారియర్ , మాచర్ల నియోజకవర్గం, కస్టడీ , మనమే అంటూ పలు చిత్రాలు చేసింది. కానీ ఏవి కూడా ఆకట్టుకోలేదు. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న ఈ ముద్దుగుమ్మ ఎక్కువగా గ్లామర్ షో చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాజాగా మినీ ఫ్రాక్ ధరించిన ఈమె అందులో తన అందాలను చూపిస్తూ అబ్బురపరిచింది. థిక్ గ్రీన్ కలర్ ప్రింటెడ్ మినీ ఫ్రాక్ ధరించిన ఈమె తన అందాలతో మేని ఛాయ తో అందరిని ఫిదా చేసేసింది. మొత్తానికి అయితే కృతి శెట్టి తన అందాలతో మరొకసారి అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసిందని చెప్పవచ్చు. ఇక అమ్మడి అందానికి అభిమానులే కాదు నెటిజన్స్ కూడా ఫిదా అవుతూ పలు రకాల కామెంట్లు చేస్తున్నారు. కృతి శెట్టి ప్రస్తుతం ప్రదీప్ రంగనాథనాన్ తో కలిసి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ఈ ఏడాది విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. అలాగే వా వాతియార్, పెద్ది, జెనీ, ఖలీఫా వంటి చిత్రాలలో కూడా నటిస్తోంది ఇందులో పెద్ది, ఖలీఫా వచ్చే ఏడాది విడుదల కాబోతున్నాయి. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ పైనే ఉన్నాయి. మరి ఈ సినిమా అయినా ఈమెకు సక్సెస్ అందిస్తుందేమో చూడాలి. ఈ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించారు.



# కిల్లింగ్ లుక్స్ తో పాయల్ హొయలు!



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. పంజాబీ ముద్దుగుమ్మ అయిన ఈమె డిసెంబర్ 5 1992న ఢిల్లీలో జన్మించింది.ఎక్కువగా తెలుగు పంజాబీ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న పాయల్ రాజ్ పుత్ తొలిసారి టీవీ రంగంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అలా 2010లో సప్నోన్ సే భరే నైనా అనే సీరియల్ ద్వారా తన నటన జీవితాన్ని ప్రారంభించిన ఈమె.. ఆ తర్వాత ఆఖిర్ బహు భీ తో భేటీ హై, మహా కుంభ్: ఏక్ రహస్య, ఏక్ కహానీ వంటి షోలలో కూడా కనిపించి సందడి చేసింది. తొలిసారి 2017లో చన్నా మెరేయా పంజాబీ చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈమె.. ఉత్తమ తొలి నటిగా ఫిలింఫేర్ పంజాబీ అవార్డును దక్కించుకుంది. ఆ తర్వాత 2018లో వీరే కి వెడ్డింగ్ తో హిందీ రంగ ప్రవేశం చేసింది. తర్వాత 2018లో ఆర్ఎక్స్ 100 అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ఉత్తమ నటన కనబరిచి ఉత్తమ మహిళ డెబ్యూ విభాగంలో సైమా అవార్డును దక్కించుకుంది. ఈ చిత్రాల తర్వాత తెలుగులో ఎన్టీఆర్ కథానాయకుడు ఆర్డిఎక్స్ లవ్ , సీత, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, గిన్నా, మాయా పేటిక వంటి చిత్రాలలో నటించిన ఈమె.. 2023లో వచ్చిన మంగళవారం సినిమాతో మరో సంచలనం సృష్టించింది. ఇందులో తొలిసారి డెవిల్ పాత్ర పోషించి అందరినీ ఆకట్టుకుంది. అటు విలన్ గానే కాకుండా ఇటు హారర్ బ్యాక్ డ్రాప్ లో కూడా సినిమాలు చేసి అందరిని అలరించింది. అలా సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. ఇటు బుల్లితెరపై పలు సీరియల్స్ లో వెబ్ సిరీస్ లలో నటించి మెప్పించింది. ఇక అంతేకాదు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను కూడా అలరిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాజాగా ఇన్స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫోటోలను పంచుకుంది పాయల్ రాజ్ పుత్.. ఇందులో గోల్డెన్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె కిల్లింగ్ లుక్స్ తో అభిమానులను సైతం మెస్మరైజ్ చేసింది. తాజాగా పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పాయల్ సినిమాల విషయానికి వస్తే.. వెంకటలక్ష్మి అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా మొత్తం ఆరు భాషల్లో విడుదల కాబోతున్నట్లు సమాచారం.. ప్రముఖ దర్శకుడు ముని దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఈ ఏడాది ఆరంభంలో పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. కానీ ఇప్పటివరకు సరైన అప్డేట్ లేదనే చెప్పాలి.

